


- పటమట రైతుబజారు రోడ్డులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రారంభం
- తొలిరోజు మూడు వేల మందికి స్వామివారి దర్శనం

8

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

అమరావతి

విజయవాడ

★★★★★

మంగళవారం 2 జనవరి 2018

అది నేనే

● మేయర్‌కు వార్నింగ్ ఇచ్చింది నిజమే : కార్పొరేటర్ రవికుమార్

- షాపుల కేటాయింపు జరిగాక మాట మార్చడం సరికాదు
- ఓపెన్ ఆక్షన్ పిలవాలనడం అమానుషం
- అందుకే విభేదించాను
- అవినీతిలో కూరుకుపోయామన్న ఆరోపణను రుజువు చేయాలి
- మేయర్ చాంబరుకు కూడా ఇంతవరకు వెళ్లలేదు
- విభేదించిన మరో వ్యక్తి హరిబాబే

విజయవాడ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి)



'స్టాండింగ్ కమిటీ మీటింగ్‌లో ఆయనను బెదిరించింది నేనే. అది మేయర్‌కు, నాకూ మధ్య జరిగిన వాగ్వాదం.. సెంట్రల్ నియోజక వర్గంలో ఇంటద్దె కట్టుకోలేక అవస్థలు పడే కార్పొరేటర్లు ఉన్నారు. అవినీతికి పాల్పడితే ఈ పరిస్థితి ఎందుకు వస్తుంది? అసలేం అవినీతి చేశామో రుజువు చేయమనండి..'

అని కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఆత్కూరి రవికుమార్ అన్నారు. సొంత పార్టీ నేతలే తనపై బెదిరింపులకు దిగుతున్నారని, రెండు షాపుల వ్యవహారంలో అడ్డదిడ్డంగా వ్యవహరిస్తున్నారని మేయర్ కోనేరు శ్రీధర్ చేసిన వ్యాఖ్యలపై 'బెదిరిస్తున్నారు' అన్న శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ఆదివారం కథనం ప్రచురితమైంది. పేర్లు బహిర్గతం చేయకుండా మేయర్ విమర్శలు చేసినా.. ఆ సభ్యుడ్ని తానేనని

- మిగతా7లో...

పుస్తకోత్సాహం

- బెజవాడలో కొలువుతీరిన పుస్తకం
- 11 రోజుల మహోత్సవం.. ప్రారంభం
- తొలి రోజే భారీగా తరలివచ్చిన విద్యార్థులు



పుస్తక మహోత్సవ ప్రారంభ సభలో జ్యోతి వెలిగిస్తున్న సీఎం చంద్రబాబు, ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మంత్రులు దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర, కలెక్టరు లక్ష్మీకాంతం, బుక్ ఫెస్టివల్ సొసైటీ సభ్యులు

స్వరాజ్యమైదానంలో పుస్తక నేస్తాలు కొలువుతీరాయి. నవ్యాంధ్ర పుస్తక సంబరాలు పేరిట నగరంలో 29వ పుస్తక మహోత్సవం సోమవారం ప్రారంభమయింది. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ, రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, ఎన్టీఆర్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పుస్తక మహోత్సవాన్ని ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ప్రారంభించారు. తొలి రోజే తరలివచ్చిన సందర్శకులతో పుస్తక మహోత్సవ ప్రాంగణం కళకళలాడింది. స్టాల్స్‌లో పుస్తకాలు సర్దకముందే సందర్శకులు తరలి రావటం నిర్వాహకుల్లో ఆనందాన్ని నింపింది.

- మధ్య పేజీలో...

● జిల్లాను అగ్రపథాన నిలుపుదాం



నూతన సంవత్సర వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

- 15లో...



మెరిపిస్తున్నారు

2

- నగర రహదారుల పరిశుభ్యంపై ప్రజల హర్షం
- గతంతో పోలిస్తే మెరుగుపడిందంటూ కితాబు

ఆంధ్రజ్యోతి ఫోకస్

'ఇది విజయవాడేనా? ఇంతింత రోడ్లేంటి? ఇంత శుభ్రంగా ఉండటమేంటి? ఎక్కడ పడితే అక్కడ చెత్తతో కనిపించే రోడ్లు, ముక్కులు పగిలే దుర్గంధం.. దారుణంగా ఉండే బెజవాడ ఇంతలా మారిపోయిందా?' ఇదీ ఇతర ప్రాంతాల నుంచి నగరానికి వస్తున్న వారి భావన. నిత్యం చూసే నగరవాసుల కంటే ఎప్పుడో ఒక సారి వచ్చే ఇతర ప్రాంతాల వారికి ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది.

పారిశుధ్య కార్మికుల హాజరుతో, విధులతో సంబంధం లేకుండా వీఎంసీ అధికారులు తీసుకుంటున్న చర్యలే ఆ మార్పునకు ప్రధాన కారణంగా చెప్పొచ్చు. స్వీపింగ్ యంత్రాలు, కాంపాక్ట్ వాహనాలు, బాబ్‌కాట్స్ తదితర వాహనాలతో రోడ్ల పారిశుధ్యాన్ని నిర్వహిస్తున్న తీరుపై 'ఆంధ్రజ్యోతి' ఫోకస్.

- నగర రహదారుల పారిశుధ్యంపై ప్రజల హర్షం
- గతంతో పోలిస్తే మెరుగుపడిందంటూ కితాబు
- కార్మికులతో సంబంధం లేకుండా వీఎంసీ ప్రణాళిక
- స్వీపింగ్ యంత్రాలు, బాబ్‌కాట్స్ తదితర సామగ్రితో పనులు పారిశుధ్యం

ఆంధ్రజ్యోతి ఫోకస్


హెచ్‌బీ కాలనీ వద్ద ప్రధాన రహదారి

మెరిపిస్తున్నారు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)
నగరంలో ఉన్నది రెండే రెండు ప్రధాన రహదారులు. అవి కారల్‌మార్క్స్ రోడ్డు, మహాత్మాగాంధీ రోడ్డు. కానీ వాహనాల రద్దీ మాత్రం వేలల్లో ఉంటోంది. లక్షల కొద్దీ ద్విచక్ర వాహనాలు, వేలల్లో కార్లు, ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు నగరంలో నుంచి ప్రయాణం సాగిస్తున్నాయి. దీనికి తోడు రాజధానిగా మారిన తరుణంలో ప్రభుత్వ యంత్రాంగం హడావుడి కూడా పెరిగింది. దీంతో నగర రహదారులపై సాధారణంగానే పారిశుధ్య సమస్య తలెత్తుతుంది. కానీ అందుకు భిన్నంగా విజయవాడ రోడ్లు చాలా సుందరంగా దర్శనమిస్తున్నాయి. పుష్కరాల పుణ్యమా అని రాష్ట్ర ప్రభుత్వ నిధులతో దాదాపు 55 రోడ్ల నిర్మాణాలను వీఎంసీ ఇంజనీరింగ్ శాఖ చేపట్టింది. గతం కంటే భిన్నంగా, విస్తరణ పనులను చేపట్టి డ్రెయిన్ టూ డ్రెయిన్ నిర్మాణాలను అధికారులు పూర్తి చేశారు. అయితే పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డు, మొగల్రాజపురం రోడ్లతో పాటు కొన్ని రహదారుల్లో సెంట్రల్ డివైడర్ నిర్మాణాలను పూర్తి చేసిన అధికారులు గ్రీనరీ ఏర్పాటును మాత్రం పక్కన పెట్టేశారు. దీంతో విశాలంగా కనిపిస్తున్న రోడ్లు, గ్రీనరీ లేక వెలవెల పోతున్నాయి.

● కార్మికులతో సంబంధం లేకుండా

వీఎంసీలో శాశ్వత కార్మికులు 737 మంది. తాత్కాలిక వర్కర్లు 2984 మంది. ప్రస్తుతం 3721 మంది పారిశుధ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. వారిలో సగం మంది చెత్తసేకరణ, డోర్ టూ డోర్ బాస్కెట్ కలెక్షన్లను నిర్వహిస్తుండగా, మిగిలిన కార్మికులు రోడ్ల పారిశుధ్య, చెత్త సేకరణ తదితర విధులను నిర్వర్తిస్తున్నారు. వారిలో గైర్హాజరీ, దీర్ఘకాలంగా సెలవుల్లో ఉన్నవారు, మరణించిన వారిని మిహాయిస్తే 3302 మంది మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉన్నారు. 59 డివిజన్లు ఉన్న నగరంలో డివిజనుకు 80-90 మంది పని చేస్తే తప్ప నిర్వహణ అదుపులోకి రాలేని పరిస్థితి. కానీ ప్రస్తుతం 50-60 మంది కూడా అందుబాటులో లేరు. వారిలో కూడా అందరూ ఒకే రకంగా పని చేయలేరు. ఉన్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కార్పొరేషన్ స్వీపింగ్ యంత్రాలను రంగంలోకి దించింది.


సితార జంక్షన్ సెంటర్ రోడ్డు


భవానీపురంలోని అంతర్గత రహదారి


కాంపాక్ట్ వెహికల్


బాబ్‌కాట్స్

● రూ.41 కోట్లతో యంత్రాలు

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆర్థిక సాయంతో నగరంలోని చెత్త సేకరణ, రోడ్ల పారిశుధ్య నిర్వహణ, సీవరేజి క్లీనింగ్ తదితర పనులకు రూ.41కోట్ల విలువైన యంత్రాలను వీఎంసీ అందుబాటులోకి తీసుకు వచ్చింది. వాటిలో రూ.20 కోట్ల విలువైన యంత్రాలు ప్రస్తుతం రన్నింగ్‌లో ఉండగా, మిగిలిన రూ.20కోట్ల వాహనాలు, యంత్రాలు టెండరు దశలో ఉన్నాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి..

డంపరు బిన్లలో వేసిన చెత్తను సేకరించేందుకు, కార్మికులతో సంబంధంలేకుండా ఆటోమేటిక్‌గా చెత్తను సేకరించేందుకు కాంపాక్ట్ వాహనాలను ఉపయోగిస్తారు. వాటిలో పెద్దవి (14 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం) 37, చిన్నవి (6 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం) కలవి ఉన్నాయి. అలాగే బాబ్‌కాట్స్ 8, స్వీపింగ్ యంత్రాలు 6.5 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం) పెద్దవి 2 వాహనాలు, చిన్నవి (1 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం) ఐదు, ఎక్స్‌కవేటరు ఒకటి, మ్యాన్‌హోల్ డీసిల్టింగ్ యంత్రాలు ఆరు, హారిజెంటల్ డీసిల్టింగ్ యంత్రాలు 13 అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు చెత్త సేకరణకు నగరంలోని ఎనిమిది ప్రాంతాల్లో స్మార్టు బిన్లను ఏర్పాటు చేయాల్సి ఉన్నదని, కాంపాక్టు బిన్లు, మినీ జెట్టింగ్ యంత్రాలు ఆరు అవసరం అని ప్రతిపాదనలు పంపారు. ఈ యంత్రాలు కూడా వస్తే నగర రహదారులపై పారిశుధ్య నిర్వహణ పూర్తి స్థాయిలో జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

హమ్మయ్య! అంతా ప్రశాంతం

- రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల చర్యలు
- అర్ధరాత్రి 2 గంటల నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- మైనర్లు, త్రిబుల్ రైడర్లపై కేసులు, 60 కేసుల నమోదు

విజయవాడ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకలంటే ఉత్సాహం ఉరకలేస్తుంది. ఎంజాయ్‌మెంట్‌లో ఒక్కొక్కరిదీ ఒక్కో స్టైల్. యువత దూకుడుకు అడ్డూఅదుపు ఉండదు. వద్దని వారించినా ఆగని గడియలవి. తెల్లవార్లూ హారన్లు మోగించుకుంటూ బైక్‌లపై విన్యాసాలు చేసిన వారు కొందరయితే కార్లు, ఆటోలపైకి ఎక్కిన వారు ఇంకొందరు.

ఈ నూతన సంవత్సర వేడు క ల్లో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. పోలీస్ కమి షనరేట్ పరిధిలో గతంలో ఏదోఒక అపశ్రుతి జరి గేది. రోడ్డు ప్రమాదాల్లో యువకులు ప్రాణాలు కోల్పోయేవారు. ఈ ఏడాది ఒక్క ప్రమాదం కూడా జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. నగరంలోని అన్ని ఫ్లైఓవర్లనూ పోలీసులు ముందుగా మూసివేశారు. ఎంజీ రోడ్డు, కారల్‌మార్క్స్ రోడ్డు, బీఆర్టీఎస్ రోడ్లలో బారికేడ్లు ఏర్పాటు చేశారు.

ఫలితంగా వాహనాల వేగానికి బ్రేక్‌లు వేశారు. సాయం త్రం అయిదు గంటల నుంచే రంగంలోకి దిగిన పోలీసులు త్రిపుల్ రైడర్లను, బైక్‌లు నడుపుతున్న మైనర్లను నిలువరించారు. రాత్రి ఒంటి గంట తర్వా త డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. సుమారు రెండు వేల మంది మైనర్లు, త్రిబుల్ రైడర్లపై కేసు లు నమోదు చేశారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 60 వాహనాలు సీజ్

విజయవాడ క్రైం, జనవరి 1: నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం రాత్రినగరంలోని వివిధ ప్రదేశాలో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి 60 వాహనాలను సీజ్ చేశారు.

నూతన సంవత్సరం వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ట్రాఫిక్ పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు తీసుకున్నారు. దీనిలో భాగంగా రాత్రి తొమ్మిది గంటల నుంచి సోమవారం తెల్లవారుజామున మూడు గంటల వరకు నగరంలోని ప్రకాశం బ్యారేజీ, గద్ద బొమ్మ సెంటర్, సితార సెంటర్, పీసీఆర్ జంక్షన్, ఆర్‌టీఏ జంక్షన్, వారధి జంక్షన్, పీవీపీ జంక్షన్, డీవీ మనార్ జంక్షన్, బెంజ్‌సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, రామవరప్పాడు రింగ్, ఎనికేపాడు 100 అడుగుల రోడ్డు, ఫుడ్ జంక్షన్, సీతన్నపేట గేటు, పైపుల రోడ్డు డాబా కొట్లు వద్ద ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నిర్వహించారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన 60 మందిపై కేసులు నమోదు చేశారు. రెండు కార్లు, రెండు ఆటోలు, 56 మోటార్ సైకిళ్లు కలిపి మొత్తం 60 వాహనాలను సీజ్ చేశారు. డ్రంక్ డ్రైవ్‌లో ఏడీసీపీ టి.వి.నాగరాజు, ట్రాఫిక్ ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈవెంట్ నిర్వాహకులపై చీటింగ్ కేసు

రాణిగారితోట, జనవరి 1: నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించడంతోపాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఈవెంట్ ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించకుండా మోసం చేసిన ఈవెంట్ నిర్వాహకులపై కృష్ణలంక పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. బృందావన కాలనీ వజ్ర గ్రౌండ్స్‌లో నగరానికి చెందిన కె.ఆర్.కె.సురేష్ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు రూ.600 ధరతో టికెట్లు విక్రయించారు. టికెట్ కొన్నవారికి ఎంట్రీతో పాటు స్నాక్స్, ఫుడ్, లిక్కర్ తదితర సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. అయితే ఆ సౌకర్యాలేమీ లేకుండా తూతూ మంత్రంగా వేడుకలు నిర్వహిం చారు. పటమటకు చెందిన విజయ్‌కుమార్ రూ.30 వేలతో 50 టికెట్లు కొన్నాడు. ఈవెంట్ నిర్వహకులు సౌకర్యాలు కల్పించకపోవ డంతో వారిని నిలదీయగా సమాధానం రాలేదు. మోసపోయినట్లు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు.

మహిళ అనుమానాస్పద మృతి

పెదపారుపూడి, జనవరి 1: వింజరంపాడుకు చెందిన గొంగంటి గంగాభవాని (52) ఆదివారం రాత్రి తన ఇంటి ఆవరణలో అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. మృతదేహాన్ని పోలీసులు పరిశీలించారు. ఎవరో గొంతుకు చీర చెంగు బిగించి చంపి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. గంగాభవాని రాత్రి 12 గంటల వరకు అదే గ్రామంలో నివాసం ఉంటున్న కూతురు ఇంటి వద్ద నూతన సంవత్సరం పండగ ముగ్గులు వేసి ఇంటికి వెళ్లిందని గ్రామస్థులు చెబుతున్నారు. ఆమె మెడలో ఉన్న నానుతాడు కత్తిరించారని, బంగారం కోసమే హత్య చేసి ఉంటారని కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు. ఆమె కుమారులు మురళీకృష్ణ, వీరరామ్మోహనరావు వచ్చిన తరువాత ఇంట్లోని బీరువాను పగులగొట్టగా బీరువాలో నగలు అలానే ఉన్నాయి. పోలీసులు డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీమ్‌ను రప్పించారు. జాగిలాలు గ్రామంలో పలు వీధులవెంట తిరిగాయి. కుమారులు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి సీఐ శివశంకర్ పర్యవేక్షణలో కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు.

మతిస్థిమితం లేని బాలికపై అత్యాచారం

విద్యాధరపురం, జనవరి 1: మతిస్థిమితం లేని బాలిక (16)పై ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడినట్లు భవానీపురం పోలీసులు సోమవారం రాత్రి కేసు నమోదు చేశారు. గొల్లపూడి పెట్రోల్ బంకు సెంటర్‌లోని ఒక ఇంటిలో మహిళ పని చేస్తుంది. ఆమె కుమార్తెకు మతిస్థిమితం లేకపోవడంతో ఇంటి యజమానురాలు తండ్రి వీర్ల సాంబశివరావు (55) గత కొద్ది రోజుల నుంచి ఇంట్లో ఎవరూ లేని సమయంలో అత్యాచారానికి పాల్పడుతున్నాడు.

గత నెల 30న ఇంట్లో ఎవరూ లేని సమయంలో బాలికపై అత్యాచారానికి పాల్పడటం చూసిన తల్లి నిందితుడిని పట్టుకోవటానికి ప్రయత్నించింది. దీంతో అతను అక్కడి నుంచి పరారయ్యాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భార్యతో గొడవపడి ఆత్మహత్య

రాణిగారితోట: భార్యాభర్తల మధ్య ఏర్పడిన మనస్పర్ధలతో భర్త ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన రాణిగారితోటలో సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం రాణిగారితోటలో నివసించే కర్రిబోతు సన్యాసిరావు (36) ముఠా కూలీగా పని చేస్తున్నాడు. ఇతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మద్యానికి బానిసైన ఇతను నిత్యం కుటుంబ సభ్యులతో గొడవపడటంతో పాటు భార్య పనికి వెళ్లి తెచ్చిన డబ్బుతో కూడా తాగడంతో ఇరువురి మధ్య ఆదివారం గొడవ జరిగింది. సోమవారం ఉదయం మద్యం తాగి వచ్చి పడుకున్నాడు. భార్య పనికి వెళ్లింది. ఇద్దరు పిల్లలు బయట ఆడుకుంటుండగా ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కృష్ణలంక పోలీసులు ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం అతిగా తాగి ఒకరి మృతి

సత్యనారాయణపురం, జనవరి 1: మద్యం అతిగా తాగి వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన గాంధీనగర్ కల్యాణ చక్రవర్తి సినిమా థియేటర్ వద్ద ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం కొత్తపేట ఆంజనేయవాగు సెంటర్‌లో కిరాణా షాపు నిర్వహిస్తున్న డి.శ్రీనివాసరావు కొత్త సంవత్సరం సందర్భంగా మద్యం అధికంగా తాగాడు. మత్తులో సినిమా హాలు వద్ద కింద పడిపోయాడు. స్థానికులు సత్యనారాయణపురం పోలీసులకు సమచారం అందించారు. ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందాడు. అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేకాట, కోడిపందేలపై దాడులు

కైకలూరు, జనవరి 1: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జూదాలపై కైకలూరు టౌన్ పోలీసులు దాడులు చేశారు. సోమవారం వైఎస్సార్ కాలనీలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడి చేసి ఇరువురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.620 స్వాధీనం చేసుకున్నారు. తామరకొల్లులో నిర్వహిస్తున్న కోడిపందేల శిబిరంపై దాడి చేసి ఎనిమిది మందిని అరెస్టు చేసి, ఆరు కోళ్లు, రెండు కత్తులు, రూ.2,130 స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేశారు.

కక్ష గట్టాడు.. మట్టుబెట్టాడు

- భార్యను కాపురం చేయనివ్వడం లేదని అత్తను నరికి చంపిన అల్లుడు
- మొక్కు తీర్చుకుందామని నమ్మకంగా పిలిపించి హత్య

ఆగిరిపల్లి, జనవరి 1: భార్య తనతో కాపురం చేయకపోవడానికి అత్తే కారణమంటూ కక్ష పెంచుకున్న అల్లుడు అత్తను పాశవికంగా నరికి చంపాడు. ఈ సంఘటన కొమ్మూరుకు సమీపంలో సోమవారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ముసునూరు మండలం గోపవరానికి చెందిన చాటరాతి మనీషాకు మూడేళ్ల క్రితం ఆగిరిపల్లి మండలం ములగలమ్మ సూరవరానికి చెందిన జక్కుల ఏసుబాబుతో వివాహమైంది. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో మనీషా పుట్టింట్లోనే ఉంటోంది. ఈ క్రమంలో జనవరి ఒకటిన బండారుగూడెంలో చర్చిలో ప్రార్థనలు జరిపించే మొక్కుబడి ఉందంటూ ఏసుబాబు.. మనీషాను పిలిచాడు. దీంతో ఉదయం తల్లి చాటరాతి లక్ష్మి (40), బాబాయ్ శెట్టి రంగారావుతో కలిసి ద్విచక్రవాహనంపై మనీషా సూరవరం వచ్చింది. మొక్కుబడి అనంతరం సాయంత్రం ఆరు గంటలకు మనీషా తల్లి, బాబాయ్‌తో కలిసి ద్విచక్రవాహనంపై గోపవరం బయల్దేరింది. భార్యను తనతో కాపురం చేయనివ్వకుండా అత్త తీసుకువెళ్లిపోతోందని అప్పటికే కక్ష పెంచుకున్న ఏసుబాబు మరో బైక్‌పై వారిని వెంబడించాడు. కొమ్మూరు పెద్ద చెరువు కట్ట వద్దకు రాగానే తన బైక్‌ను వారికి అడ్డుపెట్టి అటకాయించాడు. తన తోపాటు తెచ్చుకున్న కత్తితో బైక్ వెనుక కూర్చున్న అత్త భుజంపై బలంగా నరకడంతో వారు బైక్‌తో సహా కిందపడిపోయారు. వెంటనే అత్త ఎడమచేతి మణికట్టుపై నరకడంతో ఎడమచేయి తెగిపడిపోయింది. ఆ వెంటనే కత్తితో ఆమె పీకకోసి తన బైక్‌పై పరారయ్యాడు. తీవ్ర గాయాలతో లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న వెంటనే ఆగిరిపల్లి ఎస్సై ఎం.లక్ష్మణ్, ఏఎస్సై ఎం.శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి చేరుకుని మృతురాలి కుమార్తె మనీషా, మరిది రంగారావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు దర్యాప్తు చేపట్టారు.



హతురాలు లక్ష్మి

అన్నంత పని చేశాడు: మనీషా

తన తల్లిని హతమారుస్తానని ఎప్పటి నుంచో తనను బెదిరిస్తూనే ఉన్నాడు. తనకు వివాహమైన మూడేళ్లలో ఏసుబాబు తనతో మూడు నెలలు కూడా కాపురం చేయలేదు. అప్పటి నుంచి వేధింపులకు గురి చేస్తూనే ఉన్నాడు. తనపై అనుమానంతో చిత్రహింసలు పెట్టేవాడు. ఈ విషయాన్ని తన తల్లికి చెప్పడంతో ఏసుబాబును మందలించేది. దీంతో ఎప్పటికైనా తల్లిని చంపుతానని బెదిరించేవాడని, ఇప్పుడు ఇంత దారుణానికి ఒడిగట్టాడని మనీషా తెలిపింది.

మరుగుదొడ్డి శుభ్రం చేసే వస్తువుల అందజేత

జి.కొండూరు, జనవరి 1 : మండల పరిధిలోని పినపాకలో ఆత్మగౌరవ దీక్షలో భాగంగా సర్పంచ్ జి.స్వామిదాసు సోమవారం ప్రజలకు మరుగుదొడ్డిలో వాడే వస్తువులను అందించారు. అనంతరం మాట్లాడుతూ కొత్త ఏడాదిలో ప్రతి ఒక్కరూ విధిగా మరుగుదొడ్డినే వాడతామని ప్రతినభూనాలన్నారు. మరుగుదొడ్డి వాడకం వల్ల అంటువ్యాధులకు దూరంగా ఉంటమే కాక, పర్యావరణాన్ని కాపాడిన వారవుతనారన్నారు.


పినపాకలో వస్తువులను అందిస్తున్న సర్పంచ్ స్వామిదాసు

భారంగా టమోటా సాగు

» ధరలు పడిపోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు » పాత పద్ధతికి స్వస్తి పలకాలంటున్న అధికారులు

జి.కొండూరు, జనవరి 1 : ఖరీఫ్, రబీ, వేసవి ఇలా అన్ని కాలాల్లో టమోటా పండించే అవకాశాలు ఉండడంతో రైతులు ఆ సాగును ఎంచుకుంటున్నారు. అయితే రాను రాను టమోటా సాగు భారంగా తయారైంది. ఆరుగాలం శ్రమించి పండించినా ధర లేక దిగాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉన్న ధరతో సరిపెట్టుకొని పండించిన పంటను వారే అమ్ముకుందామన్నా ట్రేలు దొరకని స్థితిలో నేడు రైతులున్నారు. ధరాఘాతంతో ఖర్చులైనా రాబట్టుకుందామంటే అవి కూడా రాని పరిస్థితుల్లో ఉంది. దీంతో కోత ఖర్చులు భరించలేక చేలల్లోనే కాయల్ని వదిలేస్తున్నామని రైతులు వాపోతున్నారు.


కర్రలు కట్టి సాగు చేసిన టమోటా

నాణ్యత ముఖ్యమే

పంట పండించడం ఎంత ముఖ్యమో నాణ్యత కూడా అంతే ముఖ్యం. మార్కెట్‌లోకి ఇతరప్రాంతాల నుంచి నాణ్యమైన సరుకు వస్తే దాన్నే అందరూ ఇష్ట పడుతుంటారు. ఈ నేపథ్యంలో రైతులు నాణ్యతపై దృష్టి సారించాలి. కొత్త పద్ధతులతో టమోటా సాగు చేయాలి. గతంలో మాదిరి చెట్లకు కర్రలు కట్టి దడులు ఏర్పాటు చేసుకొని కాయలు నేలను తాకకుండా జాగ్రత్తలు పాటించాలి. అలా తాకితే పంట ఎక్కువ రోజులు నిల్వ ఉండదు. శాశ్వతంగా పందిళ్ల వేసుకొని సాగు చేసుకోవాలి. ఈ ప్రాంత టమాటోలు ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న వాటి ముందు నిల్వ లేకపోతున్నాయని వ్యాపారులు, రైతులకు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త పద్ధతుల్లో సాగుచేస్తే ఉద్యానశాఖ నుంచి రాయితీలు కూడా లభిస్తున్నాయి. పాత పద్ధతులకు స్వస్తి పలికితేనే మార్కెట్‌లో నిలదొక్కుకోగలుగుతారని అధికారులంటున్నారు.

200ల ఎకరాలకు పడిపోయిన సాగు

ఒకప్పుడు జి.కొండూరు జాతీయ రహదారి వద్ద మార్కెట్ సెంటర్‌గా పిలిచే స్థలంలో సాయంత్రం మూడు గంటలయితే ఎడ్ల బండ్లపై, ట్రాక్టర్లపై పెద్ద ఎత్తున టమోటా గంపలు వచ్చేవి. ఇక్కడ నుంచి పెద్ద పెద్ద లారీల్లో ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అయ్యేవి. అప్పట్లో మండలంలో సుమారు రెండు వేల ఎకరాల్లో సాగయ్యేది. దీంతో 20ఏళ్ల క్రితం ఇక్కడ మార్కెట్ యార్డు, టమోటా జ్యూస్ ప్యాక్టరీ ఏర్పాటు చేస్తామని నేతలు, అధికారులు హామీలు ఇచ్చారు. కానీ అవి నెరవేరలేదు. గిట్టుబాటు ధర లేక, మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో వేల ఎకరాల్లోని సాగు వందల ఎకరాలకు పరిమితమైంది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి మార్కెట్ యార్డ్, జ్యూస్ ప్యాక్టరీలు పెట్టి ఆదుకోకుంటే టమాటో సాగు కనుమరుగయ్యే పరిస్థితి ఖాయమని రైతులు పేర్కొంటున్నారు.



దడి పద్ధతి (ట్రెల్లిస్) విధానం

దడి పద్ధతిలో సాగు చేస్తే హెక్టార్‌కు రూ.18,750లు రాయితీ లభిస్తుంది. ఎకరానికి సుమారు వెయ్యి కర్రలను తయారు చేసుకొని మొక్కల వరుస గాతాలు తీసి ఐదడుగులకు ఒక కర్ర చొప్పున పాతుకోవాలి. అలా పాతిన కర్రలకు వైర్లు కట్టి మొక్కలకు పురి కొసలు కట్టి వాటిని వైర్లకు జత చేయాలి. మొక్కకు నెల రోజుల వ్యవధిలో ఇలా చేయాలి. తద్వారా నాణ్యమైన కాయలు లభిస్తాయి. చిత్తూరు, కడప జిల్లాల్లో చాలామంది రైతులు ఈవిధానం ద్వారా సాగు చేస్తున్నారు. ఈ పద్ధతిలో ఎకరాకు 35 నుంచి 40 టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉంది.

కోయడం మానేశా
నూతక్కి నాగేశ్వరరావు, కౌలు రైతు, గడ్డమణుగు



రెండెకరాల సాగుకు రూ.80 వేలు ఖర్చయింది. ఇప్పటివరకు రూ.35 వేలే వచ్చాయి. కిలో రెండు రూపాయలు కూడా పడడం లేదు. కోత ఖర్చులు దండగే. అందుకే కోయకుండా వదిలేశా. రైతుబజారు నుంచి ట్రేలు ఇప్పిస్తే నేరుగా మేమే కాయలు అమ్ముకుంటాం.

పెట్టుబడులు రాలేదు
ఎస్.కె.వలి, రైతు,



పెట్టుబడి ఖర్చులు కూడా రాలేదు. మా నుంచి చాలా తక్కువకు కొంటున్నారు. మాగోడు వినే నాథుడే లేడు. మా సరుకు బాగాలేదంటున్నారు. నాణ్యమైన కాయలున్నా కొనడం లేదు. మార్కెట్ సౌకర్యం ఉంటే మంచిది.


క్యాలెండర్ ఆవిష్కరణలో జెన్‌కో ఎండీ విజయానంద్

సంస్థ పురోభివృద్ధికి
కార్మిక సంఘాలు కృషి చేయాలి

ఎన్టీటీపీఎస్ (ఇబ్రహీంపట్నం) జనవరి 1 : సంస్థ పురోభివృద్ధికి కార్మిక సంఘాలు కృషి చేయాలని రాష్ట్ర జెన్‌కో ఎండీ విజయానంద్ అన్నారు. రాష్ట్ర పవర్ జనరేటింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (1535) క్యాలెండర్‌ను సోమవారం ఆయన విజయవాడ విద్యుత్ సౌధ్‌లో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం సంస్థ నిరంతరం సరైన నిర్ణయాలు తీసుకుంటుందని, అదేవిధంగా కార్మిక సంఘాలు కూడా అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నే శ్రీనివాస్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.రామకృష్ణ, కోశాధికారి ఎన్.మధుబాబు, ప్రాంతీయ కార్యదర్శి ఎన్.వెంకట్రావు, కోశాధికారి పి.శ్రీనివాసరావు, మధుప్రకాశ్ రెడ్డి, జి.నాయుడు బాబు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ఇబ్రహీంపట్నం, జనవరి 1 : బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త జోగి రమేష్ అన్నారు. మండల పరిధిలో పలు కమిటీల్లో పలువురిని నియమిస్తూ సోమవారం నియామక పత్రాలు అందజేశారు. ఎం.డి.మసూద్ అలీ జిన్నా, లిల్లీ జేమ్స్, రత్నశేఖర్, వై.జసింత, ఎస్.కె.జాని షరీఫ్, కె.శ్రీనివాసరావు, ఎస్.కె.సలీం, వై.రామలింగేశ్వరరావు, ఎం.డి.గౌస్‌పాషా, ఎం.ఏసుదాసు, సుబ్బారావు, ఇమామ్ ఖాన్, కె.రాజ్యలక్ష్మిలను నియమించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బొమ్మసాని చలపతిరావు, ఆడపా వెంకయ్య నాయుడు పాల్గొన్నారు.

జన్మభూమి-మా ఊరు నేడు

గొల్లపూడి, జనవరి 1: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమం మంగళవారం ప్రారంభం కానున్నది. ఇందులో ముఖ్యంగా లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, పెంక్షన్లు ఇవ్వనున్నారు. ఇతర సమస్యలను కూడా అధికారులు పరిష్కరించనున్నారు. రూరల్ మండలం గొల్లపూడిలో మొదట జన్మభూమి నిర్వహించనున్నారు. అందుకు అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. తాటాకు పందిరిని ఏర్పాటు చేస్తున్నారు. నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు హాజరవుతున్నారని అధికారులు తెలిపారు.


గొల్లపూడి పంచాయతీ కార్యాలయం వద్ద సిద్ధం చేస్తున్న తాటాకు పందిరి

చెవుటూరు, వెంకటాపురాల్లో...

జి.కొండూరు, జనవరి 1 : మండల పరిధిలోని చెవుటూరు, వెంకటాపురం గ్రామాల్లో ఈనెల 2న జన్మభూమి మాఊరు గ్రామ సభలు జరుగుతాయని ఎంపీడీవో బి.ఎం.లక్ష్మీకుమారి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం తొమ్మిది గంటలకు చెవుటూరు పంచాయతీ కార్యాలయంలో, మధ్యాహ్నం రెండుకు వెంకటాపురం ఎంపీపీ పాఠశాలలో గ్రామ సభలు ఉంటాయన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నాగులూరు, పాతనాగులూరుల్లో...

రెడ్డిగూడెం, జనవరి 1: మండల పరిధిలోని నాగులూరు, పాతనాగులూరు గ్రామాల్లో జన్మభూమి మాఊరు గ్రామ సభలు మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా గ్రామాల ప్రజలు సభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పేదలకు పింఛన్లు అందజేత

రెడ్డిగూడెం, జనవరి 1 : ఎన్టీఆర్ భరోసా పథకం పేదలకు వరమని టీడీపీ మండల అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి అన్నారు. రెడ్డిగూడెంలో సోమవారం పేదలకు పింఛన్లను అందించారు. అనంతరం మాట్లాడుతూ మండలానికి నూతనంగా 286 పింఛన్లు మంజూరయ్యాయన్నారు. వచ్చే నెల నుంచి కొత్త పింఛన్లను అందిస్తామన్నారు. అదే నెలలో మరో 61 కొత్త పింఛన్‌లు అందిస్తామన్నారు. దేశంలో ఒకటో తేదీన పేదలకు పింఛను అందించేది ఆంధ్రప్రదేశ్ ఒక్క రాష్ట్రమే అన్నారు.


ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న జాతీయ ప్రధాన కార్యదర్శి మంద వెంకటేశ్వరావు, తదితరులు

ఎస్సీ వర్గీకరణకు
చట్టబద్ధత కల్పించాలి

గొల్లపూడి, జనవరి 1 : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి ఎస్సీ వర్గీకరణకు కృషి చెయ్యాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మంద వెంకటేశ్వరావు మాదిగ డిమాండ్ చేశారు. విజయవాడ రూరల్ మండలం రాయనపాడు రైల్వేగేటు సెంటర్ వద్ద సోమవారం రిలేనిరాహార దీక్ష చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు ప్రతి కార్యకర్త అలుపెరగని సైనికుని లాగ పోరాడాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి ప్రధాన మంత్రి మోదీని కలిసి సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ వై.ఎస్.రాజు మాదిగ, కలపాల ఏసుదాసు, మండల కన్వీనర్ కొలకలూరి రవి, అంకిపాక పాపారావు, మల్లాది వెంకటేశ్వరరావు, రెల్లి ఐక్యవేదిక రాష్ట్ర నేత భూపతి విజయ్‌కుమార్, నాగేంద్రరావు, మంద రాఘవ, సాయి తదితరులు పాల్గొన్నారు.

కోడిపందాల శిబిరంపై దాడి

రెడ్డిగూడెం, జనవరి 1 : మండలంలోని సీతారామపురం, రంగాపురం గ్రామాల్లో జరుగుతున్న కోడి పందాల శిబిరాలపై ఎస్సై జి.అనిల్ సోమవారం సిబ్బందితో మెరుపుదాడి చేసి ఎనిమిది మందిని, మూడు పందెం పుంజులను, రూ.1,520 నగదును స్వాధీనం చేసుకున్నారు.

మైలవరం
నియోజకవర్గం

మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం,విజయవాడ రూరల్

మంత్రి ఉమాకు శుభాకాంక్షలు

జి.కొండూరు, జనవరి 1 : మంత్రి దేవినేని ఉమాకు మండలంలోని పలువురు తెలుగుదేశం నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వెల్లటూరుకు చెందిన తెలుగుయువత జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి కుందేటి శ్రీనివాసరావు 20కిలోల కేక్‌ను తీసుకెళ్లి మంత్రి చేతుల మీదుగా కట్ చేయించారు. ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు రామారావు, కార్యదర్శి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.


శ్రీనుకు కేక్ తినిపిస్తున్న మంత్రి ఉమా

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నియోజకవర్గంలో పలు చోట్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే దేవాలయాలకు, చర్చిల వద్ద భక్తులు బారులు దీరి పూజలు, ప్రార్థనలు చేశారు. ఒకరి కొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, కేక్‌కట్ చేసి పంచి పెట్టారు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం) జనవరి, 1 : నూతన సంవత్సర వేడుకలు సోమవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఎన్టీటీపీఎస్ వేడుకల్లో సీఈ ఎం.పద్మసుజాత, ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ సీఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కొండపల్లి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వెనిగళ్ల అమ్మాజీ కేక్ కట్‌చేసి ప్రారంభించారు. పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి బి.శివాజీ పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం సీపీఐ కార్యాలయంలో జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్.కోటేశ్వరరావు వేడుకలు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు దుర్గా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జి.కొండూరులో...

జి.కొండూరు, జనవరి 1 : కొత్త సంవత్సర వేడుకలను జి.కొండూరు మండలంలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్థరాత్రి 12 గంటలకు యువత కేరింతలకు అవధులు లేకుండా పోయింది. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ, పాత ఏడాదికి వీడ్కోలు పలికారు. పలు చోట్ల యువకులు డ్యాన్స్ షోలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం పలు చర్చిల్లో వేడుకలు జరిగాయి. జి.కొండూరు ఆర్సీఎం చర్చిలో ఫాదర్ మైకేల్ న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేశారు.

పేదలకు నూతన వస్త్రాలు అందజేత

జి.కొండూరు మండల పరిధిలోని దుగ్గిరాలపాడు సాల్మన్‌నగర్ చర్చిలో కొత్త సంవత్సరం సందర్భంగా సోమవారం వైసీపీ యువజన విభాగం మండల అధ్యక్షుడు జడ రాంబాబు పేదలకు నూతన వస్త్రాలను వితరణగా అందించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో కోపూరు రాంబాబు, జడ శివకృష్ణ, ఉండిమోదుగుల శివశంకర్, చల్లాపల్లి శంకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మైలవరంలో...

మైలవరం, జనవరి 1 : మైలవరంలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోగి రమేష్ న్యూ ఇయర్ కేక్ కట్ చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పి.శ్రీనివాసరావు, జె.గంగాధరరావు, తదితరలు పాల్గొన్నారు.

- కార్పెంటర్స్, ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్త సంవత్సర వేడుకలు జరిగాయి. సుమారు వంద మంది పాల్గొని ఎంజాయ్ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు షేక్ అబ్దుల్ ఖాదర్, కార్యదర్శి షేక్ సుభాని, రమణచారి, షేక్ బాషా, నాగభూషణం, శ్రీను, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో...

రెడ్డిగూడెం, జనవరి 1 : మండలంలోని పలు గ్రామాల్లో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆడపడుచులు వాకిళ్లలో రంగవల్లులు తీర్చి దిద్దారు. ఎస్టీయూ నేతలు బి.శ్రీనివాసరావు, అనుగ్రహ ప్రసాద్, బి.వి.ఆర్.కె.ప్రసాద్‌లు ఎంపీపీ తోటకూర నారాయణరావుకు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.విజయబాబుకు పలువురు నేతలు, మంత్రి ఉమాకు రంగాపురానికి చెందిన కుప్పిరెడ్డి అశోక్‌రెడ్డి, వెంకటరెడ్డి, నాగేశ్వరరెడ్డి, తదితర నేతలు శుభాకాంక్షలు తెలిపారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థన చేశారు. శ్రీరాంపురం చర్చిలో విస్సన్నపేట-25 డీసీ ఛైర్మన్ కేశుబాబు కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

గొల్లపూడిలో...

గొల్లపూడి, జనవరి 1 : విజయవాడ రూరల్ పరిధి గ్రామాల్లో యువత నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. గొల్లపూడి, రాయనపాడు, పైడూరుపాడు, జక్కంపూడి కాలనీల్లో పలుచోట్ల కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బైక్‌లపై దూసుకుపోతూ దారి పొడవున ఉన్నవారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవులు కొత్త సంవత్సరం రోజున చర్చిలకు వెళ్లితే క్రీస్తు కరుణిస్తాడని తెల్లవారుజామున పలు ఆలయాలకు వెళ్లారు. గొల్లపూడి మైలురాయి సెంటర్‌లోని ఆర్సీఎం, రాయనపాడు గ్రామాల్లో పలు చర్చిల్లో క్రైస్తవులు అధిక సంఖ్యల్లో పాల్గొని ప్రార్థనలు చేశారు. కొత్త సంవత్సరం రోజు సోమవారం ఉదయం ప్రజలు గుళ్లకు, మసీదులకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


జి.కొండూరు ఆర్సీఎం చర్చిలో చిన్నారికి కేక్ తినిపిస్తున్న ఫాదర్ మైకేల్


దుగ్గిరాలపాడులో పేదలకు నూతన వస్త్రాలను అందిస్తున్న వైసీపీ మండల అధ్యక్షుడు రాంబాబు


శ్రీరాంపురం చర్చిలో కొత్త సంవత్సర కేక్‌కట్ చేస్తున్న డీసీ ఛైర్మన్ కేశిబాబు


కొండపల్లి పంచాయతీ కార్యాయలయంలో కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ అమ్మాజీ


సీపీఐ కార్యాయలంలో జిల్లా సహాయ కార్యదర్శి కోటేశ్వరరావు


మైలవరంలో కేక్ కట్ చేస్తున్న జోగి రమేష్


రెడ్డిగూడెంలో ఎంపీపీ నారాయణరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్టీయూ నేతలు

కె.తాడేపల్లి పశువుల ఆస్పత్రికి మోక్షం

- రూ.27.50 లక్షలతో పునర్ నిర్మాణం
- నిధులు మంజూరు చేసిన నాబార్డు

కె.తాడేపల్లి (విజయవాడ రూరల్), జనవరి 1 : విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి గ్రామీణ పశువైద్యశాలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. సుమారు పదేళ్లుగా శిథిలావస్థలో ఉన్న ఆస్పత్రి పునఃనిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. నబార్డు గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి నుంచి రూ.27.50 లక్షలు మంజూరయ్యాయి. ప్రస్తుతం ఉన్న ఆస్పత్రి శిథిలావస్థకు చేరడంతో పునర్నిర్మించేందుకు పశుసంవర్ధకశాఖ అధికారులు ప్రతిపాదనలు పంపారు. రాష్ట్రంలోని పలు పశువుల ఆస్పత్రుల నిర్మాణానికి నబార్డు రూ.91.20 కోట్లను, రాష్ట్ర ప్రభుత్వం రూ.5.99 కోట్లను మంజూరు చేసింది. అందులో భాగంగా మైలవరం నియోజవకర్గం విజయవాడ రూరల్ మండలానికి చెందిన కె.తాడేపల్లికి రూ.27.50 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు పశుసంవర్ధకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్. జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఆస్పత్రి పరిధిలో కొత్తూరు తాడేపల్లితో పాటు జక్కంపూడి గ్రామాల్లో పశువులకు వైద్య సేవలందించే అవకాశం ఉంది. నబార్డు, రాష్ట్రం మంజూరు చేసిన నిధుల్లో రూ.26.50 లక్షలతో ఆస్పత్రి నిర్మాణం, మరో లక్ష రూపాయలతో వైద్య పరికరాలు కొనుగోలు చేయాలని పశుసంవర్ధకశాఖ సూచించింది. గతంలో ఈ ఆస్పత్రి శిథిలావస్థకు చేరడంపై ఆంధ్రజ్యోతిలో పలు కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా, నిధులు మంజూరయ్యాయి.


శిథిలావస్థలో కొత్తూరుతాడేపల్లి గ్రామీణ పశువైద్యశాల

నిధుల మంజూరుపై హర్షం

పశువుల ఆస్పత్రి నిర్మాణానికి నిధులు మంజూరు కావడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఎంపీటీసీ సభ్యులు కె.రవికుమార్, బొర్రా మాధవి, ఉప సర్పంచ్ దొంతగాని వెంకటేశ్వరరావు, రూరల్ మండల టీడీపీ ఉపాధ్యక్షుడు వేములకొండ నాగరాజు, పార్టీ గ్రామ అధ్యక్షుడు కె.పూర్ణచంద్రరావు హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు

ఇబ్రహీంపట్నం, జనవరి 1 : ఎస్సీ వర్గీకరణకు ఎమ్మార్పీఎస్ నేతలు సోమవారం గ్రామ సచివాలయం ఎదుట రిలే దీక్షలు నిర్వహించారు. నియోజకవర్గ నేతలు కొమ్ముకూరి రవిబాబు మాదిగ ఆధ్వర్యంలో రిలేదీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో గడ్డిపాటి ప్రసాద్ మాదిగ, మంచాల జగన్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కోట దానియేలు మాదిగ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎస్సీ వర్గీకరణకు అఖిలపక్షం నేతలను ఢిల్లీ తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నేత వర్గీకరణకు ప్రభుత్వంపై వత్తిడి తేవాలన్నారు. బీసీ సెల్ నేతలు మల్లికార్జునరావు దీక్షలకు సంఘీభావం తెలిపారు.



గ్రామ సచివాలయం ఎదుట రిలే దీక్షల్లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నేతలు



బాల వికాస కేంద్రం చిన్నారులకు స్వీట్లు తినిపిస్తున్న సీఎం



శుభాకాంక్షలు తెలుపుతున్న సీపీ గౌతమ్ సవాంగ్



సీఎం దంపతులకు శుభాకాంక్షలు తెలుపు తున్న దినేష్ కుమార్



సీఎంకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎన్జీవో సంఘాల నేతలు

శుభాభినందనలు

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని సోమవారం సీఎం చంద్రబాబును ఆయన నివాసంలో పలువురు కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. టీటీడీ, దుర్గ గుడికి చెందిన అర్చకులు విచ్చేసి సీఎం దంపతులకు ఆశీర్వచనాలు అందజేశారు. బాల వికాస కేంద్రం చిన్నారులకు సీఎం స్వీట్లు తినిపించారు.



అర్చకుల ఆశీర్వచనాలు..

ఇదే స్ఫూర్తితో అమరావతిని నిర్మిద్దాం

సీఆర్డీయే కార్యాలయంలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



కేక్ కట్‌చేస్తున్న శ్రీధర్, చిత్రంలో సీఆర్డీయే అధికారులు

అమరావతి, జనవరి 1, (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ నగరంగా రూపొందుతున్న అమరావతి నిర్మాణానికి సంబంధించి ఒక్కో దశ చురుగ్గా పూర్తవడంలో సీఆర్డీయే అధికారులు, ఉద్యోగుల అవిరళకృషే కీలకమని, వారు ఇక ముందు కూడా ఇలాగే శ్రమించి అనుకున్న విధంగా రాజధాని రూపొందేలా సహకరించాలని సీఆర్డీయే కమిషనర్ డాక్టర్ శ్రీధర్ కోరారు. విజయవాడలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఆంగ్ల నూతన సంవత్సరం వేడుకల్లో ఆయన పాల్గొని, కేక్ కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ సీఆర్డీయే సిబ్బందితోపాటు అమరావతికి భూములిచ్చిన రైతులకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. 2017లో ప్రణాళికల దశను దాటినందున, 2018ని నిర్మాణాలు పూర్తి చేసే సంవత్సరంగా అభివర్ణించిన ఆయన ఆ దిశగా శక్తివంచన లేకుండా ప్రయత్నించాలని అధికారులు, ఉద్యోగులను కోరారు. గత ఏడాది ద్వితీయార్ధంలో ముఖ్యమంత్రి నివాసం పక్కన చేపట్టిన గ్రీవెన్స్ సెల్ పనులను 5 నెలల్లోనే పూర్తి చేసి, కొత్త సంవత్సరం తొలి రోజున సీఎం చంద్రబాబునాయుడికి అప్పగించగలిగామంటే అందుకు వీరందరి ప్రణాళికాబద్ధ కృషే కారణమన్నారు. ఈ సందర్భంగా సీఈ ఎం.ఎ.షుకూర్ ఆధ్వర్యంలోని ఇంజినీరింగ్ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. గత మూడేళ్లుగా అమరావతి నిర్మాణంలో చిత్తశుద్ధితో పాలుపంచుకుంటున్న ఉద్యోగులు ఇకముందు కూడా అదే స్ఫూర్తితో కదిలి, రాజధాని నిర్మాణానికి పునరంకితం కావాలని కోరారు. అనంతరం ప్రసంగించిన ప్రత్యేక కమిషనర్ వి.రామమనోహరరావు అలుపెరగని రీతిలో ఉద్యోగులు శ్రమిస్తున్న తీరును చూస్తూంటే మనమందరం ఆకాంక్షిస్తున్న రాజధాని అనతికాలంలోనే కనులముందు సాక్షాత్కరించడం ఖాయమనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు సగిలి షణ్మోహన్, బి.ఎల్.చెన్నకేశవరావు, వివిధ విభాగాల డైరెక్టర్లు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



బహుముఖ ప్రజ్ఞాశాలి అప్పాజోస్యుల

- ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్




ప్రసంగిస్తున్న మండలి బుద్ధప్రసాద్, ఆచార్య అప్పాజోస్యుల..

గుంటూరు(సాంస్కృతికం), జనవరి 1: రచయితగా, కళాభిమానిగా, సాహిత్య సేవకునిగా విశిష్టత కలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి ఆచార్య అప్పాజ్యోస్యుల సత్యనారాయణ అని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సంస్కృతి సంగీత సాహిత్య నృత్యనాటక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నాటకోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. అజోవిభో కందాళం ఫౌండేషన్ అధ్యక్షులు సాహితీ వేత్త ఆచార్య అప్పాజ్యోస్యుల సత్యనారాయణకు సారస్వత భాస్కర పురస్కార సభ జరిగింది. సభకు గుంటూరు కళాపరిషత్ కార్యదర్శి బి పూర్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ అభినందన సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పాజ్యోస్యుల వారి సంస్థ ద్వారా వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారికి అందించే పురస్కారం తెలుగువారికి జ్ఞానపీఠ పురస్కారం వంటిదన్నారు. అప్పాజోస్యుల వారు అమెరికాలో అనేక విశ్వవిద్యాలయాల్లో సమర్పించిన విజ్ఞాన శాస్త్ర పత్రాలు నేటి విద్యార్థుకు పాఠ్యాంశాలుగా ఉండడం వారి ప్రతిభకు నిదర్శనమన్నారు. తెలుగు భాషకు పట్టాభిషేకం చేయడం ఆయన జీవిత లక్ష్యమన్నారు. ప్రముఖ సినీ గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగువారికి అప్పాజ్యోస్యుల వారు గొప్ప వరం వంటి వారన్నారు. తెలుగు పద్యానికి, గద్యానికి, నాటక రంగానికి వారు చేసిన సేవలు అభినందనీయమన్నారు. అప్పాజోస్యులవారు రచించిన సుగుణాఢ్య శతకం ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. వారి ప్రేరణతోనే నేను గతంలో రచించిన రామలింగేశ్వర శతకం ప్రచురణకు నోచుకుందన్నారు. సభలో కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వాచార్యులు డాక్టర్ కాత్యాయని విద్మహే, అమెరికా రోవెన్ విశ్వవిద్యాలయం రసాయనిక శాస్త్ర ఆచార్యులు డాక్టర్ కందాళం రామానుజాచారి సంస్థ నిర్వాహకులు సర్రాజు బాలచందర్, అంబటి మురళీకృష్ణ, పిన్నమనేని మృత్యుంజయరావు, తదితరులు ఆచార్య అప్పాజోస్యులను వెండి కిరీటం, గజమాల, శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. తొలుత లేఖ్యాభరణి ప్రదర్శించిన నృత్యం ఆకట్టుకుంది. నాటక రచన పోటీల్లో ప్రథమ బహుమతి రూ.40 వేలు పొందిన అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారి సింహప్రసాద్ రచనకు గంగోత్రి సాయి దర్శకత్వం వహించిన దాడి నాటకం సందేశాత్మకంగా సాగింది.



లేఖ్యాభరణి నాట్య ప్రదర్శన

● నూతన సంవత్సర వేడుకల్లో మేయర్



నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మేయర్ కోనేరు శ్రీధర్ కార్పొరేషన్ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం మేయర్‌కు సీఈ పి.ఆదిశేషు, ఏసీ (జనరల్) చంద్రశేఖర్‌రావు తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. **- ఆంధ్రజ్యోతి, విజయవాడ**

దుర్గమ్మ సేవలో హీరోయిన్ తమన్నా



దుర్గమ్మ ఆలయంలో తమన్నా

విజయవాడ, జనవరి 1: దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో కనకదుర్గమ్మను సోమవారం సినీ నటి తమన్నా తల్లి రంజనీ భాటియాతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది వారిని ఆలయ మర్యాదలతో అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశీర్వచన మండపంలో ఆలయ వేదపండితులు వారికి అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. అనంతరం ఆలయ ఉద్యోగి వారికి అమ్మవారి లడ్డూ ప్రసాదం బహుకరించారు. కాగా ఆలయానికి సినీ నటి తమన్నా రాకతో ఆమెను చూడటానికి భక్తులు చుట్టుముట్టారు. కొందరు భక్తులు ఆమెతో ఫొటోలు దిగటానికి పోటీపడ్డారు.



దుర్గగుడికి వచ్చిన సినీ కథానాయిక తమన్నా, ఆమె తల్లి

అది నేనే..

(మొదటి పేజీ తరువాయి)

స్టాండింగ్ కమిటీ సభ్యుడు రవికుమార్ ముందుకొచ్చారు. తనతో పాటు షాపుల వ్యవహారంలో అంతర్లీనంగా ఉన్న మూడో వ్యక్తి ఫ్లోర్‌లీడర్ గుండారపు హరిబాబే అని కూడా ఆయన స్పష్టం చేశారు. రెండు షాపుల వ్యవహారంలో వీఎంసీ పాలక పక్షంలో విభేదాలపై 'ఆంధ్రజ్యోతి' వివరణ అడగ్గా ఆయన ఈ విధంగా స్పందించారు.

? : సొంత పార్టీ కార్పొరేటర్లే తనను బెదిరించారని మేయర్ కోనేరు శ్రీధర్ ఎవరిని ఉద్దేశించి మాట్లాడుతున్నారు

! : ఇంకెవరు.. నా గురించే. ఆయన పేరు చెప్పకపోయినా అది నేనే. స్టాండింగ్ కమిటీ మీటింగ్‌లో ఆయనను బెదిరించింది నేనే.

? : మేయర్ స్థానంలో ఉన్న వ్యక్తిని బెదిరించడం పార్టీ పట్ల లెక్కలేనితనం కాదా

! : ఇది మేయర్‌కు, నాకూ మధ్య జరిగిన వాగ్వాదం. దాన్ని పార్టీకి ముడిపెట్టను. సువర్ణరాజు అనే వ్యక్తికి పాత కమిషనర్ వీరపాండియన్ షాపును కేటాయిస్తూ ఆమోదం తెలిపారు. దాన్ని స్టాండింగ్ కమిటీలో ధ్రువపరచాలి. అందుకు భిన్నంగా ఓపెన్ ఆక్షన్‌కు పిలవాలన్న మేయర్ అభిప్రాయాన్ని మేము విభేదించాం.

? : ఓపెన్ ఆక్షన్ వీఎంసీకి ఆదాయ మార్గమే కదా

! : ప్రతీ అంశాన్ని ఆదాయ మార్గంగానే కాదు. మానవీయ కోణంలో కూడా చూడాలి. ఒక వ్యక్తి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని షాపులను కమిషనర్ కేటాయించినపుడు దానిపై చర్చ అనవసరం.

? : అనవసరం అనేది వ్యక్తిగత అభిప్రాయం. దానికి ఓటింగ్ ప్రక్రియను ఎందుకు ప్రోత్సహించారు

! : మా ప్రతిపాదనను ఆయన ఒప్పుకోలేదు. అందుకే ఓటింగ్‌కు వెళ్లాం.

? : గత కమిషనర్‌ను దుర్భాషలాడారని, ఎస్సీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఎందుకు అనాల్సి వచ్చింది

! : వీరపాండియన్ ప్రస్తావన ఎందుకొచ్చిందో నాకు తెలీదు. నేను ఎవరితోనూ అలా చెప్పలేదు. ఎస్సీల విషయం అంటారా? షాపు కేటాయించిన తరువాత ఆపితే ఎస్సీలకు వ్యతిరేకంగా వ్యవహరించినట్లేగా

? : నగరంలో రెండు లక్షలకు పైగా ఉన్న ఎస్సీల్లో ఒక్క సువర్ణరాజుకు కేటాయించకపోతే యావత్ వర్గాన్ని వ్యతిరేకించినట్లు ఎలా అవుతుంది

! : ఒకసారి కేటాయింపు జరిగిన తర్వాత వెనకడుగు వేస్తే వ్యతిరేకించడమే అవుతుంది.

? : వార్నింగ్ ఇచ్చింది మీరే అన్నారు. మరి తెర వెనుక నుంచి నడిపిస్తున్నారని మరో కార్పొరేటర్‌నుద్దేశించి మేయర్ వ్యాఖ్యానించారు.

! : ఫ్లోర్‌లీడర్ హరిబాబే. ఆయనే దీనిపై మేయర్‌తో విభేదించాడు.

? : మీరు స్టాండింగ్ కమిటీ సభ్యుడు, చైర్మన్‌గా శ్రీధర్ ఉన్నారు. మరి మధ్యలో హరిబాబు ఎందుకు వచ్చారు

! : హరిబాబు ఫ్లోర్‌లీడర్. అజెండాలో వచ్చిన అంశాలపై చర్చలో ఆయన కూడా ఉంటారుగా.

? : అంటే చర్చల్లో మేయర్, ఫ్లోర్‌లీడర్ మాత్రమేనా డిప్యూటీ మేయర్ ఉండరా? ఉంటే ఆయన కూడా విభేదించాలిగా

! : ఎందుకుండరు? ఆయన కూడా ఉంటారు గానీ.. ఎందుకు స్పందించలేదో.. తెలీదు మరి.

? : కార్పొరేటర్లు అవినీతికి పాల్పడుతున్నారని మేయర్ చేసిన వ్యాఖ్యలపై మీ స్పందన

! : ఆరోపణలు కాదు. రుజువులు చూపించమనండి. సెంట్రల్ నియోజకవర్గంలో ఇంటద్దె కట్టుకోలేక అవస్థలు పడుతున్న కార్పొరేటర్లు ఉన్నారు. నిజంగా అవినీతికి పాల్పడితే ఆ పరిస్థితి ఎందుకు వస్తుంది.

? : మేయర్‌ను బెదిరించినందుకు మిమ్మల్ని, హరిబాబును ఎంపీ కేశినేని నాని మందలించారని తెలిసింది. నిజమేనా

! : అవును. మందలించిన మాట వాస్తవమే. అపుడే రెండు షాపుల అంశానికి తెరపడింది. అందరం వదిలేశాం. మళ్లీ మేయర్ ఈ ప్రస్తావన ఎందుకు ప్రారంభించారో తెలీడంలేదు.

? : మేయర్‌పై అవిశ్వాసం పెట్టాలన్న ఆలోచన ఎవరిది

! : కళ్లముందు ఎన్నికలు కనిపిస్తుంటే అలాంటి పనులు ఎందుకు చేస్తాం? వంద మంది వెయ్యి రకాలుగా మాట్లాడుకుంటారు. దానికి కారణం ఎవరంటే నేనేం చెప్పగలను.

? : ఏదో హోటల్లో కూడా సీనియర్ కార్పొరేటర్లతో చర్చలు జరిపారట

! : అదేం లేదు. అన్నీ పుకార్లే. కార్పొరేషన్‌కు ఇవాళ ఆదాయం పెరిగిందన్నా.. ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు అందుతున్నాయన్నా.. దానికి మేయరే కారణం. అందులో సందేహం లేదు. ఒకవేళ ఆయన్ని పదవి నుంచి దింపేసినా.. తీసుకునే సమర్థులు ఎవరూ లేరు.

వార్తలు



వెంకయ్యనాయుడుకు వీడ్కోలు పలుకుతున్న సీఎం చంద్రబాబు నాయుడు

ఎయిర్‌పోర్టు (గన్నవరం) జనవరి 1: ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు గన్నవరం ఎయిర్‌పోర్టులో ఘన వీడ్కోలు పలికారు. మూడు రోజులు జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొని ఢిల్లీ వెళ్లేందుకు సోమవారం ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్ నుంచి రోడ్డు మార్గాన ఎయిర్‌పోర్టుకు విచ్చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు దుశ్శాలువ కప్పి వీడ్కోలు పలికారు. మంత్రి కొల్లు రవీంద్ర, డీజీపీ మాలకొండయ్య, కలెక్టర్ లక్ష్మీకాంతం, సీపీ గౌతమ్‌సవాంగ్ వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

నేడు ఉదయం గంటపాటు ఆస్పత్రుల బంద్

విజయవాడ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ)కు బదులుగా కొత్త విధానాలతో కేంద్ర ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్‌ఎంసీ)యాక్ట్‌ను తీసుకురావడాన్ని నిరసిస్తూ మంగళవారం ఉదయం 8 నుంచి 9 గంటల వరకు అన్ని ఆస్పత్రులు బంద్ పాటించాలని ఐఎంఏ నగరశాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎంఎస్‌సి బోస్, కార్యదర్శి రసిక్ సంఘ్వీలు ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు అత్యవసరంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆస్పత్రులు, క్లినిక్కులు, ల్యాబ్ ఎస్టాబ్లిష్‌మెంట్లు కూడా మూసివేయాలని కోరారు. ఉదయం 11 గంటలకు చల్లపల్లి బంగ్లా వద్ద ఐఎంఏ హాలులో జరిగే సమావేశానికి సభ్యులందరూ హాజరు కావాలన్నారు. వైద్య విద్యార్థులు, మెడికల్ పోస్టుగ్రాడ్యుయేట్లు, హౌస్‌సర్జన్లు, ప్రైవేట్, ప్రభుత్వ ఆస్పత్రులు కూడా బంద్ పాటించి నిరసన వ్యక్తం చేయాలన్నారు.

జిల్లాకు ర్యాంకుల జోష్

కలెక్టర్ లక్ష్మీకాంతం సంతృప్తి

విజయవాడ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం ఆరంభంతోనే కృష్ణాజిల్లా రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులను సాధించింది. సీఎం చంద్రబాబు నాయుడు తాజాగా ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి విడుదల చేసిన ర్యాంకులలో జిల్లా మొత్తం ఏడు అంశాలలో అగ్రస్థానం సాధించటం విశేషం. ఉపాధి హామీ పథకం నిధుల కింద చేపట్టిన ఈ ఏడు అంశాలలో జిల్లా ముందు వరసలో నిలుచుంది. పంట కుంటలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, చెత్త నుంచి సంపద, సిమెంట్ రోడ్లు, అంగన్ వాడీభవన నిర్మాణం, మొక్కల పెంపకం, వంటి ఏడు అంశాలలో నూరు శాతం శాతాలను నమోదు చేసి అత్యుత్తమ ర్యాంకులను సాధించింది. నూతన సంవత్సరం ఆరంభంతోటే మంచి ర్యాంకులు రావటం పట్ల కృష్ణా కలెక్టర్ లక్ష్మీకాంతం పూర్తిసంతృప్తిని వ్యక్తం చేశారు.



స్వామివారి ఆశీస్సులు అందచేస్తున్న పండితులు





స్వామివారి కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు



హోమంలో పండితులు

సప్తగిరీశుని నిత్యోత్సవాలు

» పటమట రైతుబజారు రోడ్డులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రారంభం » తొలిరోజు మూడు వేల మందికి స్వామివారి దర్శనం

విజయవాడ కల్చరల్, జనవరి 1: సప్తగిరీశుని నిత్యోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీలక్ష్మి శ్రీనివాస వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో పటమట రైతుబజారు రోడ్డులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన శ్రీవారి నిత్యోత్సవాల ప్రాంగణంలో తొలిరోజు ఉదయం అయిదు గంటల నుంచి స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు విచ్చేశారు. రాత్రి 10 గంటలకు స్వామి వారి ఏకాంత సేవ వరకు సుమారు మూడు వేల మంది భక్తులు దర్శించుకున్నారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీవారికి కళ్యాణం వైభవంగా జరిగింది. విష్వక్షేణ ఆరాధనతో ప్రారంభమై పుణ్యాహవచనం, సభ్యాంకురార్పణ, రక్షాబంధనం, హోమం, మధుపర్క పూజ, లాజావణం, మాంగల్యధారణ, తలంబ్రాలు వంటి అంశాలతో వేదపండితుల మంత్రపూర్వక, మంగళవాద్య సమ్మేళతంగా కన్నుల పండువగా జరిగింది. కల్యాణంలో పాల్గొన్న భక్తులు సంప్రదాయపు దుస్తులు ధరించి భక్తి శ్రద్ధలతో స్వామి వారిని కొలిచారు. కల్యాణంలో పాల్గొన్న వారికి లడ్డూ, వస్త్రం ఉచితంగా అందించారు. అనంతరం 300 మందికి అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. మరోవైపు దేవాలయంలో యధావిధిగా తిరుమల సంప్రదాయం అనుసరించి స్వామి వారికి కైంకర్యాలను నిర్వర్తించారు. సుప్రభాత సేవతో స్వామి వారిని నిదుర మేల్కొలిపి హారతి, మొదటి గంట నివేదన, తోమాల సేవ, కొలువు, సహస్రనామార్చన, తదుపరి వారాంతరపు సేవలు చేశారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేతుడై వస్త్ర, పుష్పాలాంకృతుడై ఊంజల్ సేవందుకున్నారు. అర్చకులు, దంపతులు స్వామి వారిని విష్ణు సహస్రనామాలతో అర్చించగా, మహిళా బృందాలు అన్నమయ్య సంకీర్తనలతో గానం చేసి కళార్చన నిర్వహించారు. ఉంజల్‌సేవతో పాటు సహస్ర దీపాలతో స్వామివారిని అలంకరించారు. ప్రముఖ గాయకుడు రాజమోహన్ అన్నమయ్య సంకీర్తనల కచేరి అలరించింది.

● సర్వభూపాల వాహన సేవ...

శ్రీవారు భూపాల నాయకుని అవతారంలో సర్వభూపాల వాహనమెక్కి తిరుమాడ వీధుల్లో ఊరేగారు. మంగళవాయిద్యాలు, మహిళాబృందాల కోలాటం, భక్తుల గోవిందనామ స్మరణల మధ్య ఛత్ర, చామరాది, కాగడాలతో సర్వభూపాల వాహన సేవ నిర్వహించారు.

● ఆయుర్హోమం ప్రారంభం....

సోమవారం నుంచి ఆయుర్హోమం ప్రారంభించారు. సూర్యుడిని ప్రార్థిస్తూ ఆరోగ్యంతో పాటు సర్వ సంపదలు కలిగించమని వేడుకంటూ కాశ్యపజ్ఞానకాండను అనుసరించి హోమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో గరిమెళ్ల నాని, దూపగుంట్ల శ్రీనివాస్, యలమంచిలి రవి దంపతులు, మానేపల్లి లక్ష్మిదంపతులు, చిన్న, పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వంలో ఎందుకు కొనసాగుతున్నారో చెప్పాలి

» ముఖ్యమంత్రికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ లేఖ

గవర్నర్‌పేట, జనవరి 1: విభజన బిల్లులోని అంశాలు అమలు చేయాల్సిన ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా ఎందుకు మోదీ ప్రభుత్వంలో కొనసాగుతున్నారో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం చంద్రబాబునాయుడుకు రాసిన లేఖలో, రామకృష్ణ ఈ మేరకు సీఎంను నిలదీశారు. గతంలో పేర్కొన్నట్లుగా 2018 చివరి నాటికి పోలవరం నిర్మాణం పూర్తికాదని తేలిపోయిందని, వచ్చే ఎన్నికలనాటికి అటు రాజధాని, ఇటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయకుండా ప్రజలకు ఏమి చెబుతారని లేఖలో పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు అక్రమ సంపాదనలో మునిగి తేలుతున్నారని, ఫిరాయింపులకు పెద్దపీట వేయడంతో రాజకీయాల్లో నైతిక విలువలకు పాతరేశారని పేర్కొన్నారు. ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు కోట్ల రూపాయలు ఖర్చు చేశారని లోకం కోడై కూస్తున్నదని, ఈ నేపథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు పోతున్నదని చెప్పుకోవడం సిగ్గుచేటని వివరించారు. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, దాదాపు 16 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టడానికి ఎంఓయూ కుదుర్చుకున్నామని చెప్పినవి వట్టి బూటకపు ప్రచారమని తేలిందన్నారు. ఇప్పటికైనా ప్రజలకు వాస్తవాలు వివరించి రాష్ట్ర అభివృద్ధికి నడుంబిగించాలని లేఖలో పేర్కొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీటీసీ ఇ.మీరా ప్రసాద్ తదితరులు

సిబ్బందికి డీటీసీ అభినందన

పటమట, జనవరి 1: జిల్లా రవాణాశాఖ రెవెన్యూ, విజిలెన్సు ఎన్‌ఫోర్స్‌మెంట్, పరిపాలన విషయాలలో సంతృప్తికరంగా ఉన్నానని డీటీసీ ఇ.మీరా ప్రసాద్ అన్నారు. స్థానిక డీటీసీ కార్యాలయంలో సోమవారం ఉదయం జిల్లాలోని రవాణాశాఖ అధికారులు, ఉద్యోగులు మర్యాదపూర్వకంగా మీరాప్రసాద్‌ను కలసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మీరాప్రసాద్ మాట్లాడుతూ ఆన్‌లైన్ విధానంలో వస్తున్న అన్ని సర్వీసులను పరిష్కరించటంలో ఉద్యోగుల పాత్ర గణనీయమని, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు, లైసెన్సులు సంబంధించినవి పెండింగ్ లేకుండా పరిష్కరిస్తున్నారని ఉద్యోగులను అభినందించారు అనంతరం రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోన్-2 రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రాజుబాబు, సుబ్బారావు, భద్రాచలం తదితరులు పాల్గొన్నారు.

ఐదో విడతకు సర్వం సిద్ధం

» జన్మభూమి - మా ఊరులో .. రూ. 1300 కోట్ల మేర ప్రజలకు ప్రయోజనం

» 11 న మెగా గ్రౌండింగ్ మేళా నిర్వహిస్తాం » సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ లక్ష్మీకాంతం



సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

విజయవాడ, జనవరి 1 (ఆంధ్ర జ్యోతి): 'జన్మభూమి - మా ఊరు'లో భాగంగా జిల్లాలో రూ. 1300 కోట్ల విలువ కలిగిన ఉపకరణాలు, స్కాలర్ షిప్‌లు, బ్యాంక్ లింకేజీ రుణాలు అందించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నట్టు కలెక్టర్ లక్ష్మీకాంతం సీఎం చంద్రబాబు నాయుడికి వివరించారు. సోమవారం సీఎం చంద్రబాబు ఐదో విడత జన్మభూమి - మావూరుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలుకు సంబంధించి కలెక్టర్ లక్ష్మీకాంతం సోదాహరణంగా సీఎంకు వివరించారు. జనవరి 11వ తేదీన మెగా గ్రౌండింగ్ మేళాను నిర్వహించి లబ్ధిదారులకు ప్రయోజనాలు కలిగించనున్నట్టు చెప్పారు. స్వయం సహాయక సంఘాలకు రూ.900 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను అందిస్తున్నామన్నారు. వడ్డీలేని రుణాల కింద 61,838 మందికి రూ.80 కోట్ల రుణాలు, చంద్రన్న బీమా క్లెయిమ్స్ కింద 6,738 మందికి రూ.47 కోట్లు, 1.27 లక్షల విద్యార్థులకు స్కాలర్ షిప్‌ల కింద రూ.15 కోట్ల రుణాలు అందిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, క్రిస్టియన్ , కాపు కార్పొరేషన్ల ద్వారా 21,712 యూనిట్లకు రూ.228 కోట్ల రుణాలను బ్యాంకుల ద్వారా అందచేయనున్నామని చెప్పారు. పశు సంవర్థక శాఖ ద్వారా క్షీరసాగర, సునందిని, చాప్ కట్టర్స్ , బ్రీడింగ్ ర్యామ్స్ , పశుగ్రాస క్షేత్రాల అభివృద్ధికి రూ.3 కోట్ల రుణాలను అందిస్తున్నామన్నారు. వ్యవసాయశాఖ ద్వారా ట్రాక్టర్లు, రోటవేటర్స్, స్ప్రేయర్లు మొత్తం 320 యూనిట్లకు రూ. 3.60 కోట్ల రుణాలను అందిస్తున్నామన్నారు. మత్స్యశాఖ ద్వారా ఏరియేటర్, సైకిల్ విత్ నెట్స్ , నెట్స్ టు కొల్లేరు, నెట్స్ టు మెరైన్, ఫిషర్‌మెన్, ఐస్ బాక్సులు, ఎఫ్‌ఆర్‌బీ బోట్స్, ఫోర్ వీలర్స్, త్రీ వీలర్స్, బోట్ విత్ నెట్స్ , నెట్స్‌లు మొత్తం అన్ని యూనిట్లకు రూ.4 కోట్ల రూపాయలను లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. రెవెన్యూ విభాగం ద్వారా 20,269 మందికి రేషన్ కార్డులు, 32 వేల మందికి పింఛన్లను అందిస్తున్నామన్నారు.

ఆత్మగౌరవ దీక్షలు విజయవంతం

పటమట, జనవరి 1: ఆత్మగౌరవ దీక్షలో భాగంగా మహిళలకు బొట్టుపెట్టి ఆహ్వానపత్రిక ఇచ్చి లక్కీడిప్ కార్యక్రమాలకు ఆహ్వానించే విధంగా జిల్లా వ్యాప్తంగా చేసిన కార్యక్రమాలు విజయవంతమయ్యాయని కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్, ఇతర జిల్లా అధికారులతో ఆత్మగౌరవ దీక్ష - జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. కలెక్టరు మాట్లాడుతూ ఆత్మగౌరవ దీక్షలో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై వినూత్న రీతిలో జరుగుతున్న కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న కుటుంబాల వద్దకు వెళ్లి ఆ ఇంటి మహిళలకు బొట్టుపెట్టి ఆత్మగౌరవ దీక్షలో చేపట్టిన లక్కీడిప్‌లో భాగస్వాములు చేసేవిధంగా కార్యక్రమాలు చేయటం జరిగిందన్నారు. మరుగుదొడ్ల వాడతామని, స్వచ్ఛందంగా సంతకాలు చేయటంతోపాటు, బకెట్, మగ్, సోప్ బాక్స్, మరుగుదొడ్ల శుభ్రపరచే బ్రష్‌లు బహుమతులుగా ఇస్తామని తెలిపారు.



శిక్షణలో పాల్గొన్న దంపతులు

ప్రకృతే పెట్టుబడి

- రసాయన, పురుగుమందులతో అనర్థాలే
- భూమాత ఆరోగ్యంపై నిర్లక్ష్యం తగదు
- జీరో బడ్జెట్ సాగు సృష్టికర్త సుభాష్ ఫాలేకర్
- కొనసాగుతున్న ప్రకృతి సేద్యం శిక్షణా తరగతులు

గుంటూరు, జనవరి 1, (ఆంధ్రజ్యోతి): భూమి ఆరోగ్యంపై నిర్వక్ష్యం చేయడం తగదని జీరో బడ్జెట్ సాగు సృష్టికర్త సుభాష్ పాలేకర్ అన్నారు. రసాయన, పురుగు మందుల వినియోగం అనేక అనర్థాలను కొనితెచ్చాయన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురు బైబిల్ మిషన్ గ్రౌండ్‌లో సోమవారం రెండో రోజు ప్రకృతి సేద్యం శిక్షణా తరగతుల్లో ఆయన ప్రసంగించారు. వ్యవసాయ ఉత్పత్తులు పెంచాలని హైబ్రిడ్ వంగడాలు, రసాయనిక ఎరువులు, పురుగు మందుల విచ్చలవిడి వాడకం వలన ఆర్థికంగా అన్ని రంగాల్లో దెబ్బతిన్నట్లు చెప్పారు. ప్రకృతిలో ఉండే సహజ వనరులను ఉపయోగిస్తే చీడపీడల బెడద ఉండదన్నారు. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం ప్రభుత్వాలు పెట్టుబడి లేని వ్యవసాయంపై దృష్టి పెట్టటం లేదన్నారు. అందుబాటులో ఉండే సహజ వనరులను ఉపయోగించుకుంటే భూమిలో పోషక పదార్థాలు పెరుగుతాయన్నారు. సేంద్రియ వ్యవసాయం పేరుతో కార్పొరేట్ సంస్థలు వర్మికంపోస్టు యూనిట్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు సుభాష్ ఫాలేకర్ తెలిపారు. వీటికి పెద్ద ఎత్తున సబ్సిడీలు ఇస్తున్నారు. అక్కడ తయారయ్యేవి వాన పాములు కాదని, ఎసినా ఫిటాడా అనే జీవి తయారవుతుందన్నారు. దీని వలన పంటలకు హాని జరుగుతుందన్నారు. భూమిలో ఉండే ఆర్శనిక్ కాడ్మియం, పాదరసం, సీసం వంటి పదార్థాలను ఇది అవశేషాలుగా వదులుతుందన్నారు. దీని వలన భూమికి హాని జరుగుతుందన్నారు. వాన పాములు భూమి లోపల ఉంటాయన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల్లో నాణ్యత లేక పోవడం వలన ప్రజల్లో ఆహార సమస్యలు తలెత్తుతున్నట్లు చెప్పారు.

అంతర పంటల సాగు ఎంతో మేలు : మారిషస్ ప్రతినిధి

అంతర పంటల సాగు ఎంతో మేలు చేస్తుందని మారిషస్ హైకమిషనర్ జగదీష్ ప్రకాశ్ అన్నారు. మారిషస్‌లో చెరుకులో అంతర పంటల సాగు వలన లాభసాటిగా ఉందన్నారు. సాలుకు సాలు మధ్య పది అడుగులు ఉండాలన్నారు. మధ్యలో కూరగాయలు, ఇతర పంటల సాగు చేసుకోవచ్చన్నారు. చెరకు కొట్టిన తరువాత చెత్తను భూమిలోనే కలిసే విధంగా చేయాలన్నారు. భూమిలో చెరుకు చెత్త కలవడం వలన పోషక పదార్థాలు పెరుగుతాయని తెలిపారు. మారిషస్‌లో చెరుకు రైతులే బెల్లం, డ్యూస్, ఇతర అనుబంధ ఉత్పత్తులను తయారు చేసి మార్కెటింగ్ చేస్తున్నారు. దీని వలన రైతుల ఆదాయం రెట్టింపు అయినట్లు చెప్పారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను రైతులు స్థాపించాలని మారిషస్ హై కమిషనర్ జగదీష్ ప్రకాశ్ సూచించారు.



సదస్సులో ఆసక్తిగా వింటున్న మహిళా రైతులు

రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం..

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి లేని సేద్యాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ రాష్ట్ర స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరి జవహర్‌లాల్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పెట్టుబడి లేని ప్రకృతి సేద్యం విభాగాను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు పెండేకంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు పెట్టుబడి లేని సేద్యంపై దృష్టి పెట్టాలన్నారు. రైతులు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఈ విధానం ఎంతో మేలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డీడీలు తిరుపయ్య, రామలింగయ్య, ప్రకృతి సేద్యం డీడీ సుబ్బారావు, జిల్లా అధికారి రామ్మోహన్, తదితరులు ప్రసంగించారు.

సమన్వయంగా పనిచేస్తున్న జిల్లా అధికారులు

పది రోజులపాటు జరిగే సదస్సుకు వ్యవసాయ శాఖతో పాటు పంచాయితీ, రెవెన్యూ అధికారులు సమన్వయంగా పని చేస్తున్నారు. కాజ పంచాయితీ అధికారులు, సిబ్బంది, బైబిల్‌మిషన్ గ్రౌండ్‌లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుస్తున్నారు. సుభాష్ పాలేకర్ ఆంగ్ల ప్రసంగాన్ని తెలుగులోకి అనువదిస్తూ రైతులకు అర్థమయ్యే విధంగా తరగతులు కొనసాగుతున్నాయి. వసతి, భోజనం ఇతర వసతులు బాగున్నట్లు రైతులు తెలిపారు.

నాణ్యమైన కురగాయాలను పండిస్తున్నా...



నాకున్న ఎకరా భూమిలో ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన కూరగాయలను పండిస్తున్నా. రసాయానాలు కలిసిన ఆహారం నుంచి మొదట నా కుటుంబాన్ని కాపాడుకోగలిగాను. ఎకరాను నాలుగు కమతాలుగా చేసి వివిధ కూరగాయలను పైసా ఖర్చు లేకుండా పండించి ఇంటి దగ్గరే అమ్ముతున్నా. నా కురగాయలకు గ్రామంలో మంచి డిమాండ్ ఉంది. మా కుటుంబం జీవన శైలి సైతం మారింది.

- చాముండేశ్వరి, రామచంద్రాపురం, చిత్తూరు.

పది బస్తాలు తేడా...



నా సోదరుడు ప్రకృతి సేద్యం ద్వారా మూడు సంవత్సరాలుగా సాగు చేస్తున్నాడు. ఇద్దరం వరీ సాగు చేస్తునాం. అయితే అతని ఎకరాకు 40 బస్తాలు పండుతుంటే నాకు 30 బస్తాలు అవుతున్నాయి. నేను పెట్టే ఖర్చులు కూడా అధికం. అందుకే తరగతులకు హాజరై ఈ పద్ధతి నేర్చుకుంటున్నాను.

- సుబ్బారావు, భటిపోలు, గుంటూరు జిల్లా

సాగు బాగైంది..



60 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నా.. ఏటేటా సాగు ఖర్చు పెరగటం మినహా దిగుబడిలో ఎటువంటి మార్పు లేదు. రెండు సంవత్సరాల క్రితం ఈ ప్రకృతి సేద్యం గురించి తెలిసి నాకున్న ఐదు ఎకరాల్లో అరటి మొక్కలు వేశాను. ఇప్పుడు తోట బాగుండటంతో పాటు భూమిలో సారం పెరిగింది. దీంతో దిగుబడి బాగా వచ్చి ఆర్థికంగా నిలతొక్కుకున్నా.

- చిన్నప్పయ్య గౌడ్, కుప్పం

ఎకరాకు 7 వేలు ఖర్చు తగ్గింది..



రెండు సంవత్సరాల నుండి ప్రకృతి సేద్యం చేస్తున్న. గతంలో కూలీల కొరతతో పాటు, ఖర్చులు ఎక్కువ అయ్యాయి. ఈ పరిస్థితిలో ప్రకృతి సేద్యం బాగా ఉపయోగపడింది. ఎకరాకు దాదాపు రూ.7వేలు తేడా వచ్చింది. ఈ పద్ధతిలో కూలీల అవసరం కూడా పెద్దగా లేదు.

-రాములమ్మ, విజయనగరం

జీవామృతం చేయటం నేర్చుకున్నాను..



జీవితంలో చివరి దశకు వచ్చాం. ఈ సమయంలో సొంత ఊరిలో ఉండి వ్యవసాయం చేసుకుందామని అనుకున్నాం. ఇటీవల అమెరికా వెళ్లినప్పుడు అక్కడ ఫాంస్ పరిశీలించాం. అలా మా పొలంను మార్చాలని అనుకుని ఈ శిక్షణకు వచ్చా. ఇక్కడకి వచ్చాకు జీవామృతం ఎలా తయారు చేయాలో నేర్చుకున్నా. శిక్షణ తరువాత పెట్టుబడిలేని సేద్యం చేస్తా.

- పెండ్యాల విజయలక్ష్మి, కృష్ణా జిల్లా

మార్కెటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేయాలి



20 సంవత్సరాలుగా ప్రకృతి సేద్యం చేస్తున్నా. మొదట్లో కాస్త ఇబ్బంది ఉన్నా ఇప్పుడు భూమి పూర్తిగా ప్రకృతి సేద్యంకు అలవాటై మంచి ఉత్పత్తి వస్తుంది. అయితే వాటిని మార్కెటింగ్ చేయటంలో కొంత ఇబ్బందులున్నాయి. రసాయనాలు కలిసిన ఉత్పత్తులకు, ప్రకృతి సేద్యంతో పండిచిన పంటలకు ఒకే ధర లభిస్తుంది. మా పంటలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలి. **- వెంకట సుబ్బరాజు, కడప**

అశ్వమేధ గాయత్రి మహాయజ్ఞానికి ఏర్పాట్లు

మంగళగిరి రూరల్, జనవరి 1 :

మంగళగిరి మండలం చినకాకాని ఎన్ఆర్ఐ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అశ్వమేధ గాయత్రి మహా యజ్ఞానికి నిర్వాహకులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 5న 11వేల కలశాల శోభా యాత్రతో ప్రారంభమయ్యే అశ్వమేధ గాయత్రి మహాయజ్ఞం 8న మహాపూర్ణాహుతితో పూర్తవుతుందని తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాలు, దేశాల నుంచి కూడా భారీ సంఖ్యలో తరలివచ్చే గాయత్రి పరివార్ భక్తుల కోసం సర్వం సిద్ధం చేస్తున్నారు. బీహార్, చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి ప్రాంతాల నుంచి కూడా ఇప్పటికే భక్తులు తరలివచ్చి వివిధ కార్యక్రమాల్లో పాలు పంచుకున్నట్లు మంగళగిరి పరివార్ ట్రస్టు అధ్యక్షులు భోజనపల్లి ప్రసాద్ తెలిపారు. యజ్ఞం జరుగు ప్రాంతం, భోజనశాల, పార్కింగ్ ప్రాంతాల కొరకు భారీ షెడ్లను ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

సుమారు 2లక్షల మంది భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశమున్నట్లు చెప్పారు. ఇప్పటికే వివిధ ప్రాంతాల నుంచి మహిళా భక్తులు, పురుషులు తరలి వస్తున్నట్లు చెప్పారు. అఖిల విశ్వగాయత్రి పరివార్ (హరిద్వార్) నుంచి విచ్చేసిన బ్రిజ్‌మోహన్‌గౌడ్, అశ్వనీ సుబ్బారావులు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. యజ్ఞశాలకు శుభం చేకూర్చే పసుపు తోరణాలను అలంకరిస్తున్నారు.

భారీ చలువ పందిళ్లను భక్తుల కోసం సిద్ధం చేస్తున్నారు. యజ్ఞశాలలో 501 హోమ గుండాలను సిద్ధం చేస్తున్నారు. యాజ్ఞశాల వద్ద భారీ వేదికను, ముఖద్వారాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇంకా వ్యవధి నాలుగు రోజులు మాత్రమే ఉండటంతో రేయింబవళ్ల శ్రమ చేస్తున్నారని 5వ తేదీ నాటికి సర్వం సిద్ధమై కార్యక్రమం ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు.



నగరంలోని టిక్కిల్ రోడ్డు సమీపంలో బార్కాస్ అరబిక్ రెస్టారెంట్ ఏర్పాటు చేసిన రాజకీయ నాయకుల యానిమేషన్ బ్యానర్‌ను ఆసక్తిగా తిలకిస్తున్న యువతులు

పుస్తక మహోత్సవంలో నేడు

● సీవీ సాహిత్యవేదికపై..
◆ మధ్యాహ్నం 3.00 గం. :
● సాహితీ సదస్సు
'తెలుగు భాష - వికాసం'పై ప్రసంగాలు
◆ సాయంత్రం 6 - 7 గం. మధ్య :
సీవీ సాహిత్య సమీక్ష
◆ రాత్రి 8 - 9 గంటల మధ్య :
ఉపాధి అవకాశాలపై సదస్సు, పుస్తకాల ఆవిష్కరణ
● అబ్దుల్ కలాం ప్రతిభ వేదికపై..
◆ సా. 6 గంటలకు : ఎల్‌కేజీ నుంచి ఆరో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కవితా పఠనం పోటీలు


రీ యూజబుల్ బుక్స్‌పై రాస్తూ..

రీ యూజబుల్ బుక్స్

రీ యూజబుల్ బుక్స్ ఒక్కసారి కాదు వెయ్యిసార్లు అదే పుస్తకాన్ని మీరు ఉపయోగించొచ్చు. ఆశ్చర్యంగా ఉంది కదూ. బుక్ ఫెస్టివల్‌లో ఈ పుస్తకాలు సందడి చేస్తున్నాయి. ఎస్.ఎన్. పబ్లికేషన్స్ వారు స్టాల్ నెంబర్ 176లో ఈ పుస్తకాలను అందుబాటులో ఉంచారు. పిల్లల కోసం వీటిని ప్రత్యేకంగా తీసుకువచ్చారు. వీటి మీద పెన్నుతో రాసినా, పెన్సిల్‌తో రాసినా, వెంటనే చెరిపేయవచ్చు.


రీ యూజబుల్ బుక్‌లో రాసిన చోట తుడుస్తున్న దృశ్యం

● గ్లోబులు కావాలా?

పాఠశాలలకు, విద్యార్థులకు ఉపయోగపడే స్కూల్ కిట్స్‌ను ఓమ్ ఆర్ట్ ప్రింట్స్ వారు స్టాల్ నెంబర్ 152, 153లలో అందుబాటులో ఉంచారు. విభిన్న సైజుల్లో అంతర్జాతీయ గ్లోబులు, మాగ్నిఫయర్లు, దిక్సూచి (కంపాస్), చాక్‌పీస్ పెట్టెలు, బ్లాక్‌బోర్డులు అందుబాటులో ఉంచారు.



ఓమ్ ఆర్ట్ ప్రింట్ వారు ఏర్పాటు చేసిన స్టాల్‌లో గ్లోబులు

పది రోజుల్లో సంస్కృతం మాట్లాడిస్తాం

» మూడోసారి పుస్తక మహోత్సవంలో స్టాల్ ఏర్పాటు చేసిన సంస్కృత భారతి
» సంస్కృత భాష వ్యాప్తే లక్ష్యంగా..


స్టాల్‌లో ఏర్పాటు చేసిన సంస్కృత పుస్తకాలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)
సంస్కృతం.. పురాతన భాష. కంప్యూటర్ యుగంలో ఈ ప్రాచీన పండిత భాషను పామర భాషగా మార్చేందుకు కృషి చేస్తున్న సంస్కృత భారతి పుస్తక మహోత్సవ ప్రాంగణంలో రెండు సంవత్సరాలుగా స్టాల్‌ను ఏర్పాటు చేస్తోంది. సంస్కృత భాషా పుస్తకాలను స్టాల్ నెంబర్ 163లో నిర్వాహకులు అందుబాటులో ఉంచారు. పుస్తకాలను విక్రయించటం ద్వారా ఆదాయం సాధించటంతో పాటు.. సంస్కృత భాష నేర్చుకోలనే జిజ్ఞాసను ప్రజల్లోకి తీసికెళ్లేందుకు ఈ వేదికను ఉపయోగించుకోవాలని సంస్థ భావిస్తోంది. ఈ స్టాల్‌లో కథలు, చరిత్ర, పిల్లల సాహిత్యం, ఆధ్యాత్మికం, సంస్కృత పాఠ్య పుస్తకాలను అందుబాటులో ఉంచారు. ఇక్కడ పుస్తకం కొనేందుకు వచ్చే వారితో పాటు, స్టాల్‌ను సందర్శించిన వారికి సంస్కృత భాషలోని మాధుర్యాన్ని పరిచయం చేయటం వీరి లక్ష్యం. పది రోజుల్లో సంస్కృత భాషను మాట్లాడతారని నిర్వాహకులు చెబుతున్నారు. జిజ్ఞాస ఉన్న వారి పేర్లను నమోదు చేసుకుని విజయవాడలో ఉన్న తమ కేంద్రంలో పది రోజులు ఉచితంగా శిక్షణనిస్తున్నారు. సంస్కృత భాషలో విస్తృత పట్టు సాధించటానికి ప్రత్యేక కోర్సులు ఉన్నాయి. పది రోజుల్లో సంస్కృతం నేర్చుకున్న వారు ఆ కోర్సులను అభ్యసిస్తున్నారు.

సంస్కృతం నేర్చుకోవటం తేలిక



ఎంబీ అప్పలరాజు, సంస్కృత భారతి ఏపీ కార్యాలయ ప్రముఖ్

సంస్కృతాన్ని మన వ్యవహారిక భాష కంటే తేలిగ్గా నేర్చుకోవచ్చు. కేవలం పది రోజులలోనే మేం ఈ భాషలో మాట్లాడించగలుగుతున్నాం. సంస్కృత పుస్తకాలను అమ్ముకుందామన్న ఆలోచనతో కాకుండా ఆ భాష వ్యాప్తి కోసం ఇక్కడ స్టాల్స్ ఏర్పాటు చేశాం.


పిల్లలు సులువుగా సంస్కృత వ్యావహారిక భాషను నేర్చుకునే మినీ బుక్స్

29వ విజయవాడ పుస్తక మహోత్సవం
నవ్యాంధ్ర పుస్తక సంబరాలు

పుస్తకోత్సాహం...!


» తొలి రోజే భారీగా సందర్శకులు
» పూర్తి స్థాయిలో సన్నద్ధం కాని స్టాల్స్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) :
పుస్తకోత్సాహంతో స్వరాజ్య మైదానం పులకించింది. స్టాల్స్‌లో పుస్తకాలు సర్దకముందే సందర్శకులు తరలి రావటం బుక్‌స్టాల్స్ నిర్వాహకుల్లో ఆనందాన్ని నింపింది. ప్రతి ఏడాదీ జనవరి ఒకటి నుంచి 11 వరకు జరిగే పుస్తక మహోత్సవం కోసం పుస్తక ప్రియులే కాక పిల్లలు కూడా ఎదురుచూస్తుంటారు. ఈ 11 రోజులూ పుస్తక మహోత్సవ ప్రాంగణంలోనే ఎక్కువ సమయాన్ని గడిపేవారు చాలా మందే ఉన్నారు. అయితే ప్రతి ఏడాదికీ భిన్నంగా సోమవారం తొలి రోజే సందర్శకులు అధిక సంఖ్యలో రావడం అందరినీ అబ్బురపరచింది. మధ్యాహ్నం రెండున్నర గంటలకే సందర్శకుల రాక ప్రారంభమైంది. మైదానంలో మూడొంతుల స్టాల్స్ ఏర్పాటయ్యాయి. దాదాపు సగానికి పైగా స్టాల్స్‌లో పుస్తకాలను మధ్యాహ్నం నుంచి సర్దటం ప్రారంభించారు. ఇంతకు ముందు ఇదే మైదానంలో రోజ్ షో జరిగింది. దాని గడువు పెంచటంతో ఆ స్టాల్స్‌ను ఖాళీ చేయడం ఆలస్యమయింది. దీంతో పుస్తక మహోత్సవ నిర్వాహకులకు కూడా సకాలంలో స్టాల్స్‌ను అప్పగించలేకపోయారు. ఫలితంగా తొలి రోజు పూర్తి స్థాయిలో పుస్తకాలను సిద్ధం చేయలేకపోయాయి. తొలి రోజే సందర్శకులు ప్రత్యేకించి విద్యార్థులు భారీగా రావటంతో స్టాల్స్ నిర్వాహకులు పూర్తిగా పుస్తకాలను సర్దలేకపోయామని బాధ పడ్డారు.


పుస్తక మహోత్సవంలో విదేశీ విద్యార్థులు




మధ్యాహ్నం నుంచే స్టాల్స్ వద్ద బారులు తీరిన విద్యార్థులు



విద్యుత్ వెలుగుల్లో పుస్తక మహోత్సవ హోర్డింగ్


పుస్తకాల మధ్య సందర్శకులు


రచయిత సంఘం బుక్‌స్టాల్లో పుస్తకాలను ఆవిష్కరిస్తున్న డి.విజయభాస్కర్


పుస్తక మహోత్సవంలో విద్యార్థినులు

» సమాజంలో పుస్తక ప్రియులు పెరగాలి
» ఫైనింగ్ ఇండియా, సఫరింగ్ ఇండియాగా సమాజం
» పరిణామాలు చాలా వేగంగా మారుతున్నాయి
» నాడు రాజకీయ నేతలకు విద్య లేకపోయినా వివేచన ఉండేది
» ఇప్పుడు నేతల్లో అది కొరవడింది
» 'నన్ను ప్రభావితం చేసిన పుస్తకం' సభలో వక్తలు

పఠనం కఠినమైపోయింది

విజయవాడ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) :
'నేటి సమాజంలో పుస్తక పఠనం కొరవడింది. పుస్తకాలను చదివే ఓపిక చాలా తక్కువ మందిలో ఉంటోంది. కాలానుగుణంగా పరిణామాలు చాలా వేగంగా మారుతున్నాయి. యుగం డిజిటల్ మయమైపోయింది. కంప్యూటర్‌లో ఒక క్లిక్ చేసి పైపై సమాచారం చూసుకుని క్లోజ్ చేసేస్తున్నారు. పుస్తకాలు చదవాలన్న దానిపైకి మనస్సు మళ్లడం లేదు. సమాజంలో పుస్తక ప్రియులు పెరగాలి. దాని ద్వారానే కొత్త ఆలోచనలు పురుడు పోసుకుంటాయి...' అని పలువురు వక్తలు వ్యాఖ్యానించారు. విజయవాడ స్వరాజ్యమైదానంలో జరుగుతున్న నవ్యాంధ్ర పుస్తక సంబరాల్లో సోమవారం రాత్రి సీవీ సాహిత్య వేదికపై యూఎన్ యోగి సంస్మరణ సభ నిర్వహించారు. అనంతరం 'నన్ను ప్రభావితం చేసిన పుస్తకం' అనే అంశంపై చర్చాగోష్ఠి నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన సీనియర్ సంపాదకులు కె.రామచంద్రమూర్తి మాట్లాడుతూ, రాజకీయాల్లో ఉన్న నేతలు చాలా మంది తమ ఆత్మకథలతో రచనలు చేశారన్నారు. పుస్తకం చదివిన వాడు మధ్యముడని, దాన్ని చదివి జీవితాన్ని మలుచుకున్న వాడు ఉత్తముడని ఆయన వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ పుస్తక పఠనం లేనివారు ఎంతోమంది ప్రస్తుతం రాజకీయాల్లో రాణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నేతల గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో తమకు తెలిసినా, తెలియనట్టు వ్యవరిస్తామన్నారు. పుస్తక పఠనం పెరిగితే సమాజం ప్రశ్నిస్తుందన్న భయం రాజకీయ నేతల్లో ఉంటుందన్నారు. తెలుగు భాష గొప్పదనం గురించి చాలామంది నేతలు మాట్లాడుతున్నా, అదేమిటో వారికి తెలియదన్నారు. ప్రస్తుతం గాంధీజీ పుస్తకాలు చదువుతున్నాని, త్వరలో ఆయన ఆలోచనలను ప్రచారం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడతానని తెలిపారు. శాసన మండలి ప్రతిపక్ష నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాటి స్వాతంత్ర్య సమర యోధులపై పుస్తకాల ప్రభావం ఎక్కువగా ఉండేదన్నారు. పుస్తకం విలువ అనన్య సామాన్యమైనదని, అది భవిష్యత్తు తరాలకు మార్గదర్శకమని చెప్పారు. సీపీఐ నేత కె.నారాయణ మాట్లాడుతూ చదువు... చదువు కోసం కాకుండా సమాజంలోని మార్పునకు ఉపయోగపడాలన్నారు. అక్షరం ఒక తుపాకీ అని, అజ్ఞానానికి శత్రువని వ్యాఖ్యానించారు. కారల్ మార్క్స్ రాసిన మ్యానిఫెస్టో చిన్న పుస్తకమే అయినా ప్రపంచ గతులను మార్చిందన్నారు. అనంతరం సీపీఎం నేత ఉమామహేశ్వరరావు, బీజేపీ నేత లక్ష్మీపతి మాట్లాడారు.


మాట్లాడుతున్న కె.రామచంద్రమూర్తి


యూఎన్ యోగికి నివాళులర్పిస్తున్న వక్తలు

పుస్తకం చదువు... సైకాలజిస్టులతో మాట్లాడు

» బుక్ ఫెస్టివల్‌లో తొలిసారిగా ఏపీ సైకాలజిస్టుల ఫెడరేషన్ స్టాల్
» సందర్శకులకు అందుబాటులో సైకాలజిస్టులు
» ఒత్తిళ్లు, వ్యక్తిగత సమస్యలకు పరిష్కారం


పుస్తకాలను చూపిస్తున్న సైకాలజిస్టులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)
ఒత్తిడి ఎదుర్కొంటున్నావా? టెన్షన్‌గా ఉందా? భయంగా ఉందా? కుంగిపోతున్నావా? ఆత్మన్యూనతా భావంతో ఉన్నావా? మరేం ఫర్లేదు... మనసు విప్పి నీ సమస్య ఏమిటో చెప్పు. వినేందుకు సైకాలజిస్టులున్నారు. అవును.. విజయవాడ బుక్ ఫెస్టివల్‌లో తొలిసారిగా ఏపీ సైకాలజిస్టుల ఫెడరేషన్ నేతృత్వంలో స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఒత్తిళ్లతో, సమస్యలతో సతమతమయ్యేవారికి ఆలంబనగా ఉండాలన్న ఉద్దేశంతో, ప్రజల్లో మానసిక సమస్యలపై అవగాహన తీసుకురావటానికి ఏపీ సైకాలజిస్టుల ఫెడరేషన్ సైకాలజీ పుస్తకాలతో స్టాల్ ఏర్పాటు చేసింది. ఈ స్టాల్‌లో సైకాలజీపై వివిధ ప్రచురణ సంస్థలు ముద్రించిన పుస్తకాలన్నింటినీ అందుబాటులో ఉంచింది. విద్యార్థులు, యువతీ యువకులు, ఉద్యోగులు, మహిళలు, అన్ని వయస్సుల వారు ఎదుర్కొనే సమస్యలకు సంబంధించిన పుస్తకాలూ ఇక్కడ లభ్యమవుతాయి. సైన్స్ సమాజం, కౌన్సెలింగ్ సీక్రెట్, గుడ్ పేరెంట్స్ - బెటర్ టీచర్స్, జీవన నైపుణ్యం సైకాలజీ పెట్టుబడిదారీ వ్యవస్థ వంటి పుస్తకాలతో పాటు మేరీ క్యూరీ, రియల్ లీడర్ వంటి పుస్తకాలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. పుస్తకాల విక్రయంతో పాటు ఇక్కడ ప్రతి రోజూ మధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి వరకు సైకాలజిస్టులు అందుబాటులో ఉంటారు. సందర్శకులు వీరిని ఉచితంగా సంప్రదించవచ్చు. తమ సమస్యలను చెప్పుకోవటం ద్వారా వారిచ్చే సలహాలతో ఇబ్బందుల నుంచి బయటపడవచ్చు. అవసరమైనవారికి కౌన్సెలింగ్ నిర్వహించటంతో పాటు పనిలో పనిగా ఓ మంచి పుస్తకాన్ని చదివే అలవాటును కూడా చేస్తారు.



సమస్యలను తీర్చటమే మా కర్తవ్యం



సుబ్బారావు, ఏపీ సైకాలజిస్టుల ఫెడరేషన్ అధ్యక్షుడు

మా ఉద్దేశ్యం ఒకటే. చాలా మంది అనేక సమస్యలను ఎదుర్కొంటుంటారు. అటువంటి వారిని కౌన్సెలింగ్ ద్వారా సమస్యల నుంచి బయట పడవేయవచ్చు. ఇందుకు పుస్తక మహోత్సవం ఒక మంచి వేదికగా మేం భావించాం. అన్ని రకాల కౌన్సెలింగ్ సాహిత్యం ఇక్కడ కొలువుతీరింది. పుస్తకాలు విక్రయించటమే మా లక్ష్యం కాదు. సందర్శకులు తమకేమైనా సమస్యలు ఉంటే చెప్పుకోవటానికి అవకాశం కల్పిస్తాం. ప్రజల్లో అవగాహన తీసుకు రావటానికి మేం చేసేది ఒక ప్రయత్నం మాత్రమే.



GOLD FINANCE



☞ Govt. Regd. 100% Genuine బంగారం బ్యాంకులలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్ సెల్ : 96520 89999

AJB-442090

☞ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 98852 29347

AJB-442097

☞ సంప్ర॥ సెల్ : 99515 29962 బంగారం బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్

AJB-442401

☞ బంగారం బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. సెల్ : 95813 29448

AJB-442409

☞ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 95739 44799

AJB-442470

☞ బంగారం బ్యాంకులలో & ఇతర ప్రైవేట్ సంస్థలలో వస్తువులను విడిపించి వారి కన్నా అధిక ఋణం ఇవ్వబడును & కొనబడును. సెల్ : 99487 05090, 91605 55654

AJB-442453

■ గోల్డ్ నెటిక్- బంగారం కొనబడును, బ్యాంకులలో తాకట్టు సంస్థలలో ఉన్న బంగారం విడిపించి కొత్త బంగారం ధరకే కొనబడును. మరియు గిఫ్ట్ కూపన్ ద్వారా బహుమతులు పొందండి. 96427 96420, 96427 96421

AJO-433414

PLOT FOR SALE

☞ విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 7, 900/-, మీ సొంతం సంప్ర : 92464 60822

AJB-740

☞ నూతన రాజధాని, కంచికచర్ల దగ్గరలో NH-9, బి.టి.రోడ్ ప్రక్కన, AP CRDA No. 74/2016 అప్రూవల్ ప్లాట్స్ చ.గ. రూ. 1,900/- 2,900/- 4,500/- 6,500/- సంప్ర : 93906 65999

AJB-739

FLAT FOR SALE

☞ విజయవాడ, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. దూరంలో 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్రదించండి. సెల్ : 99493 73454

AJB-742

COMMERCIAL LEASE

☞ విజయవాడ పెనమలూరు సెంటర్‌లో 3200 Sft గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ స్పేస్, బ్యాంకులకు, సూపర్‌మార్కెట్లకు, షోరూమ్స్‌కు అద్దెకు ఇవ్వబడును. సెల్ : 88974 32222

AJB-442163

BUSINESS OFFER

☞ ప్రముఖ సంస్థవారి పూర్తి సపోర్ట్‌తో పట్టణ, మండలాల వారిగా ఆథరైజ్డ్ GST సువిధ కేంద్రాల కొరకు సంప్ర. సెల్: 83329 93199, 90637 61214

AJB-398783

✶ మా గ్లోబల్ సంస్థ నందు పనిచేస్తూ మీ ఇంటి వద్దనే ఉంటూ రోజుకి 50 smsలు పంపుతూ వారం వారం రూ.3500/- సంపాదించుకునే సువర్ణావకాశం. అందరూ అర్హులే. సంప్ర:9705847111, 9705843111

AJM - 393898

WANTED

☞ CALL CENTRE లో పనిచేయుటకు స్త్రీ / పు 90 మంది కావలెను. అర్హత 10th-PG. జీతం:9000/-(PM). సంప్రదించండి. Dail Institutions. సెల్: 94939 78211

AJB-0053

☞ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన రిసెప్షనిస్ట్(F), అటెండర్(M) డ్రైవర్ కావలెను. ఫోన్ : 0866-2554002

AJB-442176

☞ బంగారు అవకాశం. బ్యాంకు అనుబంధ సంస్థలో పనిచేయుటకు VRS, రిటైర్డ్ బ్యాంకర్స్, గవర్నమెంట్ ఎంప్లాయిస్, టీచర్స్ కావలెను. వ : 35-65, జీతం+ఇన్సెంటివ్స్ సెల్ : 77803 13487

AJB-830

☞ ప్రముఖ కంపెనీల ఫ్యాన్లు, వాటర్ గీజర్లు, మిక్సీలు, ఎయిర్‌కూలర్లు, ఎలక్ట్రికల్ అప్లైయన్‌సెస్ రిపేరు చేయుటకు ఎలక్ట్రిషియన్స్ కావలెను. సంప్ర : 94400 14414

AJB-2494

➻ గుంటూరు సిటీలోని ఆదిత్య మ్యారేజ్ లింక్స్ నందు ఏజెంట్స్‌గా పనిచేయుటకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి అభ్యర్ధులు కావలెను. (జీతం+కమీషన్). సంప్ర॥ 9703600004

AJG-443074

REPAIRS

☞ ACలు, వాషింగ్ మెషీన్స్, రిఫ్రిజిరేటర్స్, TVలు రిపేరు చేయబడును & పంబ్లింగ్ వర్క్స్ కొరకు సంప్ర. MR ఎలక్ట్రానిక్స్, పటమట, విజయవాడ. సెల్ : 83414 00281, 84999 50163

AJB-806

TO-LET COMMERCIAL

☞ VJA, గవర్నరుపేట, కాంగ్రెసు ఆఫీసు రోడ్డులో మారుతీ స్పేర్ షాపుపైన 1350 చ.అ. (సెంకడ్‌ఫ్లోర్) లిఫ్ట్, సెల్లారు పార్కింగ్‌తో ఆఫీసుకుఉ అద్దెకు కలదు. సెల్: 98481 59454

AJB-442457

జ్యోతిష్యం

☞ సమ్మక్క - సారక్క పూజారి, కోయదొర లక్ష్మణరాజు, ఫేస్ రీడింగ్ (ముఖము చూసి జ్యోతిష్యం) చెప్పబడును. సంప్రదించండి. సెల్: 91219 52812

AJB-442376

సినిమాచాన్స్

☞ శ్రీలక్ష్మీ భవాని ఫిలింస్ వారి ప్రొడక్షన్ నెం.2 మూవీ కొరకు నూతన నటీనటులు కావలెను. Age : 10 to 30 (M/F) ఫ్రీ ఆడిషన్స్ : పెద్దిబొట్ల వారి వీధి, ఏలూరు రోడ్, అరండల్‌పేట, VJA. 91821 66007

AJB-398795

EDUCATION



➻ డాక్టర్ కోర్సు: ఇంటర్ Bipc పాసైన వారికి ఫిజియోథెరఫి, డాక్టర్ కోర్సు (BPT,MPT) గుంటూరు కుగ్లర్ కాలేజి నందు సీట్లు కలవు. ఫోన్: 9959129755, 8712100333

AJG-442596

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్



● ఇష్టదైవాలను దర్శించుకున్న భక్తులు





నూతన సంవత్సరం సందర్భంగా నగరంలోని దుర్గగుడి, లబ్బీపేట వేంకటేశ్వర స్వామి ఆలయం, స్టెల్లా కళాశాల సమీపంలోని షిర్డీ సాయిబాబా గుడి, తదితర ఆలయాల్లో సోమవారం ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో బారులు తీరి దైవదర్శనం చేసుకున్నారు

- విజయవాడ, ఆంధ్రజ్యోతి



మినిస్ట్రీరియల్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల మధ్య కేక్ కట్ చేస్తున్న నగర కమిషనర్ నివాస్, పుష్పగుచ్ఛం అందజేస్తున్న డిప్యూటీ మేయర్ వెంకట రమణరావు, మినిస్ట్రీరియల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభావతి

నగర కమిషనర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

కార్పొరేషన్, జనవరి 1 : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నగర కమిషనర్ జె.నివాస్‌ను పలువురు నేతలు, అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నగర పాలక సంస్థ మినిస్ట్రీరియల్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఆయనతో కేక్ కట్ చేయించారు. డిప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణా రావు, మినిస్ట్రీరియల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభావతి, టీడీపీ, వైసీపీ ఫ్లోర్‌లీడర్లు గుండారపు హరిబాబు, బండి నాగేంద్ర పుణ్యశీల, పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థలోని ప్రజారోగ్య, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, ఎడ్యుకేషన్, అడ్మినిస్ట్రేషన్, రెవెన్యూ శాఖల అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిషనర్ నగర ప్రజలకు, నాయకులకు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో నగరపాలక సంస్థకు మంచి గుర్తింపు తెచ్చేలా పనిచేయాలన్నారు. నగరాన్ని మరింతగా అభివృద్ధి పరుస్తూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయలు అందించడంలో ప్రజలు అధికారులకు సహకరించి భాగస్వాములు కావాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ధూళిపాల రామకృష్ణ, పెమ్మరాజు, త్యాగరాజ సాంస్కృతిక సంఘం కార్యదర్శి నేతి విశ్వేశ్వరరావు తదితరులు, గానం చేస్తున్న శ్యామ్‌సుందర్ బృందం

ఘనంగా త్యాగరాజ ఆరాధనోత్సవాలు ప్రారంభం

విజయవాడ కల్చరల్, జనవరి 1 : సద్గురు శ్రీత్యాగరాజస్వామి ఆరాధనా సంగీతోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ సంగీత కళాశాలలో సంగీత సన్మండలి, రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల ఏడో తేదీ వరకు ఉత్సవాలను గుంటూరుకు చెందిన త్యాగరాజ సాంస్కృతిక సంఘం కార్యదర్శి నేతి విశ్వేశ్వరరావు ప్రారంభించారు. సన్మండలి అధ్యక్షులు పెమ్మరాజు సూర్యారావు, కామరాజు అన్నపూర్ణ పాల్గొన్నారు. ధూళిపాల రామకృష్ణ త్యాగరాజస్వామి, సంగీత విశిష్టతపై ప్రసంగించారు. కార్యక్రమంలో మోదుమూడి సుధాకర్, పోపూరి గౌరీనాథ్ పాల్గొన్నారు. తొలిరోజు నాలుగు బృందాల కచేరిలో చక్కని సంగీతాన్ని వినిపించారు. గుడివాడకు చెందిన పోపూరి శ్యామసుందర్ గాత్రంతో అలరించగా వడ్లమాని సుజనా సుబ్రహ్మణ్యశర్మ (చెన్నై) వీణవాద్య వాదనతో వీనుల విందు చేశారు. గిరిరాజ సుత - బంగాళరాగంలో శ్యామసుందర్ ఆలపించగా మల్లాది కార్తీక త్రివేణి - భావప్రియరాగంలో శ్రీకాంత నీయెడ కృతిని మాధుర్యంగా పాడారు. వి.సుజనా వీణా వాదనతో వరశిఖవాహన అంశాన్ని సుప్రదీప రాగంలో వినిపించారు. చివరగా గిటార్ వాద్యంతో మీరావళి, వై.శివప్రసాద్ వాద్యద్వయంగా - సామాజవరగమనా - హిందోళంలో, నీవల్ల గుణదోషమేమి అంశాలను వినిపించి శ్రోతలను పరవశింపజేశారు.

తేట తెలుగు

కనికరం = దయ
జిత్తు = మాయ
అర్కుడు = సూర్యుడు
మదం = గర్వం

పదవృత్తం

పదాల ఆధారంగా వృత్తాన్ని తెలుగులో పూరించండి

1.మురళి 4. క్షామం
2. నివాసం 5. తటాకం
3. అప్పు 6. భారం

(వృత్తం మధ్యలో: వు)

పద్యం

తప్పులెన్నువారు తండోప తండంబు
లుర్విజనులకెల్ల నుండు తప్పు
తప్పులెన్నువారు తమతప్పు లెరుగరు
విశ్వదాభిరామ వినుర వేమ

భావం: ఎదుటివారిలో తప్పులు వెతికేవారు కోకొల్లలు. కానీ వారు తమ తప్పును మాత్రం గ్రహించలేరు.

చుక్కలు కలపండి





అది అంతు చిక్కని రహస్యం. ఆ బావిలో నుంచి నీరు ఊటలా వస్తూనే ఉంటుంది. ఆ నీటిని కొలిస్తే సెకనుకు 640 లీటర్ల నీరు ఉబికి వస్తున్నట్లుగా తేలింది. జాకబ్స్ వెల్‌గా పిలిచే ఈ బావి టెక్సాస్‌లో ఉంది.

ఆ బావి... ఓ రహస్యం

ఆ బావి ఉండేది నాలుగు మీటర్ల వ్యాసార్థమే. అయితే ఏం? అందులో నుంచి నిమిషానికి కొన్ని వేల గ్యాలన్ల నీరు బయటకు వస్తూనే ఉంటుంది. ఇందులో నీరు స్వచ్ఛంగా, చల్లగా ఉంటుంది. థ్రిల్‌ను కోరుకునే వారు ఇక్కడికి వచ్చి డైవింగ్ చేస్తుంటారు. సూర్యకిరణాలు పడుతున్నప్పుడు బావిలో నీరు స్వచ్ఛంగా మెరిసిపోతూ ఉంటుంది. ఈ బావిని 1850లో గుర్తించారు. ఇప్పుడిది ప్రముఖ పర్యాటక ప్రదేశంగా పేరొందింది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఇక్కడ ఈత కొట్టడానికి వస్తుంటారు.



గుహల్లో మర్మం

బావి లోతెంత? నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఈ రహస్యాలను ఛేదించాలని కొంత మంది గజ ఈతగాళ్లు(డైవర్లు) ప్రయత్నించారు. కానీ ఆ ప్రయత్నంలో వాళ్లు ప్రాణాలు కోల్పోయారు. రహస్యం మాత్రం వీడలేదు. ఇప్పటి వరకు ఆ రహస్యం ఛేదించే క్రమంలో ఎనిమిది మంది డైవర్లు చనిపోయారు. కొంత మంది డైవర్లు ఈ బావి అడుగు భాగంలో నాలుగు గుహలున్నట్లు గుర్తించారు. మూడు గుహల్లోకి డైవర్లు వెళ్లి రాగలిగారు. నాలుగో గుహ మాత్రం చాలా ఇరుకుగా ఉన్నట్లు గుర్తించారు. సున్నపురాళ్లతో ఈ గుహ చాలా అందంగా ఉంటుందట. అందుకే ఈ ఛాంబర్‌ను 'వర్జిన్ కేవ్'గా పిలుస్తున్నారు. ఈ బావిలో దూకితే ఏదో స్ప్రింగ్ నెట్టినట్టుగా పైకి నెట్టబడుతారట. బావిలో దూకినా రెండు అడుగులకు మించి లోపలకు వెళ్లలేరట. నీటి ఒత్తిడి అలా ఉంటుందట.



నీళ్లు ఆగిపోయాయి!

జాకబ్స్ వెల్‌లో నుంచి నీటి ప్రవాహం ఒకసారి ఆగిపోయిందట. మొదటిసారి 2000 సంవత్సరంలో నీళ్లు రావడం నిలిచిపోయిందట. దీన్ని వేకప్ కాల్‌గా పర్యావరణ వేత్తలు అభివర్ణించారు. పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించకపోతే నీటి కొరత ఏర్పడుతుందనే దానికి ఇది సూచనగా భావించారు. మళ్లీ 2008లో ఒకసారి వాటర్ ఫ్లో ఆగిపోయింది. జాకబ్స్ వెల్ వంటి సున్నితమైన పర్యావరణ హితమైన ప్రదేశాలను భావితరాల కోసం సంరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కోరుకుంటున్నారు.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. sent ▶ ....
2. stew ▶ ....
3. seat ▶ ....
4. ster ▶ ....
5. tvse ▶ ....

సామెతలు

అత్తమీద కోపం దుత్త మీద చూపినట్లు!

విత్తు ఒకటేస్తే చెట్టు ఒకటి మొలుస్తుందా!

దారి కనుక్కోండి



చెప్పగలరా?

నేను ఆరక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో మొదటి మూడు అక్షరాలు కలిపితే కళ అని అర్థం, అలా 2,1,3- ఎలుక, 5,3,1,2- నక్షత్రం, 5,4,6- కూర్చోండి అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మీరెలా ఆలోచిస్తే అలాగే తయారవుతారు. బలహీనులని భావిస్తే బలహీనులే అవుతారు. శక్తిని స్మరిస్తే శక్తిమంతులే అవుతారు.

- స్వామి వివేకానంద



పొడుపు కథలు


తోకలేని పిట్ట తొంభై ఆమడలు తిరిగింది.

ఇల్లంతా తిరిగి మూలన కూర్చుంటుంది. ఏమిటది?

నోరు తిరుగుతోందా?

Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.

కింది బొమ్మలోని ఐదు తేడాలను గుర్తించండి



జవాబులు

జంతర్‌మంతర్ : 1. nest 2. west 3. east 4. rest 5. vest
పదవృత్తం : 1.వేణువు 2. నెలవు 3. అరువు 4. కరవు 5. చెరువు 6. బరువు
చెప్పగలరా? : ARTIST
పొడుపు కథలు : ఉత్తరం, చీపురు

సంక్షిప్త వార్తలు



కేక్‌కట్ చేస్తున్న వీసీ సి.వి.రావు, రిజిస్ట్రార్ అప్పలనాయుడు, ఇతర అధికారులు

నూతనోత్తేజంతో సంయుక్తంగా పని చేద్దాం

హెల్త్ వర్శిటీ వీసీ సి.వి.రావు

విజయవాడ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : నూతనోత్తేజంతో పనిచేసి యూనివర్సిటీ అభివృద్ధికి సంయుక్తంగా కృషి చేద్దామని హెల్త్ వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ సి.వి.రావు పిలుపు నిచ్చారు. యూనివర్సిటీ ఆవరణలో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేక్‌కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ, వర్సిటీ అభివృద్ధికి ఇంకా ఎన్నో అడుగులు పడాల్సి ఉందన్నారు. అధికారులు, సిబ్బంది సంయుక్తంగా పనిచేస్తే సాధ్యం కానిది ఏదీ ఉండదన్నారు. రిజిస్ట్రార్ అప్పలనాయుడు, ఉన్నతాధికారులు అనురాధ, బాబూలాల్, ఎంసీఐ రాష్ట్ర చైర్మన్ రాజారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐదో విడత జన్మభూమి నేటి నుంచి

మూడు సర్కిళ్ల షెడ్యూల్ విడుదల

విజయవాడ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : కార్పొరేషన్ పరిధిలోని మూడు సర్కిళ్లలో జనవరి రెండో తేదీ నుంచి ఐదో విడత జన్మభూమి, మా ఊరు కార్యక్రమాన్ని జిల్లా, నగర యంత్రాంగం ప్రారంభిస్తోంది. మూడు సర్కిళ్లకు ముగ్గురు కార్పొరేషన్ అధికారులను టీమ్ లీడర్లుగా నగర కమిషనర్ జె.నివాస్ కేటాయించారు. కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్‌ను నగరంలోని 59 డివిజన్లలో నిర్వహించే తేదీలను, టీమ్ లీడర్ల నియమించారు. సర్కిల్ - 1 (పశ్చిమ నియోజకవర్గం) టీమ్ లీడర్‌గా ఎం.రవికుమార్, ఫోన్ నెంబరు 9866514171, సర్కిల్-2 (మధ్య) పి.గంగరాజు, 9866514194, సర్కిల్ - 3 (తూర్పు)లో ఉదయం తొమ్మిది నుంచి 11 గంటల వరకు సుహాసిని, 9866514177, 11 నుంచి ఒంటి గంట వరకుకె. కోటేశ్వరరావు, 9866514178లను నియమించారు.

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (ప్రతిరోజు)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారంమాత్రమే)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం మాత్రమే)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	8.25 (ప్రతిరోజూ)
	15.35 (బుధవారం మినహా)
	17.35 (శనివారం మినహా)
చెన్నై	15.25 (ప్రతిరోజు)
బెంగళూర్	7.45 (ప్రతిరోజూ)
	20.10 (ప్రతిరోజూ)

కొంగొత్త ఉత్సాహంతో పనిచేయండి



తనను కలిసిన నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

సీఎం చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న యువనేత దేవినేని అవినాష్, స్వీట్ బాక్సు అందిస్తున్న డీ చానల్ అధినేత, టీడీపీ నాయకుడు కడియాల బుచ్చిబాబు



ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దుర్గగుడి పాలక మండలి సభ్యుడు వెలగపూడి శంకరబాబు

రూ.8 కోట్లతో ఎన్టీఆర్ కళాభవన్

ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్‌లో నిర్మాణానికి ప్రభుత్వ ఆమోదానికి ప్రతిపాదనలు

విజయవాడ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి పనుల్లో భాగంగా తాజాగా ఎన్టీఆర్ కళాసదన్ పేరిట ఆడిటోరియం నిర్మించేందుకు ప్రతిపాదించారు. ప్రిన్సిపాల్ వెలగా జోషి సోమవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ, అందుకు సంబంధించి డిజైన్లను సిద్ధం చేశామని, కళాశాలలోని పాత భవనాన్ని పడగొట్టి అక్కడే కళాభవన్‌ను నిర్మించేందుకు ప్రతిపాదించి, ప్రభుత్వానికి నివేదించామని, అనుమతి రాగానే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

సకలహంగులతో...

కళాభవన్‌లో సకల హంగులు ఉండేలా డిజైన్ చేశారు. 10,722 చదరపు అడుగుతో బేస్‌మెంట్ ఫ్లోర్, 5,215 చదరపు అడుగులతో అప్పర్ ఆడిటోరియం, 11,185 చదరపు అడుగులతో గ్రౌండ్ ఫ్లోర్ ఉండనున్నాయి, ఒక ఫ్లోర్‌లో లైబ్రరీ, ఈ-తరగతి గదులు, కారుపార్కింగ్‌కు ప్రత్యేకంగా కేటాయించారు.



11,953 చదరపు అడుగుల్లో నిర్మించే మొదటి అంతస్తు నమూనా చిత్రం

నగరానికి హరిత హారం

నెరవేరనున్న లక్ష మొక్కల సంకల్పం

విజయవాడ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : నవాంధ్ర రాజధానిలో ఉష్ణతాపం తగ్గించి, కాలుష్య రహిత విజయవాడగా మార్చడానికి అటవీ శాఖ సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో నగరాన్ని అందంగా, పచ్చదనంతో తీర్చిదిద్దడానికి సమాయత్తమవుతున్నారు. భారీఎత్తున నర్సరీలు ఏర్పాటు చేసి లక్ష మొక్కల పెంపకానికి సిద్ధమవుతున్నారు. వచ్చే నెల రోజుల్లో సోషల్‌ఫారెస్టు, టెరిటోరియల్‌ఫారెస్టు, సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఉద్యమంగా చేపట్టనున్నారు. గతంలో కాక నాటిన ప్రతి మొక్కను బతికించుకోవడానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇందుకోసం స్వచ్ఛంద సంస్థలు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు, యాజమాన్యాలను, ప్రజలను భాగస్వామ్యం చేయాలన్న తలంపుతో ముందుకు కదులుతున్నారు. ఫిబ్రవరిలోగా లక్ష మొక్క లు నాటి సంరక్షించే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఇందులో అన్నిశాఖల అధికారుల భాగస్వామ్యం పెంచాలనే తలంపుతో అటవీశాఖ ఉన్నతాధికారులు ఉన్నట్లు సమాచారం.

కేశినేనిభవన్‌లో నూతన సంవత్సర వేడుకలు



గవర్నరుపేటలోని కేశినేని భవన్‌లో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని), పార్టీ నాయకులు, కార్యకర్తలు దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. టీడీపీ అర్బన్ ప్రధాన కార్యదర్శి కె.పట్టాభిరామ్, తెలుగు యువత అర్బన్ అధ్యక్షుడు కాట్రగడ్డ శ్రీను, తెలుగు యువత అర్బన్ ఉపాధ్యక్షుడు రాళ్లపూడి మాధవ, కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), పాల్గొన్నారు.

- విద్యాధరపురం

గరుడ, ఇంద్ర బస్సు రిజర్వేషన్



విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లు ఆర్టీసీ సర్వీసులు

సర్వీసు	సమయం	బస్సు	02	03	04	05
35105	ఉ.04.30	(మియాపూర్,గ)	07	45	47	46
3565	ఉ.05.30	(మియాపూర్,గ)	12	46	46	47
3567	ఉ.06.30	(బీహెచ్ఈఎల్)	14	45	47	44
3581	ఉ.07.30	(మియాపూర్)	30	41	46	45
3858	ఉ.11.30	(ఆర్‌జీఐఎ-గరుడ)	16	36	34	38
3599	రా.10.45	(మైలాపూర్ ఎక్స్‌రోడ్డు)	46	46	46	46
3571	మ.13.30	(బీహెచ్ఈఎల్)	34	44	43	46
35117	మ.14.15	(ఆర్‌జీఐఏ,గ)	34	39	38	37
3583	మ.14.30	(మియాపూర్,గ+)	32	47	44	46
3886	మ.15.00	(ఆర్‌జీఐఎపి,గ)	18	27	33	28
3573	మ.15.30	(మియాపూర్,గ+)	43	47	47	47
3585	సా.4.30	(మియాపూర్,గ)	42	47	47	46
35133	సా.5.00	(మియాపూర్,గ)	41	46	44	45
35135	సా.05.30	(మియాపూర్,గ)	45	46	47	47
35085	సా.06.30	(మియాపూర్,గ)	47	46	47	47
35189	రా.9.00	(ఆర్‌జీఐ,గ)	00	17	18	12
35155	రా.10.00	(మియాపూర్,గ)	20	22	22	22
35179	రా.10.00	(ఆర్‌జీఐ, ఏపీ,వె)	00	04	15	08
3938	రా.10.00	(మధురవాడ,గ)	32	36	36	37
9377	రా.11.15	(మియాపూర్,గ)	35	39	38	38
9370	రా.1130	(విఐజే-విశాఖ)	46	46	46	46
3575	రా.10.15	(మియాపూర్,ఏసీ)	37	43	47	47
3559	రా.12.00	(ఏఎస్‌రావునగర్)	00	00	00	00
3633	రా.10.30	(మియాపూర్,గ+)	39	47	47	47
3579	రా.10.45	(ఏఎస్‌రావు, గ)	32	34	36	35
3838	రా.11.00	(మియాపూర్,గ+)	45	46	46	46
3569	రా.11.15	(మియాపూర్,గ)	18	33	37	33
3545	రా.11.30	(బీహెచ్ఈఎల్)	41	41	47	46
3872	సా.5.00	(బెంగళూర్, గ)	00	20	33	37
3874	సా.6.00	(బెంగళూర్, గ)	00	27	37	35
35115	రా.8.30	(వీజేఏ-సీఎన్ఐ,గ)	00	27	36	34
3918	రా.9.30	(వీజేఏ-సీఎన్ఐ, గ)	02	31	38	38
3876	రా.8.00	(కుప్పం, గ)	00	29	37	37
47140	రా.10.00	(తిరుపతి,ఏసీ)	45	44	46	45
47138	రా.10.30	(తిరుపతి,ఏసీ)	37	44	42	44
35103	రా.10.30	(విశాఖ, ఇంద్ర)	35	38	38	38
3870	రా.7.00	(విజయ-బెంగళూరు)	00	14	18	26
6727	రా.6.15	(విజయ-ఏటీపీ)	32	35	37	34

వివరాలకు ఫోన్ : 0866- 2523928లో సంప్రదించవచ్చు

రైతుబజార్ ధరలు



(నిన్నటివి)

టమాటో 10-00, వంకాయ (గులాబీ) 18-00, వంకాయ(గుండ్రం) 14-00, బెండకాయలు 22-00, పచ్చిమిర్చి సన్నం 19-00, బజ్జిమిర్చి 32-00, కాకరకాయలు 20-00, బీరనాటు 26-00, క్యాబేజీ 13-00, క్యారెట్ 40-00, దొండ 14-00, బంగాళాదుంపలు 12-00, ఉల్లిపాయలు 38-00, గోరుచిక్కుళ్ళు 20-00, దోస 18-00, సొరపెద్ద/చిన్న 8-00/7-00, పొట్ల పెద్ద/చిన్న 10-00/8-00, అరటి పెద్ద/చిన్న 5-00/4-00, చిక్కుళ్లు(నాటు) 26-00, క్యాలీఫ్లవర్ పెద్దది/చిన్నది 12-00/10-00, చామదుంప 33-00, మునగ పెద్దది/చిన్నది 8-00/7-00, ఆకుకూరలు కట్ట 3 కట్టలు 5-00, కంద కేజీ 24-00, బీట్‌రూట్ 23-00, కాప్సికం 42-00, కీరదోస 13-00, ఫ్రెంచ్ బీన్స్ 28-00, ఆకాకర 44-00, పెండలం 20-00, నిమ్మ కాయలు డజను 12-00/10-00, బొప్పాయి 22-00, కొత్తిమీర కట్ట 5-00/3-00, పొదీన 3-00/5-00, ముల్లంగి దుంప (ఒకటికి) 5-00, పిచ్చుక పొట్ల 14-00, పచ్చిమామిడి పెద్ద/చిన్న 20-00/18-00, చిలకడ దుంప కేజీ 22-00, విడి గోంగూర కేజీ 50-00, బఠాణీలు కేజీ 48-00, అల చంద కేజీ 22-00, స్వీట్ కార్న్ కాయ ఒకటికి 10-00/8-00


కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జేసీ విజయ


జేసీ - 2 బాబూరావు


జడ్పీ సీఈఓ శ్రీదేవి


డీఆర్డీఏ పీడీ చంద్రశేఖరరాజు


డీఎం అండ్ హెచ్ఓ పద్మజారాణి


అటవీ శాఖాధికారి బెనర్జీ


సర్వశిక్షా అభియాన్ పీడీ ప్రసాద్

జిల్లాను అగ్రపథాన నిలుపుదాం

- నూతనోత్సాహంతో పని చేయండి : కలెక్టర్ లక్ష్మీకాంతం
- క్యాంపు కార్యాలయంలో ఘనంగా న్యూఇయర్ సంబరాలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలబెట్టిన ఘనత టీమ్ కృష్ణాకు దక్కుతుందని, నూతన సంవత్సరంలో నవోత్సాహంతో పనిచేసి జిల్లాను తిరుగులేని స్థానంలో నిలబెట్టాలని కలెక్టర్ లక్ష్మీకాంతం పిలుపు నిచ్చారు. సోమవారం నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా కేకును కట్ చేశారు. జిల్లా అధికారులు ఈ వేడుకల్లో పాల్గొని కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతేడాది ఎన్నో మైలురాళ్లను చూశామని నూతన సంవత్సరంలో ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా మరింతగా కష్టపడి పని చేయాలన్నారు. పరస్పర సహాయ, సహకారాలతో కలిసి ముందుకు వెళదామని చెప్పారు. జిల్లా జేసీ విజయకృష్ణన్ కలెక్టర్‌కు పూల కుండీని బహూకరించి నూతన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా జేసీ - 2 పిడుగు బాబూరావు బొకే ఇచ్చి స్వాగతం పలికారు. విజయవాడ ఆర్‌డీఓ హరీష్, తహసీల్దార్ ఆర్ శివరావులు బొకే ఇచ్చి స్వాగతం పలికారు. జిల్లా అటవీ అధికారి బెనర్జీ కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలపటంతో పాటు రూ. ఐదు వేల చెక్‌ను సీఎం రిలీఫ్ ఫండ్‌గా అందించారు. జిల్లా ప్రజాసంబంధాల అధికారితో పాటు సహాయ అధికారులు మోహనరావు, అలీలతో పాటు జిల్లా సోషల్ వెల్ఫేర్ జేసీ పీఎస్‌కే ప్రసాద్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ పీడీ వెంకటేష్, జిల్లా ఉద్యాన శాఖాధికారిణి సుజాత, జడ్పీ సీఈఓ శ్రీదేవి, డీఎంఅండ్‌హెచ్‌వో పద్మజారాణి, సర్వశిక్షా అభియాన్ పీడీ ప్రసాద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యనారాయణ , ఐసీడీఎస్ పీడీ కృష్ణకుమారి తదితరులు కలెక్టర్‌కు పూలబొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాపంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు కొత్త శ్రీనివాసరావు నేతృత్వంలో కలెక్టర్‌కు సన్మానం చేశారు. ఏపీటీడీసీ ఈడీ మల్లిఖార్జునావు కలెక్టర్ చిత్రపటాన్ని లక్ష్మీకాంతానికి బహూకరించారు.

కలెక్టర్‌కు ఘన సన్మానం

పటమట, జనవరి 1 : ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధికి కార్యక్రమాల అమలులో జిల్లాని మొదటి స్థానంలో నిలిపి, ముఖ్యమంత్రి ప్రశంసలు పొందిన కలెక్టర్ లక్ష్మీకాంతంను ఆయన క్యాంప్ కార్యాలయంలో సోమవారం జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం ఘనంగా సన్మానించింది.


కలెక్టర్‌ను సన్మానిస్తున్న కార్యదర్శుల సంఘం


అనురాధకు శుభాకాంక్షలు తెలుపుతున్న మహిళా ఉద్యోగులు

జడ్పీ చైర్‌పర్సన్‌కు అభినందనల వెల్లువ

పటమట, జనవరి 1 : నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఉదయం జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధను పలువురు అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె క్యాంపు కార్యాలయంలో పలువురు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, జిల్లా ప్రజాపరిషత్ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి, అకౌంట్స్ అధికారి, ఉద్యోగులు, పలువురు ఎంపీడీవోలు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉపాధ్యాయ సంఘాలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, టీడీపీ నాయకులు తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామాల్లో క్రీడా పోటీలు

విజయవాడ స్పోర్ట్స్, జనవరి 1 : ఈ నెల రెండు నుంచి 11వ తేదీ వరకు జరిగే జన్మభూమి కార్యక్రమంలో ప్రతి గ్రామపంచాయతీలోనూ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు డీఎస్‌డీవో బి.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఇందుకు అనుగుణంగా ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చని ఆయన తెలిపారు.

పరిష్కారాలు, పంపిణీలు

- నేటి నుంచి ఐదో విడత జన్మభూమి
- ఊరూరా గ్రామసభలు
- 20 వేల రేషన్ కార్డులు , 32వేల పింఛన్లు మంజూరు

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

పరిష్కారాలు, పంపిణీలు వేదికగా ఐదో విడత జన్మభూమి నిర్వహణకు రంగం సిద్ధమైంది. మంగళవారం నుంచి ఈనెల 11 వరకు జిల్లా వ్యాప్తంగా జన్మభూమి కార్యక్రమాలు జరగనున్నాయి. ఊరూరా గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించడంతో పాటు పరిష్కార మార్గాలు చూపనున్నారు. ఈ జన్మభూమిలో కొత్తగా రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు కానున్నాయి. 2014లో టీడీపీ తిరిగి అధికారంలోకి వచ్చాక జన్మభూమి కార్యక్రమాలు పునః ప్రారంభమయ్యాయి. దానిలో భాగంగా ఇప్పటి వరకు జిల్లాలో నాలుగు విడతల జన్మభూమి గ్రామసభలు జరగ్గా, ఐదో విడత ఈ జన్మభూమిని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. 'అభివృద్ధి సాధిద్దాం, జైత్రయాత్ర సాగిద్దాం' అనే నినాదంతో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల్లోకి వెళ్లనున్నారు. నవ్యాంధ్రప్రదేశ్ సహకారానికి దశదిశలా వికాసం కాన్సెప్ట్‌తో ఐదో విడత జన్మభూమిని రూపకల్పన చేశారు.

జిల్లాలోని 970 గ్రామ పంచాయతీలతో పాటు, మునిసిపాలిటీల్లోని అన్ని వార్డుల్లో జన్మభూమి గ్రామ, వార్డు సభలు జరగనున్నాయి. వీటి నిర్వహణ కోసం నియోజక వర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం గ్రామ సభల నిర్వహణ బాధ్యతను సంబంధిత అధికారులకు అప్పగించారు. దీనిపై కలెక్టర్ లక్ష్మీకాంతం సోమవారం అధికారులందరికీ దిశానిర్దేశం చేశారు. మండలాల వారీగా జన్మభూమి మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ప్రత్యేక అజెండాతో ఈసారి జన్మభూమి కార్యక్రమాలు జరగనున్నాయి. గ్రామ సభల్లో ప్రతిజ్ఞతో పాటు సీఎం సందేశం వినిపించడం తప్పనిసరిగా జరగాల్సి ఉంది. పది రోజుల పాటు జరిగే జన్మభూమిలో ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించడంతో పాటు రోజుకో అంశంపై ఆయా గ్రామసభల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

నాల్గవ విడతలో లక్షా 83 అర్జీలు

గత ఏడాది జరిగిన నాల్గవ విడత జన్మభూమి గ్రామసభల్లో జిల్లా వ్యాప్తంగా లక్షా 83 వేల అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలన్నీ దాదాపు పరిష్కారం అయినట్టు అధికారిక లెక్కలు చెపుతున్నాయి. ఈ విడతలో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 51,363 అర్జీలు రాగా, వాటిలో 99.72 శాతం పరిష్కారానికి నోచుకున్నాయి. అలాగే పౌరసరఫరాల శాఖకు 46,552 అర్జీలు రాగా, 91 శాతానికి పైబడి పరిష్కారాలు జరిగాయి. వీటితో పాటు గృహనిర్మాణ సంస్థకు నాల్గవ విడతలో భారీగా 53,490 అర్జీలు వచ్చాయి. వీటిలో 85 శాతం అర్జీలకు పరిష్కారం లభించింది. అలాగే వెలుగు(డిఆర్‌డిఏ) శాఖకు 25,894 అర్జీలు రాగా, 99 శాతం పరిష్కరించారు.. మిగిలిన శాఖలకు సంబంధించి నామమాత్రపు అర్జీలు రాగా, వాటన్నింటిని గడిచిన ఏడాది కాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. గత ఏడాది డిసెంబరు 30 వరకు పరిష్కారాలు జరుగుతూనే ఉన్నాయి. జన్మభూమి అర్జీల పరిష్కారంలో స్కూల్ ఎడ్యుకేషన్, ఫ్యామిలీ వెల్ఫేర్, పబ్లిక్ హెల్త్, ఉమెన్ డెవలప్‌మెంట్, పోలీసుశాఖకు సంబంధించిన అర్జీల పరిష్కారంలో నిర్లిప్తత చోటు చేసుకోగా, విద్య, ఎన్‌ఆర్‌ఇజిఎస్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, వికలాంగుల శాఖ, గిరిజన, ఎస్సీ కార్పొరేషన్, ఆర్టీసీ, ఉపాధి, అటవీ శాఖలకు సంబంధించిన అర్జీలు నూరుశాతం పరిష్కారానికి నోచుకున్నాయి.

సంక్షిప్తం


క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న సి.వి.రావు

అన్నపూర్ణ క్యాంటీన్ ప్రారంభం

విజయవాడ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : హెల్త్ యూనివర్సిటీలో పనుల నిమిత్తం వచ్చే విద్యార్థులు, వారి తల్లి తండ్రులు, వివిధ ప్రాంతాల నుంచి పనులపై వచ్చే వారికి భోజనం, అల్పాహారాలను అందించడం కోసం యూనివర్సిటీ ప్రాంగణంలో అన్నపూర్ణ క్యాంటన్‌ను ప్రారంభించినట్లు హెల్త్ యూనిర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ సి.వి. రావు తెలిపారు. సోమవారం ఆయన క్యాంటీన్‌ను, శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ అప్పలనాయుడు, ఎంసీఐ రాష్ట్ర చైర్మన్ రాజారావు, సీనియర్ అధికారులు విజయకుమార్, అనురాధ, బాబూలాల్, ఇంజనీర్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఓడిఎఫ్‌పై సెర్ప్ ప్రత్యేక దృష్టి

విజయవాడ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : జన్మభూమి, మా ఊరు కార్యక్రమాల్లో భాగంగా ఓడిఎఫ్‌పై సెర్ప్ ప్రత్యేక దృష్టి పెట్టనుంది. ఇప్పటికే ఓడిఎఫ్‌పై గ్రామాల్లో సెర్ప్ బృందాలు ప్రత్యేక జన చైతన్య ప్రచార కార్యక్రమాలు నిర్వహించాయి. వ్యక్తిగత మరుగుదోడ్డి నిర్మాణానికి సర్వేను కూడా నిర్వహించాయి. జిల్లాలో మొత్తం 45,414 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కావాల్సి ఉండగా జనవరి ఒకటి నాటికి 30,611 మరుగుదొడ్లు పూర్తయ్యాయి, మరో 6,145 నిర్మాణంలో ఉన్నాయి. ఈనెల 8న ఆత్మగౌరవ దీక్ష కార్యక్రమాలు ముగుస్తున్నాయి.


ముకుందరావు సన్మానంలో సభ్యులు

జిల్లా వృద్ధుల సంఘం ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు

గవర్నర్‌పేట, జనవరి 1 : కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక స్వాతంత్ర్య సమర యోధుల భవన్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు బొప్పన ముకుందరావు కేక్ కట్ చేసి సీనియర్ సిటిజన్స్‌కు పంచారు. సమావేశంలో ముకుందరావు మాట్లాడుతూ వృద్ధుల సంఖ్యతో పాటుగా సంఘం ప్రాముఖ్యం పెరిగిందన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్నారు. సంఘం అధ్యక్షుడు ముకుందరావును ఘనంగా సత్కరించారు. కాటూరి రవీంద్ర, వేమూరు బాబూరావు, నరసింహారావు, నాదెళ్ల సుమతీదేవి, సాంబశివరావు పాల్గొన్నారు.

Jitu Rai is associated with which sports?

General Awareness

1. The 105th Indian Science Congress (18-22 March 2018) will be held in…
1) Jammu 2) Mumbai 3) Mysore
4) Tirupati 5) Imphal
2. The 78th session of Indian History Congress (28-30 December 2017) was held in…
1) S.V.University, Tirupati
2) Osmania University, Hyderabad
3) Jadavpur University, Kolkata
4) Anna University, Chennai
5) None of the above
3. Who has won the World Rapid Chess Championship-2017 by defeating Russia's Vladimir Fedoseev in Riyadh, Saudi Arabia on December 28, 2017?
1) Magnus Carlsen
2) Vladimir Kramnik
3) Fabiano Caruana
4) Viswanathan Anand
5) None of the above
4. Who is the new President of Liberia?
1) Ellen Johnson Sirleaf
2) George Weah
3) Emmerson Mnangagwa
4) Muhammadu Buhari
5) Jacob Zuma
5. Who is the Deputy Chief Minister of Gujarat?
1) Manish Sisodia
2) Nirmal Kumar Singh
3) Sushil Kumar Modi
4) Keshav Prasad Maurya
5) Nitinbhai Patel
6. Name the founder and executive chairman of the world Economic Forum (WEF)?
1) Antonio Guterres
2) Jim Yong Kim
3) Christine Lagarde
4) Roberto Azevedo
5) Klaus Schwab
7. Which of the following state got the maximum compensation to make up for revenue loss on account of Goods and Service Tax (GST) implementation?
1) Andhra Pradesh 2) Telangana
3) Karnataka 4) Tamil Nadu 5) Kerala
8. Real Madrid player Cristiano Ronaldo has bagged the Globe Soccer's Best Player for the second year in a row. He hails from which country?
1) Switzerland 2) Argentina 3) Brazil
4) Portugal 5) Germany
9. Who has been named PETA's Person of the Year by animal rights organization People for Ethical Treatment of Animals?
1) Priyanka Chopra
2) Deepika Padukone
3) Anushka Sharma
4) Parineeti Chopra
5) None of the above
10. 25th National Children's Science Congress (27-31 December 2017) was held in…
1) Ahmedabad, Gujarat
2) Mumbai, Maharashtra
3) Jaipur, Rajasthan
4) Bhopal, Madhya Pradesh
5) None of the above
11. Who is the next Secretary General of Amnesty International and will succeed Salil Shetty, who currently serves as Secretary General since 2010?
1) Kumi Naidoo (South Africa)
2) Takehiko Nakao (Japan)
3) Jin Liqun (china)
4) K.V.Kamath (India)
5) None of the above
12. Who is the new President of the Indian Council of Cultural Relations (ICCR)?
1) Vinay Sahasrabuddhe
2) Banwarilal Purohit 3) Vajubhai Vala
4) P. Sathasivam 5) C.Vidyasagar Rao
13. Jitu Rai is associated with which sports?
1) Badminton 2) Hockey 3) Cricket
4) Tennis 5) None of the above
14. Which of the following countries is NOT a member countries of BIMSTEC?
1) India 2) Nepal 3) China
4) Myanmar 5) Bhutan
15. Who was appointed as Joint Secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?
1) Bibek Debroy 2) Rajiv Kumar
3) N.K.Singh 4) Sumita Misra
5) None of these

FOR ALL COMPETITIVE EXAMS



16. Which of the following country is the biggest producer, as well as the largest consumer and importer of pulses?
1) China 2) India 3) Brazil
4) Russia 5) None of the above
17. Who is Jai Ram Thakur?
1) The Chief Minister of Gujarat
2) The Chief Minister of Jharkhand
3) The Chief Minister of Haryana
4) The Chief Minister of Assam
5) The Chief Minister of Himachal Pradesh
18. Who is the author book "Age of Anger: A History of the Present"?
1) Salman Rushdie 2) Arundhati Roy
3) Vikram Seth 4) Pankaj Mishra
5) None of the above
19. Which of the following is NOT one of the official languages of United Nations?
1) English 2) Chinese 3) Hindi
4) French 5) Russian
20. In OPEC, E stands for…
1) Economic 2) Energy 3) Exporting
4) Essential 5) None of the above
21. Which country uses "Baht" as its currency?
1) Japan 2) Thailand 3) South Korea
4) Malaysia 5) None of the above
22. Which of the following is related to Chess?
1) ATP Rankings 2) FIFA Rankings
3) ICC Rankings 4) FIDE Rankings
5) None of the above
23. Who is Thomas Bach?
1) The President of ICC
2) The President of FIFA
3) The President of IOC
4) The President of FIH
5) The President of FIDE
24. Find the incorrect pair?
(International Organization and Head Quarters)
1) UNICEF : New York
2) UNESCO : Paris
3) UNCTAD : Geneva
4) UNEP : Nairobi
5) UNIDO : Brussels
25. The World Inequality Report 2018 published by
1) World Economic Forum
2) International Monetary Fund
3) World Bank Group
4) World Inequality Lab
5) None of the above
26. Who is the new Director General of Police of Andhra Pradesh?
1) J.V.Ramudu
2) N.Sambasiva Rao
3) Dr M.Malakondaiah
4) R.P.Thakur 5) None of the above
27. Keoladeo National Park is located in which state?
1) Gujarat 2) Rajasthan
3) Madhya Pradesh 4) Karnataka
5) None of these
28. Find the incorrect one?
1) National Doctors Day : July 1
2) National Teachers Day : September 5
3) National Engineers Day : September 15
4) National Farmers Day : December 23
5) National Voters Day : January 26
29. National Democratic Alliance (NDA) was founded in
1) 1998 2) 1999 3) 2000
4) 2001 5) None of these
30. Audrey Azoulay (France) is the Director General of …
1) United Nations Development Programme (UNDP)
2) United Nations Environment Programme (UNEP)
3) United Nations Childrens' Fund (UNICEF)
4) United Nations Industrial Development Organization (UNIDO)
5) United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO)
31. National Dairy Research Institute (NDRI) is located in which state?
1) Uttar Pradesh 2) Gujarat
3) Haryana 4) Madhya Pradesh
5) None of these
32. Which of the following is not a capital city of a country?
1) Buenos Aires 2) Rio de Janeiro
3) Santiago 4) Caracas 5) Havana
33. The world's tallest and longest glass bridge has opened in which country?
1) Russia 2) China 3) Japan
4) Brazil 5) None of the above
34. The National Association of Software and Services Companies (NASSCOM) is a trade association of Indian Information Technology(IT) and Business Process Outsourcing (BPO) industry. The Headquarters of NASSCOM is in…
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru
35. Which of the following is NOT an Indian Private Sector Bank?
1) Yes Bank 2) Bandhan Bank
3) IDFC Bank
4) DBS Bank
5) DCB Bank



A.Ravi Prakash Reddy
Senior Faculty

36. Which state became the first state in the country to offer free power to farmers 24 hours a day?
1) Andhra Pradesh
2) Tamil Nadu
3) Kerala
4) Karnataka 5) Telangana
37. Which of the following organization published the 'Crime in India 2016' report?
1) Central Bureau of Investigation (CBI)
2) Central Industrial Security Force (CISF)
3) National Crime Records Bureau (NCRB)
4) National Investigation Agency (NIA)
5) None of the above
38. Jayant Rikhye is the CEO of…
1) HSBC India
2) Citigroup India
3) Standard Chartered India
4) BNP Paribas India
5) None of the above
39. The current member countries of World Trade Organization (WTO)?
1) 193 2) 189 3) 168 4) 164
5) None of these
40. Winter Olympic Games 2018 will be held in
1) Vancouver, Canada
2) Sochi, Russia
3) Pyeongchang, South Koprea
4) Tokyo, Japan
5) None of the above

Answers

1) 5	9) 3	17) 5	25) 4	33) 2
2) 3	10) 1	18) 4	26) 3	34) 1
3) 4	11) 1	19) 3	27) 2	35) 4
4) 2	12) 1	20) 3	28) 5	36) 5
5) 5	13) 5	21) 2	29) 1	37) 3
6) 5	14) 3	22) 4	30) 5	38) 1
7) 3	15) 4	23) 3	31) 3	39) 4
8) 4	16) 2	24) 5	32) 2	40) 3

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650

జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు.

విభాగాలు: మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్పచర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్ ....

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084

చిరునామా: Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075

వెబ్‌సైట్: www.ccrtindia.gov.in

జనాభా సిద్ధాంతాలు - భారతదేశ జనాభా

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఇండియన్ ఎకానమి



సందీప్ కంభంపాటి
డైరెక్టర్,
డైమెన్షన్స్ కోచింగ్
సెంటర్, గుంటూరు.

జనాభాకు సంబంధించిన సిద్ధాంతాలపై చర్చ అతి పురాతనమైనది. ప్రాచీన తత్వవేత్తలైన కన్‌ఫ్యూషియస్, కౌటిల్యుడు, ప్లేటో, నవీన ఆర్థికవేత్తలైన ఆడమ్ స్మిత్, డేవిడ్ రికార్డో కూడా తమ రచనల్లో జనాభా గురించి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రస్తావించారు. కౌటిల్యుడు తన అర్థశాస్త్రంలో 'అధిక జనాభా రాజకీయ, ఆర్థిక, సైనిక శక్తికి నాంది' అని పేర్కొన్నారు. కన్‌ఫ్యూషియస్ మాత్రం జనాభా, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఉండాలని సూచించారు. అతడే మొట్టమొదటిసారి Optimum Population ప్రస్తావన తెచ్చారు. ప్లేటో కూడా జనాభా పెరుగుదలపై నియంత్రణ ఉండాలని తెలిపారు. జనాభా సిద్ధాంతానికి ఒక పరిపూర్ణత తెచ్చింది మాత్రం థామస్ రాబర్ట్ మాల్థస్. ఆయన 1798లో Principle of Population అనే వ్యాసంలో జనాభా ప్రతి 25 సంవత్సరాలకు ఒకసారి రెట్టింపు అవుతుందని, తద్వారా ఆహార భద్రత విషయంలో సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. మాల్థస్ ప్రకారం జనాభా గుణశ్రేణిలో పెరుగుతుంటే, ఆహార సరఫరా మాత్రం అంకశ్రేణిలో పెరుగుతుందని తద్వారా తీవ్రమైన కరువుకాటకాలు సంభవించడం ద్వారా జనాభా తగ్గి తిరిగి జనాభాకి, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఏర్పడుతుంది. ఆయన తన వ్యాసంలో జనాభా నియంత్రణకు బ్రహ్మచర్యం, ఆలస్యంగా వివాహం చేసుకోవడం వంటి పద్ధతులను సూచించాడు. తరవాతికాలంలో ఆర్థికవేత్తలు మాల్థస్ సిద్ధాంతాలను తీవ్రంగా వ్యతిరేకించారు. వారిలో కార్ల్‌మార్క్స్ ఒకరు. మార్క్స్ ప్రకారం ఆర్థిక సమ పంపిణీ జరగకపోవడం వల్ల కరువుకాటకాలు ఉద్భవిస్తాయని, అధిక జనాభా వల్ల కాదని పేర్కొన్నారు. అయితే జె.ఎస్.మిల్, కీన్స్‌లు మాత్రం మాల్థస్‌ను సమర్థించారు.

Demographic Transition Theory

ఈ పదాన్ని మొదటిసారిగా వారిన్ థామ్సన్, ఫ్రాంక్ నోట్‌స్టిన్ ప్రయోగించారు. ఈ సిద్ధాంతం ప్రకారం ఒక దేశంలో జనాభా మొదటి దశలో జనన, మరణ రేటు అధికంగా ఉండి జనాభా పెరుగుదల శాతం తక్కువగా ఉంటుంది. రెండో దశలో జననరేటు పెరుగుతున్నప్పటికీ వైద్య రంగంలో వస్తున్న మార్పుల వల్ల మరణాల రేటు తగ్గుతుంది. దీంతో జనాభా విస్ఫోటనం జరుగుతుంది. మూడో దశలో అక్షరాస్యులైన జనాభా పెరుగుదల వల్ల



జనన రేటు కూడా తగ్గుతుంది. దీంతో జనాభా వృద్ధిరేటు ఒక సమతౌల్యం పొందుతుంది.

భారతదేశ జనాభా

జనాభపరంగా భారతదేశం ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది 2016-17 అంచనాల ప్రకారం భారతదేశ జనాభా సుమారు 132 కోట్లు. 2016 అంచనాల ప్రకారం భారతదేశంలో జననరేటు 19.3 కాగా, మరణరేటు 7.3, 2009 అంచనాల ప్రకారం ఆయుర్దాయం 68.89 సంవత్సరాలు, ఇందులో పురుషుల ఆయుర్దాయం సగటున 67.46 సంవత్సరాలు, మహిళల్లో 72.61 సంవత్సరాలు. 2016 అంచనాల ప్రకారం శిశు మరణరేటు ప్రతి వెయ్యి జననాల్లో 41 మరణాలుగా నమోదయ్యాయి. 2009 అంచనాల ప్రకారం 63.6% జనాభా 15-64 సంవత్సరాల మధ్య వయసున్నవారు. 1998లో భారత జనాభా 100 కోట్లకు చేరుకుంది. కొన్ని అంచనాల ప్రకారం 2022 నాటికి భారత్ జనాభాలో చైనాను మించవచ్చు. 2050 నాటికి భారతదేశ జనాభా 170 కోట్లకు చేరవచ్చు. 2020 నాటికి సగటు భారతీయుడి వయసు 29 సంవత్సరాలని అంచనా. అదే చైనాలో 37, జపాన్‌లో 48 సంవత్సరాలు.

భారతదేశ జన గణన

1871 నుంచి ప్రారంభించి 2011 మధ్య 15 సార్లు భారతదేశంలో జన గణన నిర్వహించారు. దీన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో Registrar General and Census Commissioner నిర్వహిస్తుంది. ఇందుకోసం Census of India చట్టం చేశారు. 1921 సంవత్సరాన్ని భారతదేశ జనాభా లెక్కల్లో 'The year of great divide' అంటారు. ఆ సంవత్సరంలోనే మొదటిగా మరణాల రేటు తగ్గి జనాభా పెరుగుదల రేటు విస్ఫోటన స్థాయికి చేరుకుంది. 1961-81 మధ్య భారతదేశ జనాభా వృద్ధి రేటు అత్యధికంగా సంవత్సరానికి 2.2%గా నమోదయింది. 2011 జన గణనలో మొదటిసారి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ జన గణనకు సుమారుగా రూ.2200 కోట్లు ఖర్చు అయింది. 1931 తరవాత మొదటిసారి 2011 జనగణనలో కుల ప్రస్తావన చోటు చేసుకుంది. 2011 గణనలో మొదటిసారి హిజ్రాలను కూడా గణించారు. భారత్‌లో 68.84% ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో, మిగిలినవారు పట్టణాల్లో నివసిస్తున్నారు. మతపరమైన గణాంకాన్ని పరిశీలిస్తే హిందువులు 79.80%, ముస్లింలు 14.23%, క్రైస్తవులు 2.30% ఉన్నారు. 2011లోనే మొదటిసారి ఏ మతం కాదు అనే ఒకకొత్త అంశాన్ని చేర్చారు.

- భారతదేశ అక్షరాస్యత - 74.04%
- పురుషుల అక్షరాస్యత శాతం - 82.14%
- మహిళల అక్షరాస్యత శాతం - 65.46%
- అక్షరాస్యతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ
- అక్షరాస్యతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్
- అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం - ఉత్తరప్రదేశ్
- అత్యల్ప జనాభా కలిగిన రాష్ట్రం - సిక్కిం
- భారతదేశ జనసాంద్రత ప్రతి చదరపు కిలోమీటర్‌కు - 382 మంది.
- జనసాంద్రతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్(చదరపు కిలోమీటర్‌కు 1102 మంది)
- జనసాంద్రతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్ (చదరపు కి.మీటర్‌కు 17 మంది)
- లింగ నిష్పత్తి - ప్రతి 1000 మంది పురుషులకు 943 మంది స్త్రీలు
- లింగ నిష్పత్తిలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ(ప్రతి 1000 మంది పురుషులకు 1084 మంది స్త్రీలు), చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - హర్యాన(ప్రతి 1000 మంది పురుషులకు 879 మంది స్త్రీలు)

స్వాతంత్ర్యానంతరం విద్యా కమిషన్లు

డిఎస్సీ ప్రత్యేకం

పర్స్‌పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్

ఈశ్వరీభాయి పటేల్ కమిటీ

1977లో జనతా ప్రభుత్వం గుజరాత్ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ అయిన ఈశ్వర్‌భాయ్ పటేల్ కమిటీని నియమించింది. ఈ కమిటీ అధ్యక్షతన సెకండరీ స్థాయి విద్యాకోర్సులు, సిలబస్, పాఠ్యపుస్తకాలు సమీక్షించారు.

కమిటీ ముఖ్య సిఫారసులు

- విద్యను నియత, అనియత విధానాల ద్వారా అందించాలి
- విద్యార్థుల వ్యక్తిగత అవసరాలు తీరే విధంగా పాఠ్యప్రణాళికను రూపొందించాలి.
- పాఠ్యప్రణాళిక స్థానిక పరిస్థితుల ప్రకారం తయారు చేయాలి
- మౌళిక పాఠ్యప్రణాళిక కనిష్ఠంగా ఉండాలి
- పని విద్యకు ముఖ్యస్థానం ఉండేలా కొఠారి కమిషన్ సహితం ఆమోదించిన గాంధీజీ రూపొందించిన విద్యా సూత్రాలకు విద్యా విధానంలో ముఖ్య స్థానం కల్పించాలి.
- పిల్లలకు తరగతి గది ఒక్కటే అభ్యసనాధారం కాకూడదు. విద్యా కార్యక్రమాలను పిల్లలు అనేక మార్గాల ద్వారా విషయాలను నేర్చుకునేలా రూపొందించాలి
- సమాజోపయోగ ఉత్పాదక కార్యక్రమాన్ని అమలు చేయాలి
- మాధ్యమిక దశలో SUPW కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలు చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి ఫ్రేమ్ వర్క్ సిఫారసు చేసినట్లు వారానికి 3 గంటలు కాకుండా 6 గంటలు కేటాయించాలి.
- విద్యా స్వరూపం ఇలా ఉండాలి
  1) ప్రాథమిక తరగతులు 1 నుంచి 4/5 వరకు
  2) ప్రాథమికోన్నత తరగతులు 4/5 నుంచి 7/8 వరకు
  3) మాధ్యమిక తరగతులు 8/9 నుంచి 10 వరకు
- 1 నుంచి 4/5 తరగతి వరకు టైంటేబుల్ ధృడంగా ఉండనక్కరలేదు
- ఉపాధ్యాయులకు మార్గదర్శక పుస్తకాలను, బోధనోపకరణాలను ఇవ్వాలి
- 1 నుంచి 4/5 తరగతి వరకు హోం వర్క్‌ను నిషేధించాలి.
- విద్యార్థుల్లో స్వీయ అధ్యయన అలవాటును అభివృద్ధి చేయాలి
- స్థానిక అవసరాలకనుగుణంగా పాఠశాల సమయాలను నిర్ణయించాలి
- ఉపాధ్యాయుల లభ్యత, పిల్లల అవసరాలను, ప్రయోగశాల సౌకర్యాలు, ఇతర పరికరాల లభ్యతను బట్టి లెక్కలు, సైన్స్ కోర్సులను రూపొందించాలి
- అలా కానప్పుడు ఈ సబ్జెక్టులకు ప్రత్యామ్నాయ కోర్సులను రూపొందించాలి.
- అనేక సబ్జెక్టులు కలిసి ఉండటం వల్ల 'సోషల్ స్టడీస్' అధ్యయనం భారంగా తయారైంది. అందుకని దీన్ని చరిత్ర, పౌర శాస్త్రం, భౌగోళిక శాస్త్రం, సబ్జెక్టు అంశాలతోనే తయారు చేయాలి. వాణిజ్యశాస్త్రం మనోవిజ్ఞాన శాస్త్రం సబ్జెక్టు అంశాలను ఇందులో చేర్చకూడదు.
- బోధన పరికరాలను తయారు చేయడంపై ఎన్‌సిఇఆర్‌టి దృష్టి సారించాలి. రాష్ట్ర ప్రభుత్వాలకు పరీక్ష బోర్డులకు, పాఠశాలలకు, ఇతర విద్యాసంస్థలకు ఈ పరికరాలను స్వీకరించి వాటిని తమ అవసరాలకు అనుగుణంగా మార్పు చేసుకునే స్వేచ్ఛను ఇవ్వాలి.
- బడిమానివేసిన పిల్లలు మళ్లీ బడిలో చేరేందుకు ఉపయోగపడే బహుళ ప్రవేశ విధానాన్ని అమలు చేయాలి.
- ప్రాంతాల వారీ అవసరాలు గుర్తించి అదనంగా ఉపాధ్యాయులను నియమించాలి.

మాల్కం ఆదిశేషయ్య కమిటీ

ఈ కమిటీని 1977లో నియమించారు. అధ్యక్షుడిగా మాల్కం ఆదిశేషయ్య వ్యవహరించారు. 1978లో నివేదికను సమర్పించారు. దాని పేరు లెర్నింగ్-టు-డు.

కమిటీ ముఖ్య సిఫారసులు

ఉన్నత మాధ్యమిక విద్యా స్థాయి(+2స్టేజి)లో రెండు విధాల విద్యా ప్రణాళికలుండాలి. అవి..
1. సాధారణ విద్యా ప్రణాళిక(General education spetrum)
2. ఔద్యోగిక విద్యా ప్రణాళిక(Vocationalised spetrum)
సాధారణ విద్యా ప్రణాళికలో 15 శాతం సమయాన్ని ఒక భాషాధ్యయనానికి, 15 శాతం సమయాన్ని ప్రతి ఒక్కరు తప్పని సరిగా పాల్గొనే SUPW(Socially Useful Productive Work) ప్రణాళికలో కార్యక్రమానికి కేటాయించాలి.

- 70 శాతం సమయాన్ని సాధారణ విద్యా ప్రణాళికలో ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. మొత్తం 16 ఎలక్టివ్స్ ఉంటాయి.
- ఔద్యోగిక లేదా వృత్తి విద్యా ప్రణాళికలో కోర్సు నిర్వహణ ఈ కింది విధంగా ఉంటుంది.

1. ఒక భాషను/అధ్యయనం చేసేలా 15 శాతం సమయాన్ని భాషాధ్యాయనానికి కేటాయించాలి.
2. 15 శాతం సమయాన్ని ప్రతి విద్యార్థి జనరల్ ఫౌండేషన్ కోర్సుకు వెచ్చించాలి
3. 70 శాతం సమయాన్ని వొకేషనల్ ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. వొకేషనల్ ఎలక్టివ్స్‌లో రెండు రకాల కోర్సులుంటాయి. అవి
   1) వ్యవసాయ సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్
   2) వ్యవసాయేతర సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్

- ఉన్నత మాధ్యమిక పాఠశాల అధికారులు అప్పుడప్పుడు ఈ కార్యక్రమాలను సమీక్షిస్తుండాలి.
- ఈ దశలో విద్యానిర్వహణను సాధారణ విద్యా ప్రణాళికగా, ఔద్యోగిక విద్యా ప్రణాళికగా విభజించడం అనేది ధృడంగా ఉండకూడదు.
- ఎలక్టివ్స్‌ను అందించే స్కూళ్లు మూడు రకాలు...

1. సాధారణ విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
2. ఔద్యోగిక విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
3. రెండు ప్రణాళికలను అమలు చేసే స్కూళ్లు

- వృత్తి విద్యా కోర్సులను నిర్ణయించి వాటిని నిర్వహించే పాఠశాలలను గుర్తించడానికి వొకేషన్ సర్వేలను చేపట్టాలి.
- మంచి సౌకర్యాలు ఉన్న ప్రస్తుత వృత్తి/సాంకేతిక పాఠశాలలో డబుల్ షిఫ్ట్‌లను నిర్వహించడం ద్వారా, డిమాండ్‌ను బట్టి ఐటిఐ, పాలిటెక్నిక్‌లలో అదనపు కోర్సులను నిర్వహించడం ద్వారా ఉన్న సౌకర్యాలనే ఉపయోగించి వృత్తి విద్యను అమలు చేయవచ్చు.
- గ్రామీణ ప్రాంతాల్లో వృత్తి విద్యావకాశాలు దాదాపు లేకపోవడం వల్ల కొత్త స్కూళ్లను నిర్మించి అవసరమైన సౌకర్యాలను కల్పించాలి.
- 3,4 స్కూళ్లకు కలిపి ఒక కౌన్సెలింగ్, ప్లేస్‌మెంట్ అధికారిని నియమించాలి
- +2 స్థాయిలో వృత్తివిద్య అమలుకు విశ్వవిద్యాలయాలు వృత్తి పూర్వక, వృత్యంతర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని నిర్వహించాలి.
- పాఠ్య ప్రణాళికను, పాఠ్యపుస్తకాలను నిపుణులైన విద్యావంతులు రూపొందించాలి
- ఔద్యోగిక ఉన్నత మాధ్యమిక విద్యాస్థాయిని పూర్తిచేసిన వారికి అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహించాలి. ప్రభుత్వం ఉద్యోగవకాశాల్లో వీరికి ప్రాధాన్యం ఇవ్వాలి.
- ఈ స్థాయిలో వృత్తి విద్యా కార్యక్రమాల సమన్వయానికి, సహకారానికి, మూల్యాంకనానికి జాతీయ స్థాయిలో జాతీయవృత్తి విద్యా కౌన్సెల్‌ను, రాష్ట్ర స్థాయిలో వృత్తి విద్యా కౌన్సెల్‌ను ఏర్పాటు చేయాలి.



తీగల జాన్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 4, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారు పెద్దల సహకారంతో సత్ఫలితాలు సాధిస్తారు. కుటుంబ పెద్దల విషయంలో శుభపరిణామాలు సంభవం. బదిలీలు, మార్పులకు ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్యార్థులు పట్టుదలతో వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, ఏజెన్సీలు, రవాణా రంగాల వారికి శుభప్రదం. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. చర్యలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి.

మిథునరాశి: (మే21-జూన్21): వడ్డీలు, అడ్వాన్సులు, పారితోషికాలు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. అవసరానికి డబ్బు సర్దుబాటవుతుంది. పెట్టుబడులు లాభిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కొత్త పరిచయాలు ఏర్పడతాయి. జనసంబంధాలు విస్తరించుకునేందుకు ప్రయత్నిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. భాగస్వామ్యాలపై కీలక నిర్ణయాలు తీసుకుంటారు. శ్రీవారు, శ్రీమతి గురించి ఆలోచిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. రాజకీయ, సినీ, ఆధ్యాత్మిక, సేవా రంగాల వారు కొత్త ప్రాజెక్టులు చేపడతారు. గతం నెమరు వేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): షాపింగ్, సమావేశాలు, బృందకార్యక్రమాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపతాయి. మ్యూచువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలకు అనుకూలం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు ఉల్లాసం కలిగిస్తాయి. లక్ష్య సాధనలో పైఅధికారులు, ప్రముఖులు సహకరిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. కుటుంబ వ్యవహారాలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): టీచర్లు, రిప్రజెంటేటివ్‌లు, రవాణా రంగాలకు చెందిన వారికి ప్రోత్సాహకరం. దూరంలో ఉన్న వ్యక్తుల నుంచి కీలక సమాచారం లభిస్తుంది. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): పెట్టుబడులు లాభిస్తాయి. రుణాలు, అడ్వాన్సుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వాయిదాలపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవం తోడ్పడుతుంది. దాన ధర్మాలకు వెచ్చిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వైద్యం, పరిశ్రమలు, వ్యవసాయం, హోటల్ రంగాల వారు గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాలు, పర్యటనలు సాంత్వన కలిగిస్తాయి. యోగ ధ్యానాలపై దృష్టి సారిస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సిటీ డైరీ 2018

ఆరాధనోత్సవాలు
విషయం: త్యాగరాజ ఆరాధనోత్సవాలు
సమయం: ఉదయం 8 గంటలకు
వేదిక: సంగీత కళాశాల

జన్మభూమి - మా ఊరు
విషయం: జన్మభూమి - మా ఊరు, సెంట్రల్ నియోజకవర్గం
సమయం: ఉదయం 9 గంటలకు
వేదిక: 42వ డివిజన్, కందుకూరి కల్యాణ మండపం
విషయం: జన్మభూమి - మా ఊరు, పశ్చిమ నియోజకవర్గం
సమయం: ఉదయం 10 గంటలకు
వేదిక: మసీదు వీధి, భవానీపురం

వర్ధంతి
విషయం: సీపీఐ జాతీయ మాజీ కార్యదర్శి బర్ధన్ వర్ధంతి
సమయం: ఉదయం 10.30 గంటలకు
వేదిక: దాసరి భవన్
విషయం: జన్మభూమి - మా ఊరు తూర్పు నియోజకవర్గం
సమయం: ఉదయం 11 గంటలకు
వేదిక: 7వ డివిజన్, బందిలదొడ్డి, సీఎస్ఐ స్కూల్

సమావేశం
విషయం: డాక్టర్ల సమావేశం
సమయం: ఉదయం 11 గంటలకు
వేదిక: ఐఎంఏ హాల్, చల్లపల్లి బంగ్లా వద్ద

నాటికల పోటీలు
విషయం: మహతి క్రియేషన్స్ నాటికల పోటీలు
సమయం: సాయంత్రం 6 గంటలకు
వేదిక: సిద్ధార్థ ఆడిటోరియం

గ్రంథాలయాధికారిగా కళ్లేపల్లి బాధ్యతల స్వీకరణ



గవర్నర్‌పేట, జనవరి 1: ఠాగూర్ మెమోరియల్ గ్రంథాలయం రిఫరెన్స్ గ్రంథాల యాధికారిగా కళ్లేపల్లి మధుసూదనరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గ్రేడ్-1 గ్రంథాలయాధికారి ఎం.ఝాన్సీరాణి సమక్షంలో బాధ్యతలు చేపట్టిన రాజు ఇప్పటి వరకు కంకిపాడు శాఖ గ్రంథాలయంలో పనిచేశారు. గతంలో 16 సంవత్సరాలు ఠాగూర్ గ్రంథాలయంలో పనిచేసి ప్రమోషన్‌పై ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన ఈయన తిరిగి ఠాగూర్ గ్రంథాలయానికి బదిలీపై వచ్చారు. లైబ్రరీ సంఘం నాయకులు బీరం వెంకటరమణ, దాసరి శ్యామ్‌సుందర్, రూపేష్ పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం, జాయింట్ కలెక్టర్ విజయకృష్ణన్

ఉద్యోగాల కల్పనలో జిల్లా ప్రథమం

పటమట, జనవరి 1: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 2016-17 ఆర్థిక సంవత్సరంలో 4800 మందికి ఉద్యోగాలు కల్పించి రాష్ట్రంలోనే కృష్ణా జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వెలుగు ద్వారా అమలు చేస్తున్న దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకంలో గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనపై అవగాహన పోస్టర్‌ను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఐదు వేల మందికి ఉద్యోగ కల్పన లక్ష్యమన్నారు. జాయింట్ కలెక్టర్ విజయకృష్ణన్, చంద్రశేఖరరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌బాబు

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందిద్దాం

» ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌బాబు సూచన

పటమట, జనవరి 1: ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందిద్దామని, ఐకమత్యంతో ముందుకు సాగి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుకుందామని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.అశోక్‌బాబు ఉద్యోగులకు సూచించారు. విజయవాడ గాంధీనగర్‌లోని ఏపీ ఎన్జీవో హోంలో సోమవారం జరిగిన నూతన సంవత్సర వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రస్తుతమున్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్లో ఉద్యోగుల సమస్యలను పరిష్కారానికి ఐకమత్యమే ప్రధాన కారణమన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, ఎన్.చంద్రశేఖరరెడ్డి, ఎ.విద్యాసాగర్, ఎం.డి.ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

అలంకార్	2 కంట్రీస్
అన్నపూర్ణ	హలో
అప్సర	ఎంసీఎ
శ్రీదుర్గాకళామందిర్	కొండవీటి సింహం
జయరామ్	ప్రాజెక్ట్ జడ్
కళ్యాణచక్రవర్తి	టెన్
కపర్థి	ఒక్కక్షణం
నవరంగ్	జ్యూమంజి
నీలిమ	2 కంట్రీస్
రాజ్	ఒక్కక్షణం/2 కంట్రీస్
రామ్‌గోపాల్	ఒక్కక్షణం
రాజకుమారి	హలో
రాఘవేంద్ర	ఎంసీఎ
స్వర్ణప్యాలెస్	2 కంట్రీస్
శకుంతల	జ్యూమంజి
శైలజ	జ్యూమంజి
శ్రీనివాసమహల్	ఒక్కక్షణం
స్వాతి	ఎంసీఎ
సౌమ్య	ఎంసీఎ
వెంకటేశ్వరప్యాలెస్	ప్రాజెక్ట్ జడ్
వెంకటస్వర్ణ ప్యాలెస్	ఒక్కక్షణం
యువరాజ్	జ్యూమంజి/హలో/ఎంసీఏ

పాయకాపురం

రవీంద్ర సినిమాస్	ఒక్కక్షణం/ ఎంసీఏ/ హలో/2 కంట్రీస్

స్వర్ణలక్ష్మి	ఒక్కక్షణం
శ్రీవెంకటేశ్వరడీలక్స్	2 కంట్రీస్

పటమట

దుర్గామహల్	2 కంట్రీస్
రామకృష్ణ	ఖాకీ
వినాయక్	ఎంసీఎ
విజయలక్ష్మి (కానూరు)	ఒక్కక్షణం

పోరంకి

బాలాజీ సినీవిల్లా	హలో
వెంకటకృష్ణ	ఎంసీఎ
శ్రీనివాస	ఒక్కక్షణం

కంకిపాడు

శ్రీవిజయలక్ష్మి	ఎంసీఎ
శ్రీచంద్ర	ఒక్కక్షణం
శ్రీరామచంద్ర	2 కంట్రీస్

గన్నవరం

శాంతి	హలో
శ్రీవెంకటేశ్వర	ఎంసీఎ

ఇబ్రహీంపట్నం

బాలాజీ	ఎంసీఎ
శ్రీ స్వర్ణ సినీమ్యాక్స్	హలో
శివకృష్ణ(కొండపల్లి)	ఒక్కక్షణం

ఊర్వశి ఐనాక్స్: 2 కంట్రీస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఎ **మిరజ్ సినిమాస్:** 2 కంట్రీస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఎ, జ్యూమంజి, **వై స్క్రీన్స్:** 2 కంట్రీస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఏ **పీవీఆర్ సినిమాస్:** 2 కంట్రీస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఎ, టైగర్ జిందాహై, జ్యూమంజి **క్యాపిటల్ సినిమాస్:** 2 కంట్రీస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఏ, జ్యూమంజి, మళ్లీ రావా, టైగర్ జిందాహై, ఖోఖో, ది గ్రేటెస్ట్ షోమాన్, **ఎల్ఈపీఎల్ ఐనాక్స్:** 2 కంట్రీస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఏ, జ్యూమంజి, టైగర్ జిందాహై

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)

బ్రాయిలర్ బర్డ్	96, 104, 115
చికెన్ విత్ స్కిన్	184
చికెన్ స్కిన్‌లెస్	194

వెన్‌కాబ్ (రూపాయల్లో)

ఫారం ధర	91
రిటైల్ ధర	106
చికెన్ విత్ స్కిన్	148
చికెన్‌స్కిన్‌లెస్	175

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.72

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.3,04,500
బిస్కెట్ బంగారం	
22 క్యారెట్లు (10గ్రా)	రూ.28,300
వెండి (కిలో)	రూ.40,200
వెండి (10 గ్రా)	రూ.402

3 నుంచి ఆర్టీసీ అప్రెంటిషిప్ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

విద్యాధరపురం, జనవరి 1: ఏపీఎస్ ఆర్టీసీలో అప్రెంటిషిప్‌కు దరఖాస్తు చేసుకున్న కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల ఐటీఐ అభ్యర్థుల సర్టిఫికెట్లను ఈ నెల 3వ తేదీ నుంచి పరిశీలించనున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ సిబ్బంది శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ ఆర్టీసీ జోనల్ సిబ్బంది శిక్షణా కళాశాలలో ఈ నెల 3, 4 తేదీల్లో ఉదయం 10.30 గంటలకు గుంటూరు జిల్లా అభ్యర్థులు, 5, 6 తేదీల్లో కృష్ణా జిల్లా అభ్యర్థులు, 8వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలిస్తారన్నారు. అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఆరు నెలల్లోపు జారీ చేసిన తాత్కాలిక కుల ధ్రువీకరణ పత్రం, ఇతర ధ్రువీకరణ పత్రాలు మూడు కాపీలు జిరాక్స్ సెట్స్, ఐదు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఆధార్ కార్డు జిరాక్స్, రిజిస్ట్రేషన్ ఫారంతో హాజరుకావాలని ఆ ప్రకటనలో తెలిపారు.

మొదటి క్వార్టర్‌లో అంతర్జాతీయ విమానం ఎగరాలి

» ఎయిర్‌పోర్టు డైరెక్టర్ జి.మధుసూదనరావు

విజయవాడ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): 'ఎన్నెన్నో తీపి గుర్తులతో 2017 గడిచిపోయింది. నూతన సంవత్సరం 2018లో ఎన్నో భారీ అంచనాలు ఉన్నాయి. ప్రధానంగా నాలుగు లక్ష్యాలను నిర్దేశించుకున్నాను. అంతర్జాతీయ హోదా వచ్చింది. నూతన సంవత్సరం మొదటి క్వార్టర్‌లోనే అంతర్జాతీయ విమానం ఎగరాలన్నది నా ఆశ. దీని కోసం ఏం చేయాలో అన్నింటినీ నా శక్తి మేరకు కృషి చేస్తాను' అని ఎయిర్‌పోర్టు డైరెక్టర్ జి.మధుసూదనరావు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. రెండవది అనుకున్న సమయంలోపే రన్‌వే పనులను పూర్తి చేయించాల్సి ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన బ్యాలెన్స్ పనులు పూర్తి చేయించి తుది గడువులోపు అందుబాటులోకి తీసుకు రావటానికి అన్ని చర్యలు చేపడతామని చెప్పారు.

తెలుగు ప్రజలు ఆదరించారు

» ప్రముఖ సినీ నటి కామ్నాజర్మలానీ



మాట్లాడుతున్న సినీ నటి కామ్నాజర్మలనీ, పుట్టగుంట

హనుమాన్‌జంక్షన్, జనవరి 1: ముంబయికి చెందిన తనను తెలుగు ప్రజలు ఎంతగానో ఆదరించారని, వారికి ఎప్పుడూ రుణపడి ఉంటానని, సినీనటి కామ్నాజర్మలానీ అన్నారు. సోమవారం భీమవరం నుంచి బెంగుళూరు వెళుతూ హనుమాన్‌జంక్షన్‌లోని పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్‌కుమార్ గృహానికి విచ్చేశారు.

ఈ సందర్భంగా కలిసిన విలేకర్లతో ఆమె మాట్లాడుతూ తాను ఇప్పటివరకు 25 చిత్రాల్లో కథానాయకగా నటించానని, అందులో 15 చిత్రాలు తెలుగులోనే నటించానన్నారు. మూడు చిత్రాలు కన్నడంలోనూ, రెండు చిత్రాలు తమిళంలోనూ, మరో ఐదు ఇతర భాషల్లోనూ నటించానని చెప్పారు. బెండు అప్పారావు(ఆర్ఎంపీ) చిత్రం అత్యధిక కలెక్షన్లు వసూలు చేసిందన్నారు. తెలుగుప్రజల సంస్కృతి, సాంప్రదాయాలు ఆకట్టుకున్నాయన్నారు. ఫ్యాషన్ డిజైనర్ కావాల్సిన తాను అనుకోని విధంగా చిత్రసీమలోకి అడుగుపెట్టానన్నారు. ప్రస్తుతం తెలుగులో ఒక చిత్రం చేస్తున్నానని, భవిష్యత్‌లో మరిన్ని తెలుగుచిత్రాల్లో చేయాలన్న ఉత్సాహంతో ఉన్నానన్నారు.

ఫెన్సింగ్ పోటీలకు ఎన్టీఆర్ వర్సిటీ జట్టు ఎంపిక రేపు

విజయవాడ స్పోర్ట్స్, జనవరి 1: ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు అమృత్‌సర్‌లోని గురునానక్ దేవ్ వర్సిటీలో నిర్వహించనున్న ఆలిండియా అంతర్ విశ్వ విద్యాలయాల పురుషుల ఫెన్సింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు పాల్గొనే ఎన్టీఆర్ హెల్త్ అండ్ సైన్స్ వర్సిటీ జట్టును హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఈ నెల 3న ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ వర్సిటి స్పోర్ట్స్ బోర్డు సెక్రటరి ఇ.త్రిమూర్తి సోమవారం పత్రికా ప్రకటనలో తెలిపారు.

ఆంధ్ర, తెలంగాణ లోని ఎన్టీఆర్ వర్సిటీకి అనుబంధంగా ఉన్న అన్ని ఎన్టీఆర్ మెడికల్ కళాశాల నుంచి ఎంపికల్లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు 3న ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కళాశాలోని ఫిజికల్ డైరెక్టర్ వద్ద హాజరుకావాలని ఆయన కోరారు.

రంగస్థలం రుణం తీర్చుకోవాలనే

» సినీ నటుడు ఉప్పులూరి సుబ్బరాయశర్మ



కబీరుదాస్‌ను సత్కరిస్తున్న సుబ్బరాయశర్మ

విజయవాడ కల్చరల్, జనవరి 1: రంగస్థలం రుణం తీర్చుకోవడానికి ఏదోకటి చేయాలనే ఉద్దేశంతోనే మహతీ క్రియేషన్స్ ఏర్పాటు చేశామని ప్రముఖ సినీనటుడు ఉప్పులూరి సుబ్బరాయశర్మ అన్నారు.

మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో సోమవారం మహతీ క్రియేషన్స్, రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి సంయుక్త ఆధ్వర్యంలో సాంఘిక నాటికోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రముఖ రంగస్థల నటుడు, దర్శకుడు చింతా కబీర్‌దాస్‌ను ఘనంగా సత్కరించారు. ఈ వేదికపై సుబ్బరాయశర్మ మాట్లాడుతూ నన్ను పోషించిన రంగ స్థలానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది నాటిక పరిషత్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నానన్నారు. నాలుగు సాంఘిక నాటికలు, ఒక కామెడీ, మహిళా, బాలల నాటికను పరిచయం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్.దీక్షిత్, నాగ భూషణశర్మ, పాండురంగారావు, మాడుగుల రామకృష్ణలు పాల్గొన్నారు.

సందేశాత్మకంగా నాటికలు...

మొదటి రోజు కొండెవరంకు చెందిన మణికంఠ ఆర్ట్స్ సంస్థ ప్రదర్శించిన "బంధాల బరువెంత" నాటిక సందేశాత్మకంగా సాగింది. జాస్తి రమాదేవి మూల కథకు చెలికాని వెంకట్రావు దర్శకత్వం ప్రేక్షకుల ప్రశంసలందుకుంది. రెండవ నాటిక న్యూఢిల్లీకి చెందిన లలిత కళావాహిని సంస్థ ప్రదర్శించిన "సారీ రాంగ్ నంబర్" అచ్చంగా మహిళలు మాత్రమే ప్రదర్శించిన ఈ నాటిక ప్రత్యేకంగా నిలిచింది.




రిబ్బన్ కట్ చేస్తున్న శాప్ వైస్ ఛైర్మన్ బంగార్రాజు, అరుణ్‌కుమార్



ప్రాక్టీసింగ్ వికెట్స్‌ను ప్రారంభిస్తున్న ఎంఎస్‌కె ప్రసాద్

ఆనందోత్సాహాల మధ్య ఏసీఏ క్రికెట్ నెట్స్ ప్రారంభం

విజయవాడ స్పోర్ట్స్, జనవరి 1: నూతన సంవత్సర ఆరంభంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ క్రికెట్ ప్రాక్టీస్ నెట్స్‌ను ఆనందోత్సాహాల మధ్య, బీసీసీఐ సీనియర్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ ఎంఎస్‌కె ప్రసాద్, శాప్ వైస్ ఛైర్మన్ బంగార్రాజు ప్రారంభించారు. వికెట్స్‌ను బీసీసీఐ సీనియర్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ ఎంఎస్‌కె ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మొత్తం ఎనిమిది స్ట్రిప్‌లను ప్రారంభించి, వినియోగానికి అందుబాటులో ఉన్నట్లుగా ప్రకటించారు. కృష్ణా డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ఆటగాళ్లు ఓపెన్ ఎయిర్ ఫిట్‌నెస్ ఎక్విప్‌మెంట్‌ను వినియోగించటం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌కె ప్రసాద్, బంగార్రాజు కలిసి కేక్‌కట్ చేసి ఆటగాళ్లకు అందించారు.

పున్నమి ఘాట్‌లో విద్యుత్ కాంతులు



ఇంతకు ముందు నగర వాసులకు వినోదాన్ని ఇచ్చే సాధనం ఒక్క సినిమాలే. ప్రస్తుత రాజధాని నేపథ్యంలో నగరం రూపురేఖలే మారిపోతున్నాయి. సాయంత్రం అయ్యేసరికి చక్కని ఆహ్లాదాన్ని పంచేందుకు కృష్ణా తీరం వేదిక అయింది. భవానీ ఐలాండ్‌తోపాటు ఫుడ్ పార్కులకు ప్రాధాన్యత పెరిగింది. పున్నమిఘాట్‌లో ఈవెంట్స్ నిర్వహించడంతో సందడి నెలకొంది. విద్యుత్ కాంతులతో పున్నమిఘాట్ సందర్శకులతో కళకళలాడుతోన్న చిత్రం.

-ఆంధ్రజ్యోతి, విజయవాడ

గన్నవరం
నియోజకవర్గం

• గన్నవరం • బాపులపాడు • ఉంగుటూరు • విజయవాడ రూరల్

వనం మనంలో మూడు వేల మొక్కలు

హనుమాన్‌జంక్షన్ రూరల్ జనవరి 1: వనం మనం కార్యక్రమంలో భాగంగా బాపులపాడు మండలంలోని పలు గ్రామాల్లో మొక్కలు నాటడానికి మండలానికి మూడు వేల మొక్కలు వచ్చినట్లు వెలుగు ఏపీఎం గురవయ్య తెలిపారు. గత నవంబరు మాసంలో నిర్వహించిన వనం మనం కార్యక్రమంలో మండలంలో నాటిన మొక్కలు కొన్ని చోట్ల చనిపోయాయి. వాటి స్థానంలో తిరగి నాటడంతో పాటు మొక్కలు నాటని ప్రాంతాల్లో కొత్తగా నాటడానికి మొక్కలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆయా గ్రామాలకు అవసరమైన మొక్కలను పంపించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

వార్తలు


దుప్పట్లు పంచిపెడుతున్న విద్యార్థిని

పేదలకు దుప్పట్ల పంపిణీ

తేలప్రోలు(ఉంగుటూరు) జనవరి 1: నూతన సంవంత్సరం సందర్బంగా ఉషారామ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లోని ఎస్ఎస్ఎస్ విద్యార్థిని, విద్యార్థులు పేదలకు దుప్పట్లు, బ్రెడ్‌లను పంచి పెట్టారు. ఆదివారం రాత్రి, సోమవారం ఉదయం గన్నవరం, రామవరప్పాడు, బెంజికంపెని, పడమట, పెద అవుటపల్లి ప్రాంతాల్లో వీధుల్లో నిద్రిస్తున్న 150 మందికి దుప్పట్లు, బ్రెడ్‌లు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకేఎస్‌వీ ప్రసాద్, డైరెక్టర్ డాక్టర్ కె.రాజశేఖరరావు విద్యార్థులను అభినందించారు.

నేటి నుంచి జన్మభూమి

ఉంగుటూరు, జనవరి 1: మండలంలో ఇందుపల్లి, ఆముదాలపల్లి, వేమండా, నాగవరప్పాడు గ్రామాల్లో మంగళవారం ఐదో విడత జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. విలేకరుల సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామల వారు పంచాయతీ కార్యాలయాల వద్ద జరిగే గ్రామ సభల్లో తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.


యూటీఎఫ్ డైరీ ఆవిష్కరిస్తున్న ఎంఈవో మార్గరెట్

యూటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

గన్నవరం జనవరి 1: స్థానిక మండల వనరుల కేంద్రంలో సోమవారం యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఎంఈవో మార్గరెట్ ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి విశేష కృషిచేస్తున్న యూటీఎఫ్ సంఘాన్ని అభినందించారు. సంఘ నాయకులు దాసరి నవభారతి, మరీదు వరప్రసాద్, దాసరి శివప్రసాద్, జ్ఞానానందం, శంకర్రావు, పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

విజయవాడ రూరల్, జనవరి 1: విజయవాడ రూరల్ మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. కమిటీ గౌరవాధ్యక్షుడుగా పరసా శిఖామణి (సాక్షి), అధ్యక్షుడుగా మామిళ్ల ఫణికుమార్ (విశాలాంధ్ర), ప్రధాన కార్యదర్శిగా ఇంద్రగంటి గోపీకృష్ణ (ఆంధ్రప్రభ) ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా దాసరి కామేశ్వరరావు (ఆంధ్రజ్యోతి), సాయి (ఈటీవీ)తోపాటు మరో ముగ్గురిని ఎన్నుకున్నారు.

పెరికీడు వంతెనకు కాలం చెల్లు

» ఎంఎన్‌కే రహదారి విస్తరణలో కనుమరుగు » నౌకాయానానికి వీలుగా కొత్తరూపం » ఇప్పటికీ చెక్కుచెదరని 150 ఏళ్ల వంతెన

హనుమాన్ జంక్షన్ రూరల్ జనవరి 1: మచిలీపట్నం - నూజివీడు -కల్లూరు (ఎంఎన్‌కే) రహదారిపై బాపులపాడు మండలం పెరికీడు వద్ద ఏలూరు కాలువపై బ్రిటీషు కాలం నాటి పురాతన వంతెన కాలగర్భంలో కలిసిపోనుంది.మచిలీపట్నం -నూజివీడు -విస్సన్నపేట -కల్లూరు వరకు రహదారిని విస్తరించే పనిలో భాగంగా ఈ వంతెన రూపం మారబోతోంది. ఏలూరు కాలువపై నూజివీడు, విస్సన్నపేట, మైలవరం ప్రాంత సుగాలీలు తమ పశువుల మేత కోసం ఈ వంతెన నిర్మించినట్లు కథనం బ్రిటీష్ కాలంలోనే (1876)లో ఈ వంతెన నిర్మాణం జరిగినట్లు పెద్ద తరం వాళ్లు చెబుతున్నారు. దాదాపు 150 ఏళ్ల చరిత్ర కలిగిన ఈవంతెనను లంబాడీలు వంతెనగా గతంలో పిలిచేవారు. మెట్ట ప్రాంతంలోని లంబాడీలు ఎక్కువగా ఆవుల మంద మీదే జీవనాధారం సాగించేవారు. మగాణి ప్రాంతానికి ఆవుల మందను తోలుకెళ్లి వాటికి మేతతో పాటు మందను కాపించినందుకు రైతులు కూడా కొంత మొత్తాన్ని ముట్టుచెప్పేవారు. ఆ రకంగా లంబాడీలు తమ ఆవుల మందను కాలువ దాటించి వెల్లడానికి చాలా ఇబ్బంది పడేవారట. చివరికి లంబాడీలంత కలిసి తమను పెంచి పోషించే ఆవుకు దమిడీ చొప్పున డబ్బులు పోగుచేసి ఈ వంతెన నిర్మాణం చేసినట్లు కథనం. ఇప్పటికీ ఈ వంతెన చెక్కుచెదరలేదు. కానీ గత 10 ఏళ్ల క్రితం ఇప్పటి తెలంగాణా ప్రాంతానికి చెందిన ఓ పర్రిశమకు అవసరమైన అతి బరువైన భారీ బాయిలర్ యంత్రాన్ని ఈ వంతెన మీదుగా రవాణా చేయడానికి జంకారు. ఆ సమయంలో వంతెనకు ఇబ్బంది కలగకుండా ఇనుప దూలాలు దన్నుగా పెట్టి యంత్నాన్ని తరలించారు. అయినా చెక్కుచెదరలేదు. అలాంటి వంతెన కాలగర్భంలో కలిసిపోనుంది.


150 ఏళ్ల అయినా చెక్కుచెదరని పెరికీడు వంతెన

ప్రారంభమైన విస్తరణ పనులు

మచిలీపట్నం -నూజివీడు- కల్లూరు రహదారి (82 కి.మీ) విస్తరణ పనులను 2011లో మొదలు పెట్టారు. ఇప్టటికీ కొనసాగుతున్నాయి. హనుమాన్‌జంక్షన్ -విస్సన్నపేట రహదారి విస్తరణ పనులు దాదాపు పూర్తికావచ్చాయి. హనుమాన్‌జంక్షన్ - పెడన మధ్య రహదారి పనులు ముమ్మురంగా సాగుతున్నాయి. హనుమాన్‌జంక్షన్ సమీపంలో ఏలూరు కాలువపై ఉన్న పెరికీడు వంతెన రూపాన్ని మార్చాలని చూస్తున్నారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో కాకినాడ నుంచి విజయవాడకు జలరవాణా మార్గాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ముందుకు తెచ్చింది. దానికి అనుగుణంగా ఈవంతెన నిర్మాణం జరపాలని ఇండియన్ వాటర్ వే అథారిటి సూచన చేసినట్లు సమాచారం . ఇపుడున్న వంతెన కేవలం 7మీటర్ల వెడల్పు ఉంది. దీనిని 12 మీటర్లు వెడల్పు చేయడంతో పాటు వంతెన కింది భాగం నౌకాయానానికి వీలుగా వెడల్పు చేయాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. రహదారి నిర్మాణం ఈ యేడాది ఆగష్టు నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో రోడ్ల అభివృద్ధి సంస్థ తీవ్ర కృషిచేస్తోంది. అందులో భాగంగానే పెరికీడు వంతెను కూడా భవిష్యత్తు జల రవాణాకు వీలుగా వాటర్ వే అథారిటి ఇచ్చే మార్గదర్శకాలను బట్టి వంతెన నిర్మాణం చేయాలనే ఆలోచనతో ఉన్నారు. చరిత్రకు సాక్షి భూతంగా నిలిచిన ఈ వంతెనకు కాలం చెల్లనుంది.

జనసేన పార్టీ స్థూపం ఆవిష్కరణ

నున్న (విజయవాడ రూరల్), జనవరి 1: నున్నలో జనసేన పార్టీ స్థూపాన్ని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు పోతిన వెంకట మహేష్ ఆదివారం ఆవిష్కరించారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తొలి సభ్యత్వాన్ని స్వీకరించటంతో, గ్రామంలో పార్టీ ఏర్పాటు దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగానే స్థానిక నున్న హైస్కూల్ సెంటర్‌లో జనసేన అభిమానులు పార్టీ స్థూపాన్ని నిర్మించారు. అంతకుముందు జనసేన యువకులు గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మహేష్ మాట్లాడుతూ, రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కోసం గ్రామాల్లో యువత పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవాలని ఆయన కోరారు కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు యాలాల వెంకట్రావు, బట్టా శ్రీనివాసరావు, గాజులపల్లి కోటేశ్వరరావు, కోడే నాగరాజు, కోలా గణేష్, పల్నాటి శ్రీనివాసరావు, చింతా దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

జంక్షన్‌లో అగ్నిప్రమాదం

హనుమాన్‌జంక్షన్, జనవరి 1: స్థానిక విజయవాడ రోడ్డులోని కాకాని కల్యాణమండపం ఎదురుగావున్న పాత ఇనుపసామాన్లషాపు ఆదివారం అర్ధరాత్రి అగ్నికి ఆహుతైంది. కొంతమంది వ్యక్తులు మద్యంసేవించి, సిగిరెట్లు కాల్చి అక్కడే పడవేయడంతో అందులోవున్న సామాగ్రికి నిప్పు అంటుకుని మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపకసిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. దుకాణంలోవున్న అట్టలు, అల్యూమినియం తీగలు, ఇతర సామాగ్రి కాలిపోవడంతో రూ.2లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని చెప్తున్నారు.

కొనసాగుతున్న ఆత్మగౌరవ దీక్షలు

హనుమాన్‌జంక్షన్, జనవరి 1: ఆత్మగౌరవదీక్షలు హనుమాన్‌జంక్షన్‌లో సోమవారం 14వ రోజుకు చేరుకున్నాయి. సర్పంచ్ కాకాని అరుణ ఆధ్వర్యంలో మహిళలు బాపులపాడులోని ఇంటింటికి తిరిగి మహిళలకు బొట్టుపెట్టి ఆత్మగౌరవదీక్షలకు ఆహ్వానించారు. స్వచ్ఛకృష్ణ కోసం చేస్తున్న ఈ దీక్షలో ప్రతిఒక్కరూ పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అరుణ కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కలపాల లక్ష్మి, గంధం నారాయణ, ముత్యాల సువర్ణరాజు, సయ్యద్ షకీల్, గుమ్మడి శేషగిరిరావు, కడవకొల్లు నాగరాజు, గొట్టాపు వాసు, గారపాటి విజయలక్ష్మి, కొల్లి శ్రీను, తాడిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.


ఆత్మగౌరవదీక్షలో పాల్గొన్న సర్పంచ్ కాకాని అరుణ తదితరులు

ఎ.సీతారాంపురంలో వైసీపీ కార్యాలయం

హనువూన్‌జంక్షన్ రూరల్ జనవరి1: బాపులపాడు మండలం ఏ.సీతారాంపురంలో వైసీపీ పార్టీ కార్యాలయాన్ని నూతనంగా ఏర్పాటు చేశారు. ఆ పార్టీ రాజకీయ సలహా కమిటీ సభ్యులు దుట్టా రామచంద్రరావు సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గం సమన్వయ కర్త యార్లగడ్డ వెంకటరావు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వింత శంకర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు కైలే జ్ఞానమణి, ఎండి గౌసాని, రామిశెట్టి వెంకటేశ్వరరావు, కోడెబోయిన బాబి, ఎంపీటీసీ సభ్యులు పామర్తి రామకోటయ్య, వాసు రెడ్డి, నాని, జక్కాచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.


కేకు కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న యార్లగడ్డ వెంకటరావు, దుట్టా, తదితరులు

224 కొత్త రేషన్ కార్డులు సిద్ధం

బాపులపాడు తహసీల్దార్ గోపాలకృష్ణ

హనువూన్‌జంక్షన్ రూరల్ జనవరి 1: మండలంలో ఇప్పటి వరకు రేషన్‌కార్డులేని వారికి కొత్తగా 224 మందికి రేషన్ కార్డులు మంజూరు అయినట్లు బాపులపాడు తహసీల్దార్ కె.గోపాలకృష్ణ తెలిపారు. మంగళవారం నుంచి బాపులపాడు మండలంలో జరగనున్న జన్మభూమి గ్రామ సభలో లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. చేర్పులు, మార్పుల కోసం పెట్టుకున్న వారికి ఇంకా కార్డులు రాలేదని ఆయన చెప్పారు.

కొత్త పింఛన్లు లేవు: రేషన్‌కార్డులతో పాటు పింఛన్లు కూడా జన్మభూమి గ్రామ సభలో ఇస్తారని అశపడ్డారు. కాని ఈసారి కొత్త పింఛన్లు పంపిణీ లేదని తెలిసింది. మండలంలో 1550 మంది అర్హులైన వారి ధరఖాస్తులు ఆన్‌లైన్‌లో పెట్టి ఉన్నాయి. జన్మభూమి సభల్లో వస్తాయని అర్హులు ఆశగా ఎదురు చూస్తేన్నారు. మండల స్థాయి అధికారులకు ఈ విషయంపై ఎటువంటి ఆదేశాలు రాలేదని అధికారులు పేర్కొంటున్నారు.

నేటి నుంచి వీరవల్లిలో బాలుర ఆటల పోటీలు

హనుమాన్‌జంక్షన్ రూరల్ జనవరి1: బాపులపాడు మండల స్థాయి బాలుర ఆటల పోటీలను వీరవల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నుంచి రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంవిఎల్ నరశింహారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈపోటీలు గన్నవరం ఎమ్మెల్యే వంశీ ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

నేడు జన్మభూమి గ్రామ సభలివే

హనుమాన్‌జంక్షన్ రూరల్ జనవరి1: ఐదో విడత జన్మభూమి గ్రామ సభల్లో భాగంగా మంగళవారం ఉదయం బాపులపాడు మండలంలో ఎంపీడీవో ఆర్.కేశవరెడ్డి నాయకత్వంలో మల్లవల్లి, రేమల్లె తహసీల్దార్ కె.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో మడిచర్ల, కొత్తపల్లి గ్రామాల్లో జన్మభూమి సభలు జరగనున్నాయి.

గన్నవరం నియోజకవర్గం

• గన్నవరం • బాపులపాడు • ఉంగుటూరు • విజయవాడ రూరల్

కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకురావాలి

కొండపావులూరు(గన్నవరం) జనవరి 1: కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు యువతరం కృషి చేయాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ అన్నారు. కొండపావులూరుకు చెందిన న్యాయవాది జెట్టి రవికుమార్ ఆధ్వర్యంలో 30 మంది యువకులు కాం గ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. నూతన సంవత్సర కేక్ కట్ చేసి వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మ శ్రీ మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కిసాన్‌సెల్ రాష్ట్ర కన్వీనర్ కొమ్మినేని మల్లికార్జునరావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి ప్రదీప్ పాల్గొన్నారు.

వార్తలు



తోట వెంకయ్యను సన్మానిస్తున్న సంఘస్తులు

క్రీస్తుమార్గంలో నడిస్తే శుభాలు

సావరగూడెం(గన్నవరం): క్రీస్తు మార్గంలో నడిచిన వారికి సకల శుభాలు కలుగుతాయని పాస్టర్ మల్లెల పరమేశ్వరరావు అన్నారు. సావరగూడెంలో పునః నిర్మాణ చేసిన చర్చిని సోమవారం ప్రారంభించారు. గన్నవరం దస్తావేజు లేఖరుల సంఘం గౌరవ అధ్యక్షులు తోట వెంకయ్య రూ.36వేలు అందజేశారు. పాస్టర్ మాట్లాడుతూ చర్చి నిర్మాణాలకు సహకారం అందించిన దాతల దాతృత్వం మరిచిపోలేదన్నారు. దాత వెంకయ్యను ఘనంగా సన్మానించారు. పాస్టర్ బాబు, పామర్తి మాధవ, వసంత్‌కుమార్, ఆనందకుమార్, సంఘస్తులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

హనుమాన్‌జంక్షన్, జనవరి 1: వైసీపీ రాజకీయ సలహాకమిటీ ప్రతినిధి - డాక్టర్ దుట్టా రామచంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు. జడ్పీటీసీ కైలే జ్ఞానమణి, నక్కా గాంధీ, అడపా అంజిబాబు, దుట్టా శివనారాయణ, కొడెబోయిన బాబి, వేగిరెడ్డి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అభయాంజనేయస్వామి దేవాలయం భక్తులతో కిక్కిరిసింది.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

హనుమాన్‌జంక్షన్, జనవరి 1: హనుమాన్‌జంక్షన్‌లో 16వ నంబర్ జాతీయరహదారిపై తనిఖీలు నిర్వహించిన పోలీసులకు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఆరుగురు పట్టుబడ్డారు. వీరిని ద్విచక్రవాహనాలతో సహా అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎస్సై వి.సతీష్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు జరిగాయి.

జన్మభూమి సభను విజయవంతం చేయండి

హనుమాన్‌జంక్షన్, జనవరి 1: బాపులపాడు మండలంలో మంగళవారం నుంచి ప్రారంభం కానున్న జన్మభూమి -మావూరు గ్రామసభలను విజయవంతం చేయాలని ఎంపీపీ తుమ్మల కోమలి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఈ ఏడాది ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి గ్రామసభల్లో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. పదిరోజుల పాటు ప్రతి గ్రామంలోనూ ఈ సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోమలి కోరారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న బసవరావు, జడ్పీటీసీ లక్ష్మీదుర్గ



వైసీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న వెంకట్రావ్

వెంకయ్యనాయుడుకి వంశీ శుభాకాంక్షలు

గన్నవరం డిసెంబర్1:ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడును కలసి ఎమ్మెల్యే వంశీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి చేస్తున్న కృషిని ప్రశంసించారు.

సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలి

» ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వంశీ » నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకలు

గన్నవరం, జనవరి 1: ఈ ఏడాది అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ ఆకాంక్షించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నూతన సంవత్సర వేడుక లను ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు, అధికారులు, అభిమానులు తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు ఎమ్మెల్యే వంశీకి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఎమ్మెల్యే కార్యాలయం కిటకిటలాడింది. పండితులు వేద మంత్రాలతో పూజలు చేశారు. పాస్టర్లు ప్రార్థనలు చేసి అభివృద్ధికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అందరి సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు పోతున్నట్లు చెప్పారు. టీడీపీ మండల అధ్యక్షులు పడమట సురేష్, ఏఎంసీ చైర్మన్ పొట్లూరి బసవరావు, ఎంపీపీ పత్రా కవిత, జడ్పీటీసీ మరీదు లక్ష్మీదుర్గ, వైస్‌ఎంపీపీ గొంది వరదామయ్య, టీడీపీ జిల్లా కార్యదర్శి మేచినేని బాబు, కనగాల ప్రసాద్, ఎస్కే ఎంఎంఎ కలాం, బండ్లమూడి ఆంజనేయ ప్రసాద్, ఎంపీడీవో వై.ఇందిరా ప్రియదర్శిని, తహసీల్దారు ఎం.మాధురి, తదితర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో...

బీజేపీ కార్యాలయంలో జరిగిన వేడుకలలో కేక్‌ను పార్టీ జిల్లా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి కట్ చేశారు. జిల్లా కార్యదర్శి నాదిండ్ల మోహన్, జమ్ముల శ్యాం కిషోర్, నెరుసు శ్రీనివాస్, కానూరు శేషు మాధవి పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో..

వైసీపీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకట్రావు కేక్ కట్ చేశారు. పార్టీ నాయకులు దుట్టా రవి శంకర్, కోటగిరి వర ప్రసాద్, కె.గోపాలరావు, కొడె బోయిన బాబి, యార్కరెడ్డి నాగిరెడ్డి, తుల్లిమిల్లి రూన్సీ, సర్పంచ్‌లు ప్రవీణ్‌కుమార్, రఘుబాబు, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ ఆధ్వర్యంలో...

రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో ఆర్డీవో చెరుకూరి రంగయ్య కేక్ కట్ చేశారు. తహసీల్దారు ఎం.మాధురీ, వీఆర్వోలు రఘురామ ప్రసాద్, అట్లూరి సునీల్, లోకేష్, సుబ్బారావు పాల్గొన్నారు.

జడ్పీటీసీ నివాసంలో...

జడ్పీటీసీ మరీదు లక్ష్మీదుర్గను మండల స్థాయి అధికారులు కలసి పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవో వై.ఇందిరా ప్రియదర్శిని, ఎంఈవో బీజీ మార్గరెట్, కార్యదర్శులు వౌనిక, వెంకటేశ్వరమ్మ, విజయకుమారి, సాయిబాబు, సాంబశివరావు, పాల్గొన్నారు.

గొడపేటలో...

స్థానిక గొడపేటలో ఎంపీటీసీల సంఘం జిల్లా కార్యదర్శి పడమట రంగారావు ఆధ్వర్యంలో 42కేజీల కేక్‌ను కట్ చేసి పంచి పెట్టారు. చర్చిల్లో, ఆలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు, పూజలు జరిగాయి.

వీరవల్లి సాయి బాబాగుడిలో పూజలు

హ నుమాన్‌జంక్షన్ రూరల్ జనవరి 1: బాపులపాడు మండలం వీరవల్లి సాయి మందిరంలో సోమవారం ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు మాచినేని రామచంద్రరావు కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మందిరం నిర్మాహక కమిటి సభ్యులు కొడెబోయిన బాబి, బొత్స నాగభూషణం, రావి రజని, లంక సరోజిని, అర్వపల్లి కస్తూరి గుత్తా నాగమణి, లింగమనేని రాణి తదితరులు పాల్గొన్నారు.



వేలేరులో నూతన సంవత్సర వేడుక నిర్వహిస్తున్న వేములపల్లి శ్రీనివాసరావు తదితరులు



పుట్టగుంట సతీష్‌కుమార్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న సినీ హాస్య నటుడు కిషోర్‌దాస్



షిర్డీసాయి నామస్మరణతో ఎనికేపాడు పురవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తున్న సాయి భక్తులు

బాపులపాడు మండలంలో...

బాపులపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తుమ్మల కోమలి కేక్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమెను స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీనాయకులు వీరమాచినేని సత్యప్రసాద్, యనమదల సుధాకర్,అల్లంశెట్టి శ్రీనివాసరావు, తుమ్మల ఉదయ్, చిరుమామిళ్లసూర్యం, మేడేపూడి రామ్మోహనరావు తదితరులు ఎంపీపీకి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ, వివిధ ప్రజాసంఘాల నేతలు, తహసీల్దార్ కె.గోపాలకృష్ణ, ఎంపీడీఓ ఆర్.కేశవరెడ్డిలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

వేలేరులో: బాపులపాడు మండలం వేలేరు పంచాయతీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీనేతలు వేములపల్లి శ్రీనివాసరావు, పాతూరి కొండలరావు, తదితర గ్రామ పెద్దల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. వేములపల్లి శ్రీనివాసరావుకేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

హనుమాన్‌జంక్షన్‌లో...

హనుమాన్‌జంక్షన్, జనవరి 1: హనుమాన్‌జంక్షన్‌లో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని తాకాయి. యువకులు ఆదివారం రాత్రి 12 గంటలకు టపాసులు పేల్చుతూ జంక్షన్‌సెంటర్లో సందడి చేశారు. జిల్లా లయన్స్‌నాయకుడు, పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్‌కుమార్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో సినీ హాస్యనటుడు కిషోర్‌దాస్ కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. శ్రవంతి ఛారిటబుల్‌ట్రస్ట్ కార్యాలయంలో చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించి, ఆదిత్య బదిరుల పాఠశాలకు రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ వి.శ్రీదేవి, కల్యాణ్‌చక్రవర్తి, స్వరాజ్యం, అశోక్‌బాబు, చిరుమామిళ్ల సూర్యనారాయణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్, కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో టీడీపీ నాయకులు వి.సత్యప్రసాద్, చెన్నుబోయిన శివయ్య, వేగిరెడ్డి పాపారావు, దయాల రాజేశ్వరరావు, యనమదల వెంకయ్యరావు, సిహెచ్ సూర్యనారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరు మండలంలో...

ఉంగుటూరు, జనవరి 1: నూతన సంవత్సర వేడుకలు ఉంగుటూరు మండలంలో ఘనంగా జరిగాయి. మహిళలు తమ ఇళ్లముందు రంగులతో ముగ్గులతో గడచిన సంవత్సరానికి వీడ్కోలు, నూతన సంవత్సరానికి స్వాగతాలు చెప్పారు. పలు గ్రామాల్లో యువకులు ఆదివారం రాత్రి 12 గంటలు దాటగానే నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. సోమవారం ఉదయం నూతన సంవత్సరం సందర్భంగా గ్రామాల్లోని చర్చిలు కిటకిలాడాయి. పెద అవుటపల్లి జోసఫ్ తంబి పుణ్యక్షేత్రంలో ఫాదర్ దేవదాసు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఓపీపీ గుదె ఇందిర సిబ్బందితో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఎస్సై సుబ్రమణ్యం, వైస్‌ఎంపీపీ ఆర్వేపల్లి సింహాచలం, ఆత్కూరు ఎన్టీఆర్ కాలనీలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.

భగవంతుని నామస్మరణే బంగారు భవిష్యత్

గుణదల: భగవంతుని నామస్మరణే బంగారు భవిష్యత్తుకు మార్గమని నాగ షట్టర్స్ అధినేత బొబ్బా బోగేశ్వరరావు అన్నారు. నూతన సంవత్సరం అందరి జీవితాల్లో శుభసూచికంగా నిలవాలని కోరుకుంటూ ఎనికేపాడులో షిర్డిసాయి సత్‌సంఘం సోమవారం నిర్వహించారు. ముందుగా షిర్డిసాయి వేషధారణలో ఉన్న వ్యక్తితో ఓంసాయి శ్రీసాయి జయ జయ సాయి అంటూ ఎనికేపాడు పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. బొబ్బా బోగేశ్వరరావు, కనకమహాలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన భజన అనంతరం అన్నసంతర్పణ చేశారు. గడచిన 24 సంవత్సరాలనుంచి జనవరి మాసం మొదటి రోజున షిర్డిసాయి సత్‌సంఘం నిర్వహించి అన్నసంతర్పణ చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

పెనమలూరు
నియోజకవర్గం

పెనమలూరు - కంకిపాడు - ఉయ్యూరు

సైకిల్‌పై శబరిమల యాత్రకు

కడవకొల్లు (ఉయ్యూరు), జనవరి 1: కడవకొల్లు పంచాయతీ వీరవల్లిమొఖాసాకు చెందిన మాదివాడ నాగరాజు సైకిల్‌పై సోమవారం శబరిమల యాత్రకు వెళ్లారు. స్థానిక శివాలయంలో ఇరుముడి కట్టించుకున్నారు ఉయ్యూరు నుంచి మరో ఇద్దరు యాత్రకు వెళ్లారు.



సంక్షిప్తం

కానూరు, తాడిగడపలో జన్మభూమి నేడు

కానూరు (పెనమలూరు రూరల్): జన్మభూమి - మన ఊరు కార్యక్రమాలు మంగళవారం ప్రారంభం కానున్నాయి. కానూరు పంచాయతీ కార్యాలయంలో ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం రెండు గంటలకు తాడిగడపలో నిర్వహించనున్నారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు అధ్యక్షత వహించనున్నారు.



వృద్ధుల ఆశ్రమానికి విరాళం

కానూరు (పెనమలూరు రూరల్), జనవరి 1: కానూరు వృద్ధుల ఆశ్రమానికి జవహర్ నవోదయ విద్యాలయం వలకుర్తి క్యాంపస్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయుల బృందం సోమవారం రూ.9,580 విరాళం అందజేశారు. వృద్ధాశ్రమ కార్యదర్శి కొడాలి వెంకటరత్నం అందుకున్నారు.

యువకుడిపై దాడి

కానూరు (పెనమలూరు), జనవరి 1: కానూరులో మద్యం తాగే విషయమై ఆదివారం అర్ధరాత్రి కొందరు యువకుల మధ్య ఘర్షణ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం కానూరుకు చెందిన నాగేంద్ర బాబు, పిన్నిబోయిన సాయిబాబు, నరేంద్రలు కలసి మద్యం తాగుతున్నారు. అదే ప్రాంతానికి చెందిన ఇట్టల శ్రీహరి వారి వద్దకు వెళ్లాడు. పిలవని పార్టీకి ఎందుకు వచ్చావని ఘర్షణపడి ముగ్గురు కలసి శ్రీహరిపై దాడి చేసి తల పగల కొట్టారు. బాధితుడిని ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేశారు.

వేర్వేరు ప్రమాదాల్లో కానిస్టేబుళ్లకు గాయాలు

తాడిగడప (పెనమలూరు), జనవరి 1: తాడిగడప వంద అడుగుల రోడ్డులో ఆదివారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ గాయపడ్డాడు. ఇద్దరు యువకులు మద్యం మత్తులో బైక్‌పై వేగంగా కారును ఢీకొని పక్కనే విధి నిర్వాహణలో ఉన్న కానిస్టేబుల్ ప్రకాష్‌ను ఢీ కొట్టారు. పోలీసులు కేసు నమోదు చేశారు. కానూరులో బైక్ ఢీకొని మహిళా కానిస్టేబుల్ ఎ.ఫ్రతిభ గాయాలయ్యాయి. విధులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా మద్యం మత్తులో ఉన్న యువకుడు ఢీ కొట్టాడు.


పోరంకిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్


ఎమ్మెల్సీ వైవీబీకి శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు


సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నేత వెలగపూడి శంకరబాబు

కొంగొత్త ఆశలతో..

- కొత్త వత్సరానికి స్వాగతం
- అంబరాన్ని తాకేలా సంబరాలు
- నేతలకు శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు, ప్రజలు

పోరంకి (పెనమలూరు), జనవరి 1: పోరంకి ఎమ్మెల్యే కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని సమర్థవంతంగా పాలిస్తున్నారన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామంటూ ప్రతి టీడీపీ కార్యకర్త ధైర్యంగా చెప్పుకోవచ్చున్నారు. కష్టపడే వారికి టీడీపీలో స్థానం ఉంటుందన్నారు. టీడీపీ నాయకులు వెలగపూడి శంకరబాబు, అనుమోలు ప్రభాకరావు, మంచినేని పరమేష్, దోనేపూడి రవికిరణ్, కోయా ఆనంద్ ప్రసాద్, మారుపూడి ధనకోటేశ్వరరావు, తోటకూర వెంకట సుబ్బారావు, సిద్ధిక్, కాటమరాజు తదితరులు పాల్గొన్నారు.

కానూరు (పెనమలూరు రూరల్), జనవరి 1: కానూరు మాజీ సర్పంచ్ అన్నే చిట్టిబాబు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. చిట్టిబాబు దంపతులను అభిమానులు గజమాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గతేడాది రూ.120 కోట్లతో అభివృద్ధి పనులు జరిపినందుకు సర్పంచ్ తుమ్మల సోమయ్య, పంచాయతీ కార్యదర్శి అప్పలనరసమ్మను చిట్టిబాబు అభినందించి సత్కరించారు. కాకాని సుబ్బరాజు, పర్వం వెంకటేశ్వరరావు, గుమ్మడి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. టీడీపీ గ్రామ అధ్యక్షుడు దోనేపూడి రవికిరణ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. సీనియర్ కార్యకర్త గద్దె వెంకటేశ్వరరావు కేక్ కట్ చేశారు. ఉప సర్పంచ్ లతీఫ్, ఎంపీటీసీ సభ్యులు బన్నీ, కణజం వెంకటేశ్వరరావు, వేగే పూర్ణచంద్రరావు, రమేష్, ఐనయతుల్లా, సిద్ధిఖ్, తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరు, జనవరి 1: నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ అన్నారు. పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు సోమవారం ఎమ్మెల్సీని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు వి.శ్రీనివాసరావు, అంజిబాబు తదితరులు ఉన్నారు. నగర పంచాయతీ ఛైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణను పలు పురు పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, ఉద్యోగులు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కంకిపాడు, జనవరి 1: మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీలు, కుల, మతాలకతీతంగా జరిగాయి. టీడీపీ జిల్లా నాయకుడు తుమ్మలపల్లి హరికృష్ణ ఎమ్మెల్యే బోడెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ జిల్లా కార్యదర్శి అన్నే ధనయ్య, కొణతం సుబ్రహ్మణ్యం, కొండవీటి శివయ్య, వడవల మధుసూదనరావు తదితరులు సోమవారం కేక్ కట్ చేశారు. ఏపీ ఎన్జీవోస్ కంకిపాడు యూనిట్ అధ్యక్షుడు పురుషోత్తమ రాజు, దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకున్నారు. సంఘం నాయకులు యలమంచిలి కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.


కానూరులో కేక్ కట్ చేస్తున్న అన్నే చిట్టిబాబు



కంకిపాడులో కేక్ కట్ చేస్తున్న టీడీపీ జిల్లా నేతలు తుమ్మలపల్లి హరికృష్ణ, అన్నే ధనయ్య


పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు, అమ్మవారిని అభిషేకిస్తున్న వాసుదేవానందగిరి స్వామీజీ

రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో విశిష్ట పూజలు

పెదపులిపాక (పెనమలూరు రూరల్), జనవరి 1: పెదపులిపాక లోని శ్రీ విజయ రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా సోమవారం విశిష్ట పూజలు చేశారు. ఆలయ వ్యవస్థాపకుడు వాసు దేవానందగిరి స్వామిజీ ఆధ్వర్యంలో మందలపర్తి సత్య శ్రీహరి బృందం శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ, లలితా సహస్ర నామ పారాయణ జరిపారు. అనంతరం అమ్మవారికి 500 కిలోల కుంకుమ, 500 కిలోల పసుపుతో అభిషేకం జరిపారు. కార్యక్రమాల్లో దాతలు పి.మోహనరావు, అనురాధ, అట్లూరి రామశేషయ్య, జొన్నలగడ్డ సురేష్‌బాబు, ఇంద్రాణి పాల్గొన్నారు. సమరసత సేవ ఫౌండేషన్ సభ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

అనుకూలంగా మినుము పైరు

ఉయ్యూరు, జనవరి 1: మండలంలో మినుము పైరు ఏపుగా పెరుగుతోంది. వరి కోతల అనంతరం రెండో పంటగా 12 హెక్టార్లకు పైగా మినుము, పెసర పంటను రైతులు సాగు చేస్తున్నారు. ముందుగా విత్తనాలు చల్లిన పొలాల్లో మొక్కలు పచ్చగా పెరుగుతూ నిగనిగలాడుతున్నాయి. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు పైరుకు అనుకూలంగా ఉండటంతో రోజుకో విధంగా పెరుగుతుంది.

కాగా పైరుకు ఏ విధమైన తెగుళ్లు, పురుగులు ఆశించకుండా రైతులు మందులు చల్లుతూ సస్యరక్షణ చర్యలు చేపట్టారు. ఈ ఏడాదైన మినుముకు మంచి ధర లభిస్తుం దేమోనన్న ఆశతో రైతులు పంట సాగు చేస్తున్నారు.


ఏపుగా పెరుగుతున్న మినుము పైరు

పెనమలూరు
నియోజకవర్గం

పెనమలూరు - కంకిపాడు - ఉయ్యూరు

నలందలో సంక్రాంతి సంబరాలు



ఈడుపుగల్లు, (కంకిపాడు) జనవరి 1: ఈడుపుగల్లు నలంద విద్యానికేతన్‌లో సోమవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఎంతగానో అలరించాయి. పాఠశాల కరస్పాండెంట్ విజయబాబు, ప్రిన్సిపాల్ పద్మలత పాల్గొన్నారు.

కేంద్రం పెట్టి ఆదుకోండి

▸▸ మినుములు కొనుగోలు చేయాలని రైతుల విజ్ఞప్తి ▸▸ పామర్రులో మూసివేతతో దిక్కుతోచని స్థితి

ఉయ్యూరు: మినుము ధర పతనమై కొనేవారులేక ఇళ్లలో పుచ్చుపట్టి పోతున్న నేపథ్యంలో ఉయ్యూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. ప్రస్తుత మార్కెట్‌లో క్వింటా మినుము ధర రూ.4 వేలు లోపే ఉండి కొనుగోలు చేసేవారు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత సీజన్ నుంచి ధర లేకపోవడంతో ఇంకా పెరుగుతుందన్న ఆశతో ఎదురు చూసిన రైతులు మరో రెండు నెలల్లో మినుము పంట చేతికొస్తున్న తరుణంలో చేసేది లేక ప్రభుత్వం వైపు వేయి కళ్లతో చూస్తూ తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

కొత్త మినుములు వస్తే పాతవాటిని కొనేవారుండరన్న భయంతో ఎంతకైనా అమ్ముకునేందుకు సిద్ధపడుతున్నారు. కొందరివద్ద రెండు సంవత్సరాల నాటి మినుములు కూడా అలాగే ఉన్నాయంటే ఆశ్చర్యం కలుగుతుంది. ప్రభుత్వం పామర్రులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం దూరం కావడంతో చాలా మంది మండల రైతులు తమ పంటను తీసుకెళ్లలేకపోయారు. ఇటీవల ఆ కేంద్రం కూడా మూసివేయడంతో రైతులకు ఏం చేయాలో పాలుపోని పరిస్థితి. ఉయ్యూరులో కొనుగోలు కేంద్రం ప్రారంభించి రైతుల కష్టాల నుంచి గట్టెక్కించాలని మండల రైతులు కోరుకుంటున్నారు.

కొనుగోలు కేంద్రం తెరచి ఆదుకోవాలి



ఉయ్యూరులో మినుము కొనుగోలు కేంద్రం తెరచి రైతులను ఆదుకోకపోతే తీవ్రంగా నష్టపోతారు. ఇళ్లలో మినుము బస్తా లు అలానే ఉంచుకుని మండలంలో ఎంతో మంది రైతులు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ధర తగ్గి కొనేవారు లేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఆదుకోవాలి.

- ఎస్.వెంకటనారాయణ, రైతు, కాటూరు

ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి



మినుము కొనే వారులేక ఇళ్లలో బస్తాల్లో నిల్వ ఉంచిన మినుములు పుచ్చుపట్టిపోతున్నాయి. వాటిని కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నాం. ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేసి కొనుగోలు చేయకపోతే ఆత్మహత్యలు తప్పని పరిస్థితి.

- ఎం.సుబ్బారావు, రైతు

కొనుగోలు కేంద్రం కోసం ఎదురుచూస్తున్నాం

ఉయ్యూరులో మినుములు కొనుగోలు కేంద్రం ఎప్పుడు ఏర్పాటు చేస్తారా అని రైతులు ఎదురుచూస్తున్నారు. ధరలేక సంవత్సరం నుంచి దాచి ఉంచిన మినుములు పుచ్చిపోతున్నాయి. వెంటనే కేంద్రం తెరచి కొనుగోలు ప్రారంభించాలి. **- ఎస్.సత్యప్రసాద్**



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

రాష్ట్రోపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

పోరంకి (పెనమలూరు), జనవరి 1: రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీడీపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తెలిపారు. పోరంకి ఎమ్మెల్యే కార్యాలయంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు రాజకీయాలకతీతంగా ఉండాలన్నారు.

ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలన్నారు. ఎంపీపీ బొర్రా కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు బొగ్గవరపు శ్రీనివాసరావు, సంఘ ప్రతినిధులు మండవ గౌరీప్రసాద్, పి.ఇమ్మానుయేలు, మండవ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మైనార్టీ సంఘం అధ్యక్షుడు ఫిజా

ట్రిపుల్ తలాక్ బిల్లు ఆమోదంతో ముస్లింలపై వివక్ష

గంగూరు (పెనమలూరు), జనవరి 1: ముస్లిం మైనార్టీల సంప్రదాయ హక్కులకు విఘాతం కలిగించే విధంగా మోదీ ప్రభుత్వం ట్రిపుల్ తలాక్ బిల్లును పార్లమెంటులో మూజువాణి ఓటుతో ఆమోదించి ముస్లింలపై వివక్ష చూపారని మైనార్టీ సంఘం అధ్యక్షుడు ఫిజా ఆరోపించారు. గంగూరు ముస్లిం మైనార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ట్రిపుల్ తలాక్ అంశాన్ని బీజేపీ తన రాజకీయ అవసరాలకు ఉపయోగిస్తుందన్నారు. దేశంలో దళితులు, ముస్లింలు, క్రైస్తవులపై దాడులు జరుగుతున్నా నియంత్రించ లేకపోతున్నారన్నారు. భవిష్యత్ లో మోదీకి ముస్లిం మైనార్టీలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. సంఘ సభ్యులు సలాఉద్దీన్, నూలిబాషా, షేక్ ఇమామ్ పాల్గొన్నారు.



డంపింగ్ యార్డులా కనిపిస్తున్న పాత నగర పంచాయతీ కార్యాలయ ఆవరణ

ఆవరణా..! డంపింగ్ యార్డా..?

ఉయ్యూరు, జనవరి 1: జిల్లా పరిషత్‌కు చెందిన పాత నగర పంచాయతీ కార్యాలయ ఆవరణ చెత్తకుప్పలతో డంపింగ్ యార్డును తలపిస్తోంది. ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్‌కు ఎదురుగా ప్రధాన రహదారి పక్కన ఈ భవనం ఆవరణలో పారిశుధ్య సిబ్బంది రోడ్డుపై చెత్త తీసుకువచ్చి పోస్తున్నారు. సంవత్సరాల తరబడి ఖాళీగా ఉన్న ఈ భవనం గురించి పట్టించుకునే వారులేక ఆవరణ అంతా చెత్తకుప్పలతో నిండి పరిసరప్రాంతాలవారికి దుర్గంధం వ్యాపిస్తుంది. పోసిన చెత్తను రోజులతరబడి ఎత్తకపోవడంతో ఆవరణ డంపింగ్‌యార్డులా తయారైంది.



నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇళ్ల ముంగిట రంగవల్లులు

కొత్త వత్సరానికి స్వాగతం

ఉయ్యూరు, జనవరి 1: పట్టణ, మండల గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం అర్ధరాత్రి ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ టపాసులు కాల్చి, కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. యువకులు, పెద్దలు తేడా లేకుండా కూడళ్లలో కేరింతలు కొడుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. రంగురంగుల రంవల్లులతో మహిళలు నూతన సంవత్సరానికి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

సంక్షిప్తం



ఆంజనేయస్వామికి అర్చనలు

ఉయ్యూరు, జనవరి 1: పట్టణంలోని కొత్త వంతెన సెంటర్ సమీపంలోని శ్రీ సువర్చలాంజనేయ స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి జరిగిన పూజల్లో భక్తులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన దేవాలయాలు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం ఉయ్యూరులో దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కొత్త సంవత్సరంలో దైవదర్శనంచేసుకునేందుకు శివాలయం, విష్ణాలయం, ఆంజనేయస్వామి ఆలయంతోపాటు షిర్డీసాయి బాబా మందిరానికి భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

ఉయ్యూరు, జనవరి 1: మద్యం తాగి వాహనాలు నడుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం రాత్రి పట్టణంలో పలుచోట్ల వాహనాలు నడుపుతున్న వారిని పరీక్షించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు. రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో అబ్దుల్ ఖుద్దూస్ గాయపడగా అతనిని ఆసుపత్రికి తరలించారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

గంగూరు (పెనమలూరు), జనవరి 1: గంగూరుకు చెందిన వంద మందికి పైగా వైసీపీ కార్యకర్తలు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సమక్షంలో సోమవారం టీడీపీలో చేరారు. ఆయన కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు ఇర్ఫాన్ బాషా అధ్యక్షత వహించారు. మాజీ సర్పంచ్ ప్యారీ లతీఫ్ నివాసం వద్ద పార్టీ జెండా ఎగురవేసి ప్రసంగించారు. టీడీపీ నాయకులు అనుమోలు ప్రభాకరరావు, తోటకూర సుబ్బారావు, కోయా ఆనంద్‌ప్రసాద్, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

పశ్చిమ నియోజకవర్గం

వన్‌టౌన్ - విద్యాధరపురం - చిట్టినగర్ -వించిపేట
పాత రాజరాజేశ్వరిపేట - కబేళా - భవానీపురం

నేడు జన్మభూమి జరిగే ప్రాంతాలివే..

విజయవాడ : జన్మభూమి- మాఊరు కార్యక్రమం మంగళవారం మొదలవుతుంది. మొదటి రోజు 27వ డివిజన్‌లోని భవానీపురం, మసీదు వద్ద ఉదయం 10 నుంచి 12గంటల వరకు కార్యక్రమం జరుగుతుంది. 28వ డివిజన్‌లోని హెచ్‌బీ కాలనీలో వీఎంసీ కల్యాణ మండపంలో మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తారు. నోడల్ అధికారి కె. కోటేశ్వరరావు పర్యవేక్షణలో టీమ్ లీడర్ ఎం. రవికుమార్. స్థానిక కార్పొరేటర్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

సంక్షిప్తం

నెట్‌బాల్‌లో 'వాణి' ప్రతిభ



గవర్నర్‌పేట, జనవరి 1 : వాణి ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో టెన్త్ విద్యార్థి జి. వెంకటరమణ, పూర్వ విద్యార్థి బి.నవీన్ ఏపీ నెట్‌బాల్ క్రీడాకారులుగా ఎంపికయ్యారు. ఈ నెల 2 నుంచి 5వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరిగే జాతీయ స్కూల్ నెట్‌బాల్ గేమ్ ఆడటానికి సోమవారం తరలివెళ్లారు. వీరిని పాఠశాల ఆవరణలో ఏపీ నెట్‌బాల్ ప్రధాన కార్యదర్శి బి. శివరామ్, స్కూల్ డైరెక్టర్ అంజూరు శేషుబాబు, హెచ్ఎం ఝాన్సీలక్ష్మి అభినందించారు. టూర్‌కు అవసరమైన డ్రెస్, నగదును పాఠశాల తరపున అందజేశారు.

పందేలు నిర్వహిస్తే చర్యలు

చిట్టినగర్ జనవరి 1 : కొత్తపేట పీఎస్ పరిధిలో కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ దుర్గారావు సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. సీపీ ఆదేశాలపై గతంలో కోడి పందేలు నిర్వహించిన వారిపై, కోళ్లకు కత్తుల కట్టే వారిపై నిఘా పెట్టామని, నిబంధనలు అతిక్రమించి పందేలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. తాడేపల్లి, జక్కంపూడిలో ప్రత్యేక పోలీసు బృందాల నిఘా ఉందని.. ప్రజలు సహకరించాలని కోరారు.

ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక డ్రైవ్



సత్యనారాయణపురం : నూతన సంవత్సరం వేళ పోకిరీల ఆటకట్టించడానికి మద్యం మత్తులో ప్రమాదాలు జరగకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌ను అరికట్టేందుకు బీఆర్టీఎస్‌రోడ్డులో సీఐ ఎం.సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. పలుచోట్ల ప్రత్యేక బారికేడ్లు ఏర్పాటు చేశారు. మద్యం తాగి, వేగంగా వాహనాలు నడుపుతున్న 15 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. 15 బైక్‌లు స్వాధీనం చేసుకొన్నారు. కొత్త సంవత్సర వేడుకలు జరుగుతున్న వేళ అల్లరి చేస్తున్న 50మందికి పైగా యువకులను అదుపులోకి తీసుకొని హెచ్చరించి పంపించారు. డ్రైవ్‌లో ఎస్సైలు గణేష్, రమేష్, అశోక్, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నో ఆశలతో.. కొత్తగా..

వన్‌టౌన్/చిట్టినగర్/వించిపేట/పాత ఆర్‌ఆర్‌పేట, జనవరి 1 : పాతబస్తీలో నూతన సంవత్సరం వేడుకలు ఆదివారం అర్ధరాత్రి ఘనంగా జరిగాయి. అర్ధరాత్రి 12 గంటల నుంచి యువత మోటార్ సైకిల్‌పై ర్యాలీలు చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ తన కార్యాలయంలో, మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జలీల్‌ఖాన్‌ను వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛాలు,

ఘనంగా నూతన వత్సర వేడుకలు

శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వెలంపల్లిని వైసీపీ కార్పోరేటర్లు, వివిధ వ్యాపార సంఘాల నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పాతబస్తీలో వివిధ చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

- పాతబస్తీలో సోమవారం నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచే పిల్లలు, యువకులు రోడ్లపై చేరి సందడి చేశారు. పలుచోట్ల బాణసంచా కాల్చి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ కేక్‌లు కట్ చేసి తినిపించుకున్నారు. యువతులు రకరకాల రంగుల ముగ్గులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.
- పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట, పెజ్జోనిపేట, పూర్ణానందంపేటలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.
- పాతబస్తీ కనకదుర్గనగర్‌లోని దుర్గామల్లేశ్వర ఆటో యూనియన్ ఆధ్వర్యాన నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి.

ప్రభుత్వ విప్ బుద్దా వెంకన్న కేక్ కట్ చేసి పంచారు. ఆయన మాట్లాడుతూ యూనియన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా కంద్రేగుల రవీంద్రను నియమించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ హరిబాబు, యూనియన్ అధ్యక్షుడు ఎల్.అప్పారావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

- 'పశ్చిమ'లో పలుచోట్ల నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. 36వ డివిజన్ పంపుల బావి వద్ద వైసీపీ నగర మైనార్టీ విభాగం అధ్యక్షుడు గౌస్ మొహీయుద్దీన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తొలుత కార్పొరేటర్ షేక్ బీజాన్‌బీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు ఏనుగుల సునీల్, అబ్దుల గని, కరీముల్లా, ఖాదర్ పాల్గొన్నారు.



కనకదుర్గనగర్‌లో జరిగిన వేడుకల్లో విప్ వెంకన్న



ఎమ్మెల్యే జలీల్‌ఖాన్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న వెస్ట్‌జోన్ ఏసీపీ రామకృష్ణ



వించిపేటలో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ బీజాన్‌బి



రంగురంగుల చిలకల ముగ్గు





చిట్టినగర్‌లోని వీధుల్లో రంగవల్లులు

క్లిక్.. పోస్ట్
Click.. Post

వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

స్పీడ్‌బ్రేకర్లు వేయాలి

జక్కంపూడి హౌసింగ్ కాలనీలోని 1వ బ్లాక్ నుంచి 50వ బ్లాక్ వరకు రోడ్డులో స్పీడ్‌బ్రేకర్లు లేకపోవడంతో వాహనచోదకులు అతి వేగంగా వస్తున్నారు. దీంతో రోడ్లు దాటుతున్న చిన్నారులకు ప్రమాదాలు జరుగుతున్నాయి.

- సారథి, స్థానికుడు

సమాధానం : ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తా. స్పీడ్ బేకర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటా.

- కె.కోటేశ్వరరావు, ఈఈ, సర్కిల్-1



ఆంధ్రజ్యోతి 5
విజయవాడ • మంగళవారం2 జనవరి 2018
www.andhrajyothy.com



నూతనంగా ఆలోచించారు

భవానీపురం, జనవరి 1 : నూతన సంవత్సరానికి ప్రతి ఒక్కరూ స్వాగతం పలికారు. భవానీపురంలోని స్నేహ అపార్ట్‌మెంట్ వాసులు మాత్రం వినూత్నంగా ఆలోచించి మొక్కలు నాటారు. ఆర్గనైజింగ్ సభ్యులు రజని, కృష్ణవేణి, ఈశ్వరి, దేవి, గిరిరామ ఈశ్వర్ మొక్కలు నాటి, చిన్నారులతో మొక్కలు నాటించారు. కార్పొరేటర్ రామయ్య వీరికి మొక్కలు, ట్రీగార్డ్స్ బహుమతిగా అందజేశారు.



గప్‌చుప్..

కొంతకాలం కిందట వరకు ఏ సెంటర్‌లో చూసినా బజ్జీలు, పునుగు బండ్లు కనిపించేవి. నోరూరించే వేడివేడి బజ్జీలు, పునుగులు ప్రీతిగా తినేవారు. కాలంతో ప్రజల అలవాట్లు మారుతున్నాయి. ఇప్పుడు ఎక్కడ చూసినా చాట్ బళ్లు కనపడుతున్నాయి. ఎర్రకట్ట రోడ్డులో, పాత ఆర్‌ఆర్‌పేట ర్యాంపు వద్ద ఈ బళ్లు ఎక్కువగా కనపడుతున్నాయి. అక్కడ యువత ఎక్కువగా గప్‌చుప్స్(పానీపూరి), సమోసా చాట్, కట్లెట్, పావుబాజీ తదితర పదార్థాలు తింటానికి ఆసక్తి చూపుతున్నారు. సాయంత్రమైతే ఎక్కువ మంది ఇక్కడకు చేరుతున్నారు.

-పాతరాజరాజేశ్వరి పేట

శ్మశానవాటిక అభివృద్ధిలో జాప్యం!

విద్యాధరపురం : స్థానిక హిందూ శ్మశాన వాటికలో అభివృద్ధి పనులు జాప్యమవుతున్నాయి. అభివృద్ధి పేరుతో ఆరు నెలలుగా మూసేయడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విద్యా ధరపురంలో సుమారు 70 ఏళ్ల కిందట 78 సెంట్ల స్థలంలో హిందూ శ్మశాన వాటికను ఏర్పాటు చేశారు. అయితే సుమారు 40 సెంట్లు ఆక్రమణకు గురైంది. ఈ వాటిక విద్యాధరపురం వాసులతో పాటు భవానీపురం, పాతబస్తీ, చిట్టినగర్, కొత్తపేట ప్రజలకు అందుబాటులో ఉంటుంది. కృష్ణానది కరకట్టను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడం కోసం 2015లో సంబంధిత అధికారులు శ్మశాన వాటికను తరలించడానికి ప్రయత్నించి మూసివేశారు. టీడీపీ మినహా మిగిలిన పార్టీల నేతలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. టీడీపీ అర్బన్ అధ్యక్షుడు బుద్దా వెంకన్న మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి వాటిక గేటును తెరిపించారు. తర్వాత దహన కార్యక్రమాలు యథావిధిగా జరిగాయి. అయితే ఆరు నెలల కిందట అభివృద్ధి పేరుతో గేట్లకు తాళాలు వేశారు. ఆ ప్రాంగణంలో నాలుగు పిల్లర్లతో శ్లాబ్ వేసిన అధికారులు తర్వాత ఎలాంటి పనులు చేపట్టలేదు. దీనిపై సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలిత లేదని స్థానికులు వాపోతున్నారు. విద్యాధర పురం, భవానీపురం, కబేళా తదితర ప్రాంతాల్లో ఎవరైనా మరణిస్తే ఆ మృతదేహాలను సింగ్‌నగర్, కృష్ణలంకకు తీసుకెళ్లాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరు నెలలుగా మూసివేయడంతో వాటికను తరలిస్తున్నారనే అనే అనుమానం వ్యక్తమవుతున్నట్లు పలువురు తెలిపారు.



విద్యాధరపురం శ్మశానవాటికలో శ్లాబ్ వేసిన తర్వాత సాగని పనులు

సమస్యలను పరిష్కరించుకోండి

వన్‌టౌన్, జనవరి 1 : నియోజకవర్గంలో మంగళవారం నుంచి జన్మభూమి- మా ఊరు కార్యక్రమం ప్రారంభమవుతోందని ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యలు పరిష్కరించుకోవాలని, వీటి కోసం దరఖాస్తులు అందజేయాలని సూచించారు. అర్హులకు పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయించడానికి కృషి చేస్తానని వివరించారు. సీఎం సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.

సరి చేయాలి



వించిపేట : నైజాంగేట్ మెయిన్ రోడ్డులో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ మ్యాన్‌హోల్ మూత కుంగింది. నిత్యం ఇటు రద్దీగా ఉంటుంది. మ్యాన్‌హోల్ మూత కుంగడంతో ప్రమాదకరంగా ఉంది. దగ్గరకు వచ్చే వరకు ఇది కనిపించడం లేదు. ఇటీవల ఓ వాహనచోదకుడు దీని వద్ద పడ్డాడు. అధికారులు స్పందించి మ్యాన్‌హోల్ మూతను సరిచేయాల్సి ఉంది.

రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు



రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేయిస్తున్న భక్తులు

చిట్టినగర్, జనవరి 1 : కొత్త సంవత్సరం సందర్భంగా పాతబస్తీలోని ఆలయాలు సోమవారం భక్తులతో కళకళలాడాయి. చనమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ ప్రాంతంలో విజయదుర్గ రామలింగేశ్వరస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో విజయదుర్గకు ప్రత్యేక పూజలు చేసి, రామలింగేశ్వరుడికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అర్చకుడు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రత్యేకంగా అమ్మవారిని, స్వామివారిని అలంకరించారు.



ప్రత్యేక అలంకారంలో కనకదుర్గమ్మ

వీఎంసీ కాలనీలో..

నూతన సంవత్సరం సందర్భంగా వీఎంసీ కాలనీ లోని కనకదుర్గమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు.

వైసీపీని మరింత బలోపేతం చేయండి



శ్రీనివాసరావును సత్కరిస్తున్న వెలంపల్లి శ్రీనివాసరావు ఇతర నేతలు

వన్‌టౌన్, జనవరి 1: వివిధ పదవులు పొందిన నేతలు పార్టీని మరింత బలోపేతం చేయాలని వైసీపీ నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆ పార్టీ సేవాదళ్ నగర అధ్యక్షుడిగా నియమితులైన అక్కిపెద్ది శ్రీనివాసరావు మంగళవారం పాతబస్తీలోని ఆ పార్టీ నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు ఆయన కార్యాలయంలో కలిశారు. శ్రీనవాసరావుకు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బట్టిపాటి సంధ్యారాణి, ఇతర నేతలు పాల్గొన్నారు.

పండ్లతో సాయి మందిరం అలంకరణ

సత్యనారాయణపురం : ముత్యాలంపాడు లోని సాయి మందిరాన్ని పండ్లతో అలంకరించారు. కొత్త సంవత్సరం సందర్భంగా వెయ్యికిలోల దానిమ్మ, కిస్మిస్, యాపిల్ వివిధ రకాల పండ్లతో పండ్లతో ముస్తాబు చేశారు. కార్యక్రమాలను కమిటీ గౌరవ అధ్యక్షుడు గౌతమ్‌రెడ్డి, అధ్యక్షుడు లక్ష్మణరావు, సహాయ కార్యదర్శి సత్యశ్రీహరి పర్యవేక్షించారు.



కారు ఢీకొని కార్మికుడికి గాయాలు

విద్యాధరపురం, జనవరి 1 : కారు ఢీకొనటంతో ముఠా కార్మికుడుకు తీవ్ర గాయాలైనట్లు సోమవారం భవానీపురం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం మహానాడు ప్రాంతంలో నివసిస్తున్న పిల్లి శ్రీనివాసరావు (33) భవానీపురంలో ముఠా పనులు చేస్తున్నాడు. ఇతను సాయంత్రం పనులు ముగించుకుని తన ద్విచక్ర వాహనంపై భవానీపురం నుంచి మహానాడుకు బయలుదేరాడు. విద్యాధరపురం కుమ్మరిపాలెం సెంటర్ వద్ద ఎదురుగా వేగంగా వచ్చిన కారు శ్రీనివాసరావును ఢీకొంది. ఈ ఘటనలో శ్రీనివాసరావుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు బాధితుడిని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా ప్రాంతానికెళ్లి, వివరాలు సేకరించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

దాతల సహకారంతో అభివృద్ధి



గుణదల : దాతల సహకారంతో దాసాంజనేయస్వామి ఆలయానికి సెంట్రల్ ఏసీ చేయించినట్లు ఈవో నూతక్కి వెంకట సాంబశివరావు తెలిపారు. ప్రకాష్ ఆర్ట్స్ అధినేత సుబ్బారావు, అతని స్నేహితుడు మోహనరావు ఆలయంలో సెంట్రల్ ఏసీ చేయించడానికి రూ.4లక్షలు ఖర్చుచేశారని చెప్పారు. నూతన సంవత్సరం కావడంతో సోమవారం.. భక్తులతో ఆలయం కిటకిటలాడింది.

మధ్య నియోజకవర్గం

గవర్నర్‌పేట - గాంధీనగర్ - సత్యనారాయణపురం - మధురానగర్
అజిత్‌సింగ్‌నగర్ - పాయకాపురం - హిమాయత్‌నగర్

నూతనంగా ఆలోచించారు



భవానీపురం, జనవరి 1 : నూతన సంవత్సరానికి ప్రతి ఒక్కరూ స్వాగతం పలికారు. భవానీపురంలోని స్నేహ అపార్ట్‌మెంట్ వాసులు మాత్రం వినూత్నంగా ఆలోచించి మొక్కలు నాటారు. ఆర్గనైజింగ్ సభ్యులు రజని, కృష్ణవేణి, ఈశ్వరి, దేవి, గిరిరామ ఈశ్వర్ మొక్కలు నాటి, చిన్నారులతో మొక్కలు నాటించారు. కార్పొరేటర్ రామయ్య వీరికి మొక్కలు, ట్రీగార్డ్స్ బహుమతిగా అందజేశారు.

సంక్షిప్తం

నెట్‌బాల్‌లో 'వాణి' ప్రతిభ



గవర్నర్‌పేట, జనవరి 1 : వాణి ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో టెన్త్ విద్యార్థి జి. వెంకటరమణ, పూర్వ విద్యార్థి బి.నవీన్ ఏపీ నెట్‌బాల్ క్రీడాకారులుగా ఎంపికయ్యారు. ఈ నెల 2 నుంచి 5వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరిగే జాతీయ స్కూల్ నెట్‌బాల్ గేమ్ ఆడటానికి సోమవారం తరలివెళ్లారు. వీరిని పాఠశాల ఆవరణలో ఏపీ నెట్‌బాల్ ప్రధాన కార్యదర్శి బి. శివరామ్, స్కూల్ డైరెక్టర్ అంజూరు శేషుబాబు, హెచ్‌ఎం ఝాన్సీలక్ష్మి అభినందించారు. టూర్‌కు అవసరమైన డ్రెస్, నగదును పాఠశాల తరఫున అందజేశారు.

ప్రమాదాలు జరగకుండా చర్యలు



సత్యనారాయణపురం : నూతన సంవత్సరం వేళ పోకిరీల ఆటకట్టించడానికి మద్యం మత్తులో ప్రమాదాలు జరగకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌ను అరికట్టేందుకు బీఆర్టీఎస్‌రోడ్డులో సీఐ ఎం.సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. పలుచోట్ల ప్రత్యేక బారికేడ్లు ఏర్పాటు చేశారు. మద్యం తాగి, వేగంగా వాహనాలు నడుపుతున్న 15 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. 15 బైక్‌లు స్వాధీనం చేసుకొన్నారు. కొత్త సంవత్సర వేడుకలు జరుగుతున్న వేళ అల్లరి చేస్తున్న 50మందికి పైగా యువకులను అదుపులోకి తీసుకొని హెచ్చరించి పంపించారు. డ్రైవ్‌లో ఎస్సైలు గణేష్, రమేష్, అశోక్, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయండి

వన్‌టౌన్, జనవరి 1 : వివిధ పదవులు పొందిన నేతలు పార్టీని మరింత బలోపేతం చేయాలని వైసీపీ నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆ పార్టీ సేవాదళ్ నగర అధ్యక్షుడిగా నియమితులైన అక్కిపెద్ది శ్రీనివాసరావు మంగళవారం పాతబస్తీలో వెలంపల్లిని ఆయన కార్యాలయంలో కలిశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంధ్యారాణి, ఇతర నేతలు పాల్గొన్నారు.

కొత్త ఆశలతో..



టీఎన్‌టీయూసీ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఉమా. ఇతర నేతలు

అజిత్‌సింగ్‌నగర్/సత్యనారాయణపురం/గుణదల/గాంధీనగర్ : కొత్త సంవత్సరం తమ జీవితాల్లో కోటి వెలుగులను నింపాలని కాంక్షిస్తూ ప్రజలు నూతన సంవత్సర వేడుకలను కోలాహలంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి సింగ్‌నగర్, పాయకాపురంలో ఎక్కడా చూసినా న్యూయర్ సందడి కనిపించింది. స్థానిక ఆలయాలు కిటకిటలాడాయి. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. అజిత్‌సింగ్‌నగర్ వడ్డెరకాలనీలో

›› ఘనంగా నూతన వత్సర వేడుకలు

గంగానమ్మ దేవస్థాన కమిటీ ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కేక్ కట్ చేశారు. ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని కాంక్షించారు. కార్పొరేటర్ ఎండీ కరీమున్నీసా, కంఠా రామానుజయ్య, ఎండీ రుహుల్లా తదితరులు పాల్గొన్నారు.

బాలభవన్‌లో..

నవజీవన్ బాలభవన్‌లో అంగన్‌వాడీ టీచర్లు ప్రభావతి, రమణ ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో 54వ డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ కరీమున్నీసా కేక్ కట్ చేశారు. పిల్లల మధ్యలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు టీఎన్‌టీయూసీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సంఘ అర్బన్ అధ్యక్షుడు గొట్టుముక్కల



వడ్డెర కాలనీలో జరిగిన వేడుకల్లో విష్ణు

రఘురామరాజు, ఇతర నేతలు పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన..

ఎంబీపీ స్టేడియంలో డీవైఎఫ్ఐ, వాకర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యాన నిర్వహించిన వేడుకల్లో సీపీఎం రాష్ట్ర నేత బాబూరావు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నేతలు రమణారావు, పీరు, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వాంబేకాలనీలో..

సీపీఎం ఆధ్వర్యాన నిర్వహించిన వేడుకల్లో బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షుడు రాజారత్నం, సీఐటీయూ సెంట్రల్ సిటీ అధ్యక్షుడు కరోతి దుర్గారావు, సీపీఎం డివిజన్ కార్యదర్శి షేక్ సుభానీ పాల్గొన్నారు.

అందరికీ మంచి జరగాలి

నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని సత్యనారాయణపురం సీఐ ఎం.సత్యనారాయణ అన్నారు. పోలీస్‌స్టేషన్‌లో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీఐ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎస్సైలు గణేష్, నరేష్ రైటర్ బావాజీ, సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్‌ఎన్‌పురం పీఎస్‌లో
కేక్ కోస్తున్న సీఐ సత్యనారాయణ

నూతన సంవత్సరంలో మరింత అభివృద్ధి

కొత్త సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసి ఐదో డివిజన్‌ను మోడల్‌గా మార్చాలని కోరుతూ ఐదవ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బొండా ఉమాను సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ ఇన్‌చార్జి వల్లభనేని సతీష్, కార్యదర్శి తోట పాండు ఆధ్వర్యాన కార్యకర్తలు ఎమ్మెల్యే ఉమాను కలిసి ఐదో డివిజన్ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక నేతలు డివిజన్ వాసులను కలుపుకుని పోవడంతో సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

సైనికుల్లా.. టీడీపీ కార్యకర్తలు

టీడీపీ పటిష్టతకు కార్యకర్తలు సైనికుల్లా పని చేస్తున్నారని ఆ పార్టీ అధికార ప్రతినిధి నవనీతం సాంబశివరావు తెలిపారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని సోమవారం ఆయన ఎమ్మెల్యే బొండా ఉమాను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రాభివృద్ధికి, సీఎం చంద్రబాబు అనేక కార్యక్రమాలు చేస్తున్నారని నవనీతం పేర్కొన్నారు.



ఎంబీపీ స్టేడియంలో కేక్ కట్ చేస్తున్న సీపీఎం రాష్ట్ర నేత బాబూరావు



నవజీవన్ బాలభవన్‌లో నూతన సంవత్సర వేడుకలు

పండ్లతో సాయి మందిరం అలంకరణ

సత్యనారాయణపురం : ముత్యాలంపాడులోని సాయి మందిరాన్ని పండ్లతో అలంకరించారు. కొత్త సంవత్సరం సందర్భంగా వెయ్యి కిలోల దానిమ్మ, కిస్మిస్, యాపిల్ వివిధ రకాల పండ్లతో పండ్లతో ముస్తాబు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యాన బాబా క్యాలెండర్లను అందజేశారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు గౌతమ్‌రెడ్డి, అధ్యక్షుడు లక్ష్మణరావు, సహాయ కార్యదర్శి సత్యశ్రీహరి, సంయుక్తకార్యదర్శి రవిశంకర్ తదితరులు పర్యవేక్షించారు.



దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి

గుణదల : దాతల సహకారంతో దాసాంజనేయస్వామి ఆలయానికి సెంట్రల్ ఏసీ చేయించినట్లు ఈవో నూతక్కి వెంకట సాంబశివరావు తెలిపారు. ప్రకాష్ ఆర్ట్స్ అధినేత సుబ్బారావు, అతని స్నేహితుడు మోహనరావు ఆలయంలో సెంట్రల్ ఏసీ చేయించడానికి రూ.4లక్షలు ఖర్చుచేశారని చెప్పారు. నూతన సంవత్సరం కావడంతో సోమవారం.. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. భక్తులకు ఇబ్బంది కలగకుండా పాలక మండలి చైర్మన్ వల్లభనేని సతీష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఏసీ చేయించిన దాతలతో ఆలయ కమిటీ సభ్యులు

నేడు జన్మభూమి జరిగే ప్రాంతాలివే..

విజయవాడ : స్థానిక 42వ డివిజన్‌లోని గాంధీనగర్, కందుకూరి కళ్యాణమండపంలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి 11వరకు జన్మభూమి జరుగుతుంది. 44వ డివిజన్‌లోని శ్రీనగర్ కాలనీ, రిజర్వాయర్ కాంపౌండ్‌లో సాయంత్రం 4 గంటల నుంచి 6 వరకు కార్యక్రమం నిర్వహిస్తారు. నోడల్ అధికారి జె. శ్రీనివాస్ పర్యవేక్షణలో టీమ్ లీడర్ పి. గంగరాజు, స్థానిక కార్పొరేటర్ అధ్యక్షతన కార్యక్రమాలు జరుగుతాయని అధికారులు తెలిపారు. ప్రజలు ఇక్కడ రేషన్ కార్డులు, పింఛన్లు తదితర అవసరాల కోసం దరఖాస్తులు అందజేయవచ్చు

కాలువల నిర్మాణంలో జాప్యం


కాలనీలోని రోడ్డులో ఓ వైపు డ్రెయిన్ తీరిది

విశాలాంధ్ర కాలనీలో మట్టి కాలువలే గతయ్యాయి. కాలనీ ఏర్పడి దశాబ్దం దాటుతున్నా పూర్తిస్థాయిలో వసతులు కల్పించడం లేదు. ఏళ్ల గడిచినా పలుచోట్ల మట్టి కాలువలే కనిపిస్తున్నాయి. కాలనీతోపాటు శివారు డ్రెయిన్లపై వీఎంసీ

▸▸ విశాలాంధ్ర కాలనీలో మట్టి కాలువలే..!

నిర్లక్ష్యం చూపుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో ఆలస్యంగానైనా వీఎంసీ పనులు చేపట్టేది. ఇప్పుడు ఎల్‌అండ్‌టీ సంస్థకు అప్పగించామని వారే నిర్వహిస్తారని చెబుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి కాలనీలో డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణం చేపట్టి సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. **-పాయకాపురం**


విశాలాంధ్ర కాలనీ రోడ్డు


కచ్చా డ్రెయిన్

కత్తికడితే కఠిన చర్యలే

పందేలకు వెళ్తే కటకటాల్లోకే

కుటుంబసభ్యులతో గడపండి

సింగ్‌నగర్ ఇన్‌చార్జి సీఐ సత్యనారాయణ



ఇంటర్వ్యూ

అజిత్‌సింగ్‌నగర్ : సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందేలు వేసుకునేందుకు అనుమతి ఇచ్చారంటూ వస్తున్న వదంతులను ఎవరూ నమ్మవద్దని, అజిత్‌సింగ్‌నగర్ ఇన్‌చార్జ్ సీఐ ఎం.సత్యనారాయణ స్పష్టం చేశారు. సంక్రాంతి పండగ సంబరాలను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని, జూదమాడి కటకటాల పాలవ్వద్దని సూచించారు. శివారులో జూదం నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను ఆయన ఆంధ్రజ్యోతికి వివరించారు.

కోడిపందేలకు అనుమతి ఇచ్చారంటూ ప్రచారం జరుగుతోంది.. ట్రయల్ రన్స్ నిర్వహిస్తున్నారు.. వీటి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలేంటి?
అనుమతి ఇచ్చారన్నది అసత్య ప్రచారమే. వీటిని నమ్మి పందేలు నిర్వహిస్తే కటకటాలు లెక్కపెట్టాల్సి వస్తుంది. గతంలో కోడిపందేల కేసుల్లో ఉన్న వారితో పాటు కోళ్లకు కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ చేస్తున్నాం. నిర్మానుష్య ప్రాంతాల్లో సివిల్ దుస్తుల్లో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశాం.

పాఠశాలల వద్ద ఆకతాయిల సమస్య తీవ్రంగా ఉందని తెలుస్తోంది. పోలీసులు వీరిని పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి?
పాత నేరస్తులపై నిఘా కొనసాగిస్తునే కొత్తగా తయారవుతున్న అల్లరిమూకలపై స్పెషల్ ఫోకస్ పెట్టాం. ఈ నెలలో 200 మందికి పైగా యువకులను అదుపులోకి తీసుకుని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చాం. పాఠశాలల వద్ద సివిల్ దుస్తుల్లో పోలీసులను నియమించడంతో పాటు మహిళా రక్షక్‌ను పెట్టి ఆకతాయిల భరతం పడతాం.

రౌడీషీటర్లకు మీరిచ్చే సూచనలు?
ఎవరో చెప్పిన మాటలు వినవద్దు. పండుగ రోజుల్లో కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపండి

ఏటీఎంలోకి ఎలా వెళ్లాలి



స్థానికంగా సైడు కాల్వల నిర్మాణ సంస్థ పనులు చేస్తోందని సంబరపడాలో లేక చేస్తున్న పనులతో ప్రజల ఇబ్బందులు ఎక్కువయ్యాయని ఏడవాలో తెలియని పరిస్థితి. ప్రధాన రహదారిలో టీడీపీ కార్యాలయం రోడ్డులో ఇటీవల సైడు కాల్వల నిర్మాణం చేపట్టారు. దీని కోసం భవనాల గేట్లు, దుకాణాల ఎదుట మెట్లను తొలగించారు. ఇళ్ల ముందు రాకపోకలకు వీలుగా ఐరన్ స్టాండ్లను ఏర్పాటు చేశారు. కానీ ఏటీఎం వద్ద మాత్రం అలాంటివి ఏర్పాటు చేయడం మరచిపోయారు. డబ్బు తీసుకోవడానికి ఇక్కడకు వచ్చే ఖాతాదారులు ఎలా వెళ్లాలో తెలియక నానా అవస్థ పడుతున్నారు. వృద్ధులు, మహిళలు మరీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి ఇక్కడ ఐరన్ స్టాండ్‌ను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

- మధురానగర్

చిరువ్యాపారులకు నిరాశ


ఎన్నార్పీ రోడ్డులో సోమవారం మధ్యాహ్నం కూడా కేకులు విక్రయం

సత్యనారాయణపురం : నూతన సంవత్సరం ప్రారంభం మాత్రం చిరు వ్యాపారులకు నిరాశ వింగిల్చింది. గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం కేకుల అమ్మకాలు తగ్గాయి. పలు కూడళ్లలో కేకుల అమ్మకాలు చేపట్టారు. ఏటా రాత్రి పదింటికే మొత్తం అమ్ముడుపోయేవి. ఈసారి అలా జరగలేదు. ఆదివారం రాత్రి కిలో రూ.240, అరకిలో రూ. 120 చొప్పున అమ్మారు. పూర్తిస్థాయిలో అమ్ముడుకాక సోమవారం ఉదయం కిలో రూ.150కి ఇస్తానన్నా ఎవరూ కొనలేదు. సాయంత్రం వరకూ తోపుడబళ్లపై అలాగే పెట్టుకుని కూర్చున్నారు.

మిఠాయిల అమ్మకాలు అంతంత మాత్రమే ...

ఈ సంవత్సరం మిఠాయిల అమ్మకాలు అంతంతమాత్రంగా జరిగాయి. గతేడాది కంటే ఈసారి అమ్మకాలు తగ్గాయని వ్యాపారులు చెబుతున్నారు. అనేక చోట్ల మిఠాయిలు మిగిలిపోవడంతో కిలోకు రూ. 20నుంచి 40 తగ్గించి ఇచ్చినా అమ్మకాలు ఆశాజనకంగా లేవు.

ఎంప్లాయీస్ సంఘ్ పండ్ల పంపిణీ

రైల్వేస్టేషన్, జనవరి 1: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఎంప్లాయీస్ సంఘ్ ఆరోగ్య బ్రాంచి కార్యదర్శి బి.సత్యనారాయణ ఆధ్వర్యాన సోమవారం రైల్వే ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సంఘ్ డివిజనల్ కార్యదర్శి ఆమంచి వెంకటేశ్వరరావు రైల్వే అధికారులు, కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ్ డివిజనల్ ప్రెసిడెంట్ రాఘవేంద్ర, డిప్యూటీ డివిజనల్ సెక్రటరీ నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు


రామలింగేశ్వరుడికి అభిషేకం

చిట్టినగర్, జనవరి 1 : కొత్త సంవత్సరం సందర్భంగా పాతబస్తీలోని ఆలయాలు సోమవారం భక్తులతో కళకళలాడాయి. చనమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ ప్రాంతంలో విజయదుర్గ రామలింగేశ్వరస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో విజయదుర్గకు ప్రత్యేక పూజలు చేసి, రామలింగేశ్వరుడికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అర్చకుడు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రత్యేకంగా అమ్మవారిని, స్వామివారిని అలంకరించారు.

● నూతన సంవత్సరం సందర్భంగా వీఎంసీ కాలనీలోని కనకదుర్గమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు.

స్పీడ్‌బ్రేకర్లు వేయాలి



చిట్టినగర్, జనవరి 1 : జక్కంపూడి హౌసింగ్ కాలనీలోని 1వ బ్లాక్ నుంచి 50వ బ్లాక్ వరకు రోడ్డులో స్పీడ్‌బ్రేకర్లు లేకపోవడంతో వాహనచోదకులు అతి వేగంగా వస్తున్నారు. దీంతో రోడ్డు దాటుతున్న చిన్నారులకు ప్రమాదాలు జరుగుతున్నాయి.


గీతాలు ఆలపిస్తున్న భక్తులు

గ్రేస్ టెంపుల్‌లో క్రీస్తు ఆరాధన

ఆటోనగర్, జనవరి 1 : గ్రేస్ టెంపుల్ ఆధ్వర్యంలో సోమవారం ఆటోనగర్‌లోని ఎగ్జిబిషన్ సొసైటీ హాల్లో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పాస్టర్ మల్లిశెట్టి మోజస్ క్రీస్తు ఆరాధనలు నిర్వహించారు. మానవులను ఆదుకునేందుకు ఏసుక్రీస్తు లోక రక్షకుడిగా జన్మించాడని ఆయన పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేశారు.

జన్మభూమి-మా ఊరు నేడు ప్రారంభం

కార్పొరేషన్, జనవరి 1: ఐదవ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు నేటితో ప్రారంభం కానున్నాయి. 9వ డివిజన్ స్కావెంజర్స్ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో ఉదయం తొమ్మిది గంటల నుంచి 11 గంటల వరకు కార్యక్రమం జరుగుతుంది. అదేవిధంగా ఏడవ డివిజన్‌లో బందల దొడ్డి, సీఎస్ఐ స్కూల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కార్యక్రమం నిర్వహిస్తారు . నోడల్ అధికారి ఎం. ఐజాక్ ప్రభాకర్ పర్యవేక్షణలో, టీమ్ లీడర్లు ఎస్. సుహాసిని, కె. కోటేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ల అధ్యక్షతన సభలను నిర్వహిస్తారు.

ఘర్షణ వద్దన్నందుకు బ్లేడుతో దాడి

విజయవాడ క్రైం, జనవరి 1 : ఘర్షణ పడొద్దని సర్ది చెబుతున్న వ్యక్తిపై దాడి చేసిన సంఘటన సోమవారం ఉదయం పటమట పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. ఆర్టీసీ మెయిన్ డిపోలో మెకానిక్‌గా పనిచేసే రామలింగేశ్వరస్వామి పటమట అచ్చమ్మ వీధిలో నివాసముంటున్నాడు. పక్కవీధిలో ఘర్షణ జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి గొడవ పడుతున్నవారికి సర్దిచెప్పే ప్రయత్నం చేశాడు. కానీ గొడవ పడుతున్న నలుగురు యువకులు రామలింగేశ్వరస్వామిపై బ్లేడుతో దాడి చేశారు. ఈ దాడిలో రామలింగేశ్వరస్వామి చెంపలపై గాయాలయ్యాయి. బాధితుడు పటమట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దాడి చేసిన యువకులను రాము, కిషోర్, దినేష్, సమంత్‌లుగా గుర్తించారు. వారిలో కిషోర్ పరారీలో ఉండగా, మిగతా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు.

దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి

గుణదల : దాతల సహకారంతో దాసాంజనేయస్వామి ఆలయానికి సెంట్రల్ ఏసీ చేయించినట్లు ఈవో నూతక్కి వెంకట సాంబశివరావు తెలిపారు. ప్రకాష్ ఆర్ట్స్ అధినేత సుబ్బారావు, అతని స్నేహితుడు మోహనరావు ఆలయంలో సెంట్రల్ ఏసీ చేయించడానికి రూ.4లక్షలు ఖర్చుచేశారని చెప్పారు. నూతన సంవత్సరం కావడంతో సోమవారం.. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. భక్తులకు ఇబ్బంది కలగకుండా పాలక మండలి చైర్మన్ వల్లభనేని సతీష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైసీపీని బలోపేతం చేయండి

వన్‌టౌన్, జనవరి 1 : వివిధ పదవులు పొందిన నేతలు పార్టీని మరింత బలోపేతం చేయాలని వైసీపీ నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆ పార్టీ సేవాదళ్ నగర అధ్యక్షుడిగా నియమితులైన అక్కిపెద్ది శ్రీనివాసరావు మంగళవారం పాతబస్తీలో వెలంపల్లిని ఆయన కార్యాలయంలో కలిశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంధ్యారాణి, ఇతర నేతలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

» నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

పటమట, జనవరి 1 : తన నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తన వంతు ప్రయత్నం చేస్తానని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. పటమట అశోక్‌నగర్‌లోని ఆయన కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు ఏర్పాటు చేసిన కేకును ఆయన కట్ చేశారు. సుమారు 1000 మందికి ఐదు కేజీల చొప్పున ఏడు రకాల కూరగాయలు అందించారు. నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి కార్యకర్తలకు, ప్రజలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ముమ్మనేని ప్రసాద్, వెనిగళ్ల శేషగిరిరావు, గద్దె ప్రసాద్, దూళిపాళ్ల రమేష్, గద్దె రమేష్, షేక్ నజీర్ పాల్గొన్నారు.

23వ డివిజన్ టీడీపీ కార్యాలయంలో

కృష్ణలంక, జనవరి 1 : కృష్ణలంకలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం టీడీపీ నాయకులు, పెన్షనర్లు, శానిటరీ సిబ్బంది వేర్వేరు ప్రాంతాలలో ఘనంగా జరుపుకున్నారు. 23వ డివిజన్ టీడీపీ కార్యాలయంలో టీడీపీ డివిజన్ అధ్యక్షుడు వేములపల్లి రంగారావు, నాయకులు తుర్లపాటి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కార్పొరేటర్ జి.నర్సింహారావు, నాయకులు కొమ్మారెడ్డి పట్టాభి, కాట్రగడ్డ శ్రీను, గొట్టుముక్కల రఘు తదితరులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నూతన సంవత్సరం కేకును కట్‌చేసి ఒకరికొకరు పంచుకున్నారు.


కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్


కృష్ణలంక 23వ డివిజన్ టీడీపీ కార్యాలయంలో

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో పార్టీ అధినేత చంద్రబాబు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరు సద్వినియోగ పరుచుకొనే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ డివిజన్ నాయకులు సూర్యదేవర నాగేశ్వరరావు, యలవర్తి సత్యం, కేశనం భావనారాయణ, పోదూరి పవన్, నందు, కోటిబాబు తదితరులు పాల్గొన్నారు.

24వ డివిజన్‌లో

ఎస్.వి.రెడ్డి నగరపాలక సంస్థ స్కూల్లో నూతన సంవత్సర వేడుకలను పెన్షనర్లు, శానిటరీ సిబ్బంది, స్కూల్ పిల్లలతో కలిసి స్థానిక కార్పొరేటర్ చందన సురేష్ నిర్వహించారు. ముందుగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ బోస్, పెన్షనర్లతో కలిసి కేకు కట్ చేయించి పెన్షనర్లకు, పిల్లలకు తినిపించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యరబర్ల పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆటోనగర్‌కు తాగునీరు అందించటమే లక్ష్యం

ఆటోనగర్, జనవరి 1 : జవహర్ ఆటోనగర్‌కు తాగునీరు అందించేందుకు ఐలా పాలకవర్గం కృషి చేస్తుందని ఐలా చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్ అన్నారు. నూతన సంవత్సర వేడుకలు ఐలా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్ కేక్‌కట్ చేసి సభ్యులకు, అధికారులకు, సిబ్బందికి నూతన శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అనేక అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అన్నే శివనాగేశ్వరరావు, కోశాధికారి బాయన బాబ్జి, పిఆర్‌ఓ శ్రీనివాసరావు, సభ్యులు షేక్ బాజ షరీఫ్, అబ్దుల్ కలాం, ఎస్.వి.వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆటోనగర్ ఆర్థిక పురోగతికి కృషి

నూతన ఏడాది 2018లో జవహర్ ఆటోనగర్ ఆర్థిక పురోగతి సాధిస్తుందని ఆటోమొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ (ఏటిఏ) ఉపాధ్యక్షుడు గంధం వెంకటేశ్వరరావు (కొండా) అన్నారు. సోమవారం ఆటోనగర్ రెండవ క్రాస్ నాల్గవ రోడ్డులో గంధం కొండా ఆధ్వర్యంలో కార్మికులు నూతన సంవత్సరాన్ని ఘనంగా నిర్వహించారు. న్యూ ఇయర్ కేకు కట్ చేసిన గంధం మాట్లాడుతూ 2018లో ఆటోనగర్‌లోని అన్ని రంగాల్లోని కార్మికులు వర్క్‌షాప్ యజమానులు ఆర్థిక ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో కార్మిక సంఘాల ప్రతినిధులు గణపతి, మంతెన దుర్గారావు, గంగాధరరావు, తోట ప్రసాద్, ఎస్‌కె.బాబు, రవికుమార్, వేణుగోపాల్, మోహన్ పాల్గొన్నారు.

రెల్లీస్ కాలనీలో

స్థానిక 9వ డివిజన్ వివేకానందకాలనీ, రెల్లీస్ కాలనీ యువత నూతన సంవత్సర సందర్భంగా ఆదివారం పెద్ద ఎత్తున కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెజవాడ నజీర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత తాము ఎంచుకున్న రంగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు.


ఐలా కార్యాలయంలో కేకు కట్ చేస్తున్న చైర్మన్ దుర్గాప్రసాద్


నాల్గవ రోడ్డులో ఏటీఏ ఉపాధ్యక్షుడు గంధం వెంకటేశ్వరరావు


నూతన సంవత్సర కేలండర్ ఆవిష్కరిస్తున్న గద్దె రామ్మోహన్

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

ఆటోనగర్, జనవరి 1 : నిరుపేద మహిళలకు ఆర్థిక చేయూత నిచ్చేందుకు ఆదరణ ఫౌండేషన్ తన వంతు సహకారం అందిస్తుందని చైర్మన్ సజ్జా రత్నకుమార్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆటోనగర్ వంద అడుగుల రోడ్డులోని మెస్సియా ఫెలోషిప్ ప్రాంగణంలో సోమవారం ఆదరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న నిరుపేద, వితంతు మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ చైర్మన్ సజ్జా రత్నకుమార్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి మూడు నెలలకు మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి మిషన్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు వంద మందికి అందజేశామని, అనాద బాలలకు ఉచిత వసతి, విద్యా, ప్రతినెల వైద్యశిబిరాలు, ఉచిత కంటి పరీక్షలు, కళ్లజోళ్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెస్సియ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షుడు సజ్జా ఎలియాజరు, ఫౌండేషన్ కో-ఆర్డినేటర్లు జ్యోతి కమల, తమ్మారెడ్డి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


కుట్టుమిషన్లు అందజేస్తున్న సజ్జా రత్నకుమార్

పండ్లతో సాయి మందిరం అలంకరణ

సత్యనారాయణపురం : ముత్యాలంపాడులోని సాయి మందిరాన్ని పండ్లతో అలంకరించారు. కొత్త సంవత్సరం సందర్భంగా వెయ్యి కిలోల దానిమ్మ, కిస్మిస్, యాపిల్ వివిధ రకాల పండ్లతో పండ్లతో ముస్తాబు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యాన బాబా క్యాలెండర్లను అందజేశారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు గౌతమ్‌రెడ్డి, అధ్యక్షుడు లక్ష్మణరావు, సహాయ కార్యదర్శి సత్యశ్రీహరి, సంయుక్తకార్యదర్శి రవిశంకర్ తదితరులు పర్యవేక్షించారు.



కొత్తగా ఆలోచించారు



భవానీపురం, జనవరి 1 : నూతన సంవత్సరానికి ప్రతి ఒక్కరూ స్వాగతం పలికారు. భవానీపురంలోని స్నేహ అపార్ట్‌మెంట్ వాసులు మాత్రం వినూత్నంగా ఆలోచించి మొక్కలు నాటారు. ఆర్గనైజింగ్ సభ్యులు రజని, కృష్ణవేణి, ఈశ్వరి, దేవి, గిరిరామ ఈశ్వర్ మొక్కలు నాటి, చిన్నారులతో మొక్కలు నాటించారు. కార్పొరేటర్ రామయ్య వీరికి మొక్కలు, ట్రీగార్డ్స్ బహుమతిగా అందజేశారు.

ఉత్సాహంగా.. ఉల్లాసంగా..

» నలందా విద్యానికేతన్‌లో ఫెట్- 2018

పటమట, జనవరి 1 : నలందా విద్యానికేతన్‌లో సోమవారం 2018 నూతన సంవత్సర వేడుకలు, ఫెట్ విద్యార్థుల కేరింతలతో, ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా జరిగాయి. ఫెట్-2018 వేడుకలకు ముఖ్య అతిధిగా వల్లూరపల్లి ఆటోమొబైల్ ప్రైవేట్ లిమిటెడ్ డైరక్టర్ వి. ప్రభు ప్రసాద్ విచ్చేసి స్టాల్స్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల నాయకత్వ లక్షణాలను, జట్టు సభ్యుల చొరవను ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం ద్వారా విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఫెట్‌లో విద్యార్థులు, ఫుడ్, గేమ్స్, గిఫ్ట్ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ లతా నారాయణ్ పాటిల్ మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన స్టాల్స్ అందరిని ఆకర్షించేలా ఉన్నాయని చెపుతూ విద్యార్థులను అభినందించారు.



ఫెట్-2018ను ప్రారంభిస్తున్న వి.ప్రభుప్రసాద్

పాఠశాల హెచ్ఎం మాదల పద్మజ మాట్లాడుతూ నలంద విద్యానికేతన్ కరిక్యులమ్‌లో పొందుపరచిన ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్‌కు ఫెట్ ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థులు ఉల్లాసంగా గడపటంతో పాటు, వారి మధ్య స్నేహసంబంధాలు పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను, ప్రోత్సహించిన తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించి, అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు.



చిన్నారుల ర్యాంప్ వాక్





విద్యార్థుల సంప్రదాయ నృత్య ప్రదర్శనలు

నెట్‌బాల్‌లో 'వాణి' ప్రతిభ

గవర్నర్‌పేట, జనవరి 1 : వాణి ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో టెన్త్ విద్యార్థి జి. వెంకటరమణ, పూర్వ విద్యార్థి బి.నవీన్ ఏపీ నెట్‌బాల్ క్రీడాకారులుగా ఎంపికయ్యారు. ఈ నెల 2 నుంచి 5వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరిగే జాతీయ స్కూల్ నెట్‌బాల్ గేమ్ ఆడటానికి సోమవారం తరలివెళ్లారు. వీరిని పాఠశాల ఆవరణలో ఏపీ నెట్‌బాల్ ప్రధాన కార్యదర్శి బి. శివరామ్, స్కూల్ డైరెక్టర్ అంజూరు శేషుబాబు, హెచ్ఎం ఝాన్సీలక్ష్మి అభినందించారు. టూర్‌కు అవసరమైన డ్రెస్, నగదును పాఠశాల తరపున అందజేశారు.

యువకుడిపై దాడి

కానూరు (పెనమలూరు), జనవరి 1: కానూరులో మద్యం తాగే విషయమై ఆదివారం అర్ధరాత్రి కొందరు యువకుల మధ్య ఘర్షణ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం కానూరుకు చెందిన నాగేంద్రబాబు, పిన్నిబోయిన సాయిబాబు, నరేంద్రలు కలసి మద్యం తాగుతున్నారు.

అదే ప్రాంతానికి చెందిన ఇట్టల శ్రీహరి వారి వద్దకు వెళ్లాడు. పిలవని పార్టీకి ఎందుకు వచ్చావని ఘర్షణపడి ముగ్గురు కలసి శ్రీహరిపై దాడి చేసి తల పగల కొట్టారు. బాధితుడిని ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేశారు.

రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో విశిష్ట పూజలు

పెదపులిపాక (పెనమలూరు రూరల్), జనవరి 1: పెదపులిపాకలోని శ్రీ విజయ రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా సోమవారం విశిష్ట పూజలు చేశారు. ఆలయ వ్యవస్థాపకుడు వాసు దేవానందగిరి స్వామిజీ ఆధ్వర్యంలో మందలపర్తి సత్య శ్రీహరి బృందం శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ, లలితా సహస్ర నామ పారాయణ జరిపారు. అనంతరం అమ్మవారికి 500 కిలోల కుంకుమ, 500 కిలోల పసుపుతో అభిషేకం జరిపారు. కార్యక్రమాల్లో దాతలు పి.మోహనరావు, అనురాధ, అట్లూరి రామశేషయ్య, జొన్నలగడ్డ సురేష్‌బాబు, ఇంద్రాణి పాల్గొన్నారు. సమరసత సేవ ఫౌండేషన్ సభ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

కిక్కెకింది..!

రామలింగేశ్వరనగర్, జనవరి 1 : నూతన సంవత్సరంలో మందుబాబులు పూటుగా మద్యం సేవించి రోడ్డుపై అడ్డంగా పడ్డారు. అందుకు ఉదాహరణ ఈ చిత్రాలే





రామలింగే శ్వరనగర్ పడవలరేవు వంతెన సెంటర్‌లోనూ, 13వ డివిజన్‌లోని అంబేద్కర్‌నగర్ బావి సెంటర్ వద్ద ఇలా రోడ్లపైనే పడిపోయారు.

సైకిల్‌పై శబరిమల యాత్రకు

కడవకొల్లు (ఉయ్యూరు), జనవరి 1: కడవకొల్లు పంచాయతీ వీరవల్లిమొఖాసాకు చెందిన మాదివాడ నాగరాజు సైకిల్‌పై సోమవారం శబరిమల యాత్రకు వెళ్లారు. శివాలయంలో ఇరుముడి కట్టించుకున్నారు

వృద్ధాశ్రమానికి విరాళం

కానూరు (పెనమలూరు రూరల్), జనవరి 1: కానూరు వృద్ధుల ఆశ్రమానికి జవహర్ నవోదయ విద్యాలయం చలకుర్తి క్యాంపస్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయుల బృందం సోమవారం రూ.9,580 విరాళం అందజేశారు.

రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు



రామలింగేశ్వరుడికి అభిషేకం

చిట్టినగర్, జనవరి 1 : కొత్త సంవత్సరం సందర్భంగా పాతబస్తీలోని ఆలయాలు సోమవారం భక్తులతో కళకళలాడాయి. చనమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ ప్రాంతంలో విజయదుర్గ రామలింగేశ్వరస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో విజయదుర్గకు ప్రత్యేక పూజలు చేసి, రామలింగేశ్వరుడికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అర్చకుడు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రత్యేకంగా అమ్మవారిని, స్వామివారిని అలంకరించారు.

● నూతన సంవత్సరం సందర్భంగా వీఎంసీ కాలనీలోని కనకదుర్గమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు.